జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 07 అక్టోబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 212 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆశ్వయుజ మాసము , దక్షిణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:07 AM , సూర్యాస్తమయం : 06:10 PM. దిన ఆనందాది యోగము : శ్రీవత్స యోగము, ఫలితము: ధనలాభం , కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## వైద్యశాస్త్రంలో విశేష కృషి
### ముగ్గురికి నోబెల్ బహుమతి ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబర్ 6(ప్రజాజ్యోతి): వైద్యశాస్త్రంలో విశేష కృషి చేసినందుకుగాను మేరీ ఇ.బ్రంకో, ఫ్రెడ్ రామ్స్‌డెల్, షిమన్ సకగుచీలకు ఈ ఏడాది అత్యంత ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారం 2025 వరించింది. రోగనిరోధక వ్యవస్థకు సంబంధించిన పరిశోధనలకు గుర్తింపుగా ఈ ముగ్గురికీ అవార్డు

మిగతా1 2లో..

## రాయదుర్గంలో ఎకరా 177కోట్లు
### వేలంలో అత్యధిక ధరకు అమ్మకం

హైదరాబాద్,అక్టోబర్ 6(ప్రజాజ్యోతి): టీజీఐఐసీ నిర్వహించిన వేలంలో రాయదుర్గంలోని భూమికి రికార్డు ధర లభించింది. రాయదుర్గం నాలెడ్జ్ సిటీలో ఎకరం ధర రూ.177 కోట్లు పలికింది. ఈ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని టీజీఐఐసీ వేలం వేసింది. దీంట్లో పాల్గొన్న ఎంఎస్ఎన్ రియాలిటీ సంస్థ అత్యధిక ధరతో 7.6 ఎకరాల భూమిని సొంతం

మిగతా 2లో..

# ఎన్నికలకు మార్గం సుగమం!!
## సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట
### బిసి రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పిటిషన్ కొట్టివేత
### హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా విచారించలేం
### సుప్రీం ధర్మాసనం స్పష్టీకరణ

న్యూఢిల్లీ,అక్టోబర్6 (ప్రజాజ్యోతి): సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట లభించింది. బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ అంశం హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున విచారణకు స్వీకరించలేమని జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. హైకోర్టులో ఇదే అంశంపై రెండు పిటిషన్లు పెండింగ్‌లో

మిగతా 2లో..

## సుప్రీం కోర్టులో అనూహ్య ఘటన
### చీఫ్ జస్టిస్‌పై న్యాయవాది దాడికి యత్నం
### జస్టిస్ గవాయ్‌పై దాడి యత్నం
### దేశ చరిత్రలో ఇదో చీకటి రోజు
### ఎక్స్ వేదికగా సిఎం రేవంత్ వెల్లడి

న్యూఢిల్లీ,అక్టోబర్6 (ప్రజాజ్యోతి): దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. ఓ కేసు విచారణ సమయంలో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై దాడి చేసేందుకు ఓ న్యాయవాది యత్నించాడు. ఈ ఊహించని పరిణామంతో అక్కడున్నవారంతా కలవరపాటుకు గురయ్యారు. సుప్రీంకోర్టు లో కేసు విచారణలో భాగంగా వాదనలు జరుగుతుండగా

మిగతా 12లో..



# హైదరాబాద్‌లో ఎలి లిల్లీ పరిశ్రమ

- రూ.9000 కోట్లు భారీ పెట్టుబడులు
- సీఎం రేవంత్‌తో పరిశ్రమ ప్రతినిధుల భేటీ
- ఫార్మా పాలసీ మరింత ముందుకు తీసుకెళ్తాం
- పరిశ్రమలు పెట్టే వారికి అన్ని రకాల మద్దతు
- జీనోమ్ వ్యాలీలో ఏటీసీ సెంటర్ ఏర్పాటు
- ఆనంద్ మహీంద్రా నేతృత్వంలో స్కిల్ యూనివర్శిటీ
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్,అక్టోబర్ 6(ప్రజాజ్యోతి): తెలంగాణలో పరిశ్రమలు పెట్టేవారికి ప్రభుత్వం అన్ని రకాలుగా మద్దతిస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అమెరికాకు చెందిన ప్రముఖ ఫార్మా సంస్థ ఎలి లిల్లీ ప్రతినిధులు సీఎంతో భేటీ అయ్యారు. ఈ భేటీకి ఆ సంస్థ అధ్యక్షుడు ప్యాట్రిన్ జాన్సన్, లిల్లీ ఇండియా అధ్యక్షుడు విన్సెలో టుకర్, మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి సంజయ్ తదితరులు హాజరయ్యారు. హైదరాబాద్‌లో పరిశ్రమ ఏర్పాటుకు ఎలి లిల్లీ ముందుకొచ్చింది. రూ.9 వేల కోట్లతో ఎ÷–లాంటు, క్వాలిటీ సెంటర్ ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఆ సంస్థను సీఎం అభినందించారు. ఫార్మా పాలసీని ప్రభుత్వం మరింత ముందుకు తీసుకెళ్తుందని

మిగతా 2లో..

## సుప్రీం కోర్టు తీర్పు శుభ పరిణామం
### 42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం
### ఢిల్లీలో మీడియాతో మంత్రులు భట్టి, పొన్నం



న్యూఢిల్లీ,అక్టోబర్6 (ప్రజాజ్యోతి): సుప్రీం కోర్టు తీర్పు శుభ పరిణామం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఆపాలని సుప్రీంకోర్టులో వేసిన కేసును న్యాయస్థానం కొట్టి వేయడాన్ని స్వాగతిస్తున్నాం.. కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో అన్ని రకాలుగా పోరాటాలు చేసి సాధిస్తాం.. ఇప్పటికే ప్రభుత్వం 3 చట్టాలు, ఒక ఆర్డినెన్స్ ఒక జీవో ఇచ్చి బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు కృషి చేసింది.. ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వం తరపున బలమైన వాదనలు వినిపించాం.. 42 శాతం రిజర్వేషన్లపై స్పష్టమైన వైఖరితో ఉన్నాం.. ఈ రిజర్వేషన్ల కోసం జీవో కూడా విడుదల చేశాం.. మా నిర్ణయానికి మేము కట్టుబడి ఉన్నామని తెలిపారు. సుప్రీం తీర్పుపై హర్షం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు తెలంగాణ ప్రభుత్వం

మిగతా 2లో..

## తారా జువ్వలా దూసుకెళ్తున్న బంగారం ధర
### 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,23,420
### కిలో వెండి సుమారు రూ.1.54 లక్షలకు చేరిక



న్యూఢిల్లీ,అక్టోబర్6 (ప్రజాజ్యోతి): బంగారం ధర రోజురోజుకూ దూసుకెళ్తోంది. రోజుకో కొత్త రికార్డు సృష్టిస్తూ అందనంత ఎత్తుకు చేరుకుంటోంది. ట్రంప్ టారిఫ్‌లు, అంతర్జాతీయ భౌగోళిక పరిస్థితులు, కేంద్రీయ బ్యాంకుల కొనుగోళ్లు కలిసి పుత్తడికి ఇన్నాళ్లు డిమాండ్ పెంచగా.. తాజాగా అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్‌డౌన్ ఇంకా కొనసాగుతుండడంతో బంగారం ధరకు పట్టపగ్గాల్లేకుండా పోయింది. దీంతో అంతర్జాతీయ విపణిలో ఔన్సు ధర 4 వేల డాలర్ల దిశగా పయనిస్తోంది. అంతర్జాతీయ ధరలను అనుసరించి దేశీయంగా పసిడి ధర సరికొత్త రికార్డులను తిరగరాస్తోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర

మిగతా 12లో..

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై బిజెపి కసరత్తు
### నేడు అభ్యర్థిని ఖరారు చేసేందుకు నేతల భేటీ
### జూబ్లీహిల్ టిక్కెట్ బిసికే దక్కుతుంది
### మంత్రి పొన్నం ప్రభాకర్ విశ్వాసం

హైదరాబాద్,అక్టోబర్6 (ప్రజాజ్యోతి): భాజపా తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిటీ మంగళవారం సమావేశం కానుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు అభ్యర్థిని ఈ సమావేశంలో ఖరారు చేయనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే నియోజవర్గం నుంచి సమాచారం సేకరించారు. ముగ్గురు పేర్లతో కూడిన జాబితాను అధిష్ఠానానికి పంపించనుంది. బుధవారం అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రేసులో జూటూరు కీర్తిరెడ్డి, వీరపనేని పద్మ, లంకల దీపక్ రెడ్డి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నుంచి లంకల దీపక్ రెడ్డి పోటీ చేసి మూడో స్థానానికే పరిమితమయ్యారు. ప్రస్తుతం భాజపా సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా

మిగతా 12లో..

# మోగిన బీహార్ ఎన్నికల నగారా

- రెండు విడుతల్లో ఎన్నికల నిర్వహణ
- నవంబర్ 6, 11 తేదీల్లో ఎన్నికలు
- నవంబర్ 14న కౌంటింగ్.. అదేరోజు ఫలితాలు
- 90వేల పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు
- ఈవీఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలు
- ఓటు వేయనున్న 7.43 కోట్ల మంది ఓటర్లు
- కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల

### నవంబర్ 11న జూబ్లీహిత్స్ ఉపఎన్నిక

న్యూఢిల్లీ, అక్టోబర్ 6(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక షెడ్యూల్ వచ్చింది. ఈ మేరకు జూబ్లీహిల్స్ ఎన్నికల

మిగతా 2లో..




న్యూఢిల్లీ, అక్టోబర్ 6(ప్రజాజ్యోతి): బిహార్ శాసనసభ ఎన్నికలకు నగారా మోగింది. రెండు విడతల్లో పోలింగ్ నిర్వహిస్తారు. నవంబర్ 6, నవంబర్ 11న పోలింగ్ జరగనుంది. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్ట నున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం ఈ మేరకు షెడ్యూల్ ఖరారు చేసింది. పోలింగ్ తేదీలు, ఇతర వివరాలను కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ సోమవారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. బిహార్ లో మొత్తం 243 శాసనసభ స్థానాలున్నాయి. ప్రస్తుత అసెంబ్లీ గడువు వచ్చే నెల చివరి వారంతో ముగియనుంది. బిహార్‌లో నిర్వహించిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్‌పై జ్ఞానేశ్ కుమార్ స్పందించారు ఎస్ఐఆర్ ముసాయిదాను ఆగస్టు ఒకటిన విడుదల చేశాం. దానిని అన్ని రాజకీయ పార్టీలకు

మిగతా 2లో..

## ఎంఐఎం మాకు ఫ్రెండ్లీ పార్టీ
### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుస్తాం
### పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్,అక్టోబర్ 6(ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎంఐఎం పార్టీ కాంగ్రెస్‌కు ఫ్రెండ్లీ పార్టీ అని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎంఐఎం తమకు పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. జూబ్లీహిల్స్‌లో విజయం తమదే అని పీసీసీ చీఫ్ ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఈరోజు షెడ్యూల్ విడుదలైంది. నవంబర్ 11న

మిగతా 12లో..

## నటుడు విజయ్ కారుకు ప్రమాదం
### జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఘటన

జోగులాంబ గద్వాల,అక్టోబర్ 6(ప్రజాజ్యోతి): హీరో విజయ్ దేవరకొండ కారుకు ప్రమాదం జరిగింది. జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి దగ్గర ముందు వెళ్తోన్న బొలెరో వాహనం సడెన్ బ్రేక్ వేయడంతో విజయ్ కారు ఢీ కొట్టింది. దీంతో విజయ్ దేవరకొండ కారు పాక్షికంగా దెబ్బతింది. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో

మిగతా 12లో..

## మీరు పనులు వదిలివెళితే మేం చేస్తున్నాం

- మీరు బకాయిలు పెట్టిన డబ్బులు చెల్లిస్తున్నాం
- శరవేగంగా టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణం
- హరీష్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి



హైదరాబాద్,అక్టోబర్ 6(ప్రజాజ్యోతి): మాజీ మంత్రి హరీష్ రావుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మిస్టర్ హరీష్ రావు.. మీలాగా మాటలు కాదు, చేతల ప్రభుత్వం మాది అని విమర్శించారు. విద్యా, వైద్యానికి ప్రథమ ప్రాధాన్యతనిస్తున్నాం అని, శంకుస్థాపన స్థాయిలో వదిలి వెళ్లిపోయిన హాస్పిటల్స్ ఈ 21 నెలల్లో వేగంగా నిర్మిస్తున్నాం అని అన్నారు. మీ ప్రభుత్వం 40 వేల కోట్ల బకాయి పెట్టిపోతే.. తాము చెల్లిస్తున్నాంఅని మండిపడ్డారు. నిత్యం మా ఆర్ అండ్ బీ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నాను అని, రేయింబవళ్లు పనులు వేగంగా జరుగుతున్నాయని కోమటిరెడ్డి చెప్పకొచ్చారు. 'సనత్ నగర్ టిమ్స్ అక్టోబర్ 31కి ప్రారంభిస్తామని ఇప్పటికే చెప్పాం. అల్వాల్ హాస్పిటల్ వద్ద 1000 మంది ఒకే షిఫ్టులో పని చేస్తున్నారు. వచ్చే మార్చి నాటికి పూర్తి చేస్తాం. ఎల్బీనగర్ వచ్చే జూన్ నాటికి అందుబాటులోకి తెస్తాం. నిమ్స్ హాస్పిటల్ 2 వేల కోట్లతో నిర్మిస్తున్నాం, వచ్చే డిసెంబర్ నాటికి పూర్తి చేస్తాం. వరంగల్ హాస్పిటల్ ఈ ఏడాది

మిగతా 2లో..



# రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు.. కటింగ్ మాస్టర్
### రిబ్బన్ కట్ చేయడం లేదంటే.. పథకాలు కట్ చేయడం
### మల్లన్న సాగర్ నుంచి నీళ్లు ఎలా తరలిస్తారు
### సీఎం రేవంత్‌పై ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్,అక్టోబర్ 6(ప్రజాజ్యోతి): రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు అని, కటింగ్ మాస్టర్ అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సిఎం తీరుపై ఎద్దేవా చేశారు. రేవంత్ జేబులో కత్తెర పెట్టుకొని మాజీ సీఎం కేసీఆర్ చేసిన పనులకు రిబ్బన్ కట్ చేస్తున్నాడని విమర్శించారు. రిబ్బన్ కత్తిరించడం లేదంటే కేసీఆర్ ఇచ్చిన పథకాలు కట్ చేయడమే రేవంత్ పని అని పేర్కొన్నారు. కాళేశ్వరం కూలిందని చెబుతున్న సీఎం రేవంత్.. మల్లన్న సాగర్ నుంచి హైదరాబాద్ నగరంకి నీళ్లు ఎలా తీసుకువెళ్తున్నాడని ప్రశ్నించారు. కేసీఆర్ చెమటోడ్చి కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరం అని, మల్లన్నసాగర్ ప్రాజెక్టు సీఎం రేవంత్ నాన్న కట్టారని నీళ్లు తీసుకువెళ్తున్నారా? అని మండిపడ్డారు. తలకిందులుగా తప్పస్సు చేసినా ఇక సీఎం రేవంత్ మాటలను

మిగతా 2లో..

# సంపాదకీయం

## రాష్ట్రాలను మింగేస్తున్న ఉచిత పథకాలు !

ఉచిత పథకాలు, నగదు బదిలీలు రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా..తమ చేతికి ఎముక లేదన్నట్లుగా పాలకులు వ్యవహరిస్తున్నారు. తాజాగా ఎపిలో ఆటోడ్రైవర్లకుచేయూత కింద ఒక్కొక్కరికి 15వేలు జమ చేస్తున్నారు. డ్రైవర్లకు 15వేల పథకం ప్రారంభంలో ఓ మహిళా డ్రైవర్ తమ ఇంట్లో ఎన్ని ఉచిత పథకాలు అందుతున్నాయో తెలిపారు. ఒక ఇంట్లో ఉన్న వారందరకీ ఇలా నగదు అందితే రాష్ట్రం దివాళా తీయకుండా ఉంటుందా? దీనన్ని ఎలా సమర్థించుకుంటారు. జనసేనాని, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కూడా ఈ పథకాలను సమీక్షించాలని కోరుకోవడం లేదా? ఇప్పటికే ఉభయ తెలుగు రాష్ట్రాలు దివాళా దిశగా పయనిస్తున్నాయి. ఒకవైపు ఉచిత పథకాలు, మరోవైపు రాజకీయ నాయకుల ఖర్చులతో రాష్ట్రాలు కుదేలవుతున్నా..ఎవరు కూడా పట్టించు కోవడం లేదు. ఉమ్మడి ఎపి విడిపోయాక కెసిఆర్, జగన్‌ల కారణంగా ఇప్పుడు దాదాపు రెండు రాష్ట్రాలు సుమారు 15 లక్షల కోట్ల అప్పుల్లో మకూరుకుపోయాయి. వీటికి వడ్డీలకు డబ్బులు కట్టలేకపోతున్నారు. నెలనెలా వేలకోట్లు వడ్డీలకే చెల్లిస్తున్నారు. డ్రైవర్లుకు 15వేలు, మహిళలందికీ ఉచిత బస్సులు, దరఖాస్తు చేసుకున్న ప్రజలందరికీ రేషన్ కార్డులు, కిలో రూపాయికి సన్న బియ్యం పథకాలు, ఆరోగ్యశ్రీలు, ఉచిత విద్యుత్, రైతుభరోసాలు, ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయి. ఇక ఎంపిలు, ఎమ్మెల్యేలకు లక్షల్లో జీతాలు, రెండు పెన్షన్లు, రకరకాల ఖర్చులు, హెలికాప్టర్లు, ప్రత్యేక విమానాల్లో నేతల పర్యటనలు.. ఇవన్నీకలసి తడిసి మోపెడు అవుతున్నాయి. దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్నవారు కూడా తెల్ల రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నా చర్యలు లేవు. ఇందిరమ్మ ఇళ్లు ఎన్ని నిర్మించాలనే విషయంలో కూడా శాస్త్రీయత పాటించడం లేదు. ఇందిరమ్మ ఇళ్లకోసం నిజమైన అర్హులు అన్నది పక్కకు పోయి నేతలు ఎంపిక చేసిన వారి పేర్లు ముందుకు వచ్చాయి. రాష్ట్రమంతటా దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలంటే రాష్ట్ర బ్జడెట్ కూడా సరిపోదు. అలాగని కొందరికి మాత్రమే ఇళ్లు కేటాయిస్తే మిగిలిన వారిలో అసంతృప్తి నెలకొంటుంది. అన్ని పథకాలనూ ఒకేసారి ప్రారంభించాలనుకుంటే ఫలితాలు ఇలాగే ఉంటాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆచరణ సాధ్యం కాని నిర్ణయాలు తీసుకుంటున్నారు. చంద్రబాబు కూడా తొలినాళ్లలో ఉచిత పథకాలకు దూరంగా ఉండేవారు. కానీ అధికార యావతో ఆయన కూడా ఉచిత పథకాలనే ఆశ్రయిస్తున్నారు. అధికార మత్తులో పడ్డవారికి రాష్ట్ర బాగోగులు పట్టడం లేదు. అవినీతి విషయంలో కూడా ప్రభుత్వాలపై విమర్శలు మొదలయ్యాయి. కొంతమంది మంత్రులు అపరిమిత అధికారాలను అనుభవిస్తుండగా, ప్రభుత్వంలో తమకు ప్రాధాన్యం లేకుండా పోతోందని శాసనసభ్యులు వాపోతున్నారు. ఇరు తెలుగు రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. తెలంగాణలో ఇంకా నిరుద్యోగులకు ఉద్యోగాల జాతర అన్నది ఇచ్చిన హామీ మేరకు కార్య రూపం దాల్చడం లేదు. మొత్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా బాలారిష్టాలను అధిగమించలేదన్నది సుస్పష్టం. ఈ క్రమంలో ప్రజల్లో ప్రభుత్వం పట్ల అసంతృప్తి మెల్లగా వ్యాపిస్తోంది. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో ఏంజరిగిందో చెప్పడానికి పెద్దగా ఏమీ లేదు. సమగ్రప్రణాళిక చేయకుండా కొన్ని కార్యక్రమాలను హడావిడిగా అమలు చేయడం వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై విమర్శలు వస్తున్నాయి. పథకాలను విశ్లేషించడం లేదు. కేవలం కిలో రూపాయికే సన్నబియ్యం గురించి గొప్పలు చెబుతున్నారు. వడ్డీలు తగ్గించుకునే ప్రయత్నాలు అటు చంద్రబాబు, ఇటు రేవంత్ రెడ్డిలు చేయడం లేదు. ఉచిత పథకాలను గొప్పగా చెబుతున్నారు. పెన్షన్ల పంపిణీకి నెలనెలా చంద్రబాబు హెలికాప్టర్లు వేసుకని ఊరేగుతున్నారు. తెలంగాణలో దాదాపు రూ.25వేల కోట్ల మేర రుణమాఫీ చేసినా ఆశించిన రాజకీయ ప్రయోజనం నెరవేర లేదు. వరదలు వస్తే సకాలంలో ఆదుకోవడం లేదు. రోడ్లు గుంతలు పడిపోతే బాగు చేయడం లేదు. ఇటీవలి వరదల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారు. కేంద్రంపై ఆధారపడడం తప్ప రాష్ట్రప్రభుత్వం పెద్దగా చేసిందేమీ లేదు. అందుకే రైతులు కూడా సంతృప్తిగా లేరు. రేషన్ కార్డుల పంపిణీ వ్యవహారంలో, ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు స్వీకరణలో కూడా సరైన కసరత్తు జరగలేదు. ఎపిలో పేదలకు ఇళ్ల విషయం లోనూ ఇదే జరుగుతోంది. అక్కడంతా అమరావతి, పోలవరం చుట్టూ చంద్రబాబు ప్రదక్షిణ చేస్తున్నారు. చీప్ లిక్కర్ కేసులో ఇప్పుడు సొంతపార్టీ నేతలే దొరకడంతో తెలుగుదేశం ఇరకాటంలో పడింది. గతంలో ఎపిలో జగన్, తెలంగాణలో కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు వారు అపరిమిత అధికార దర్పాన్ని ప్రదర్శించారు. అవినీతిని ప్రోత్సహించారు. అప్పులు చేసి రాష్ట్రాలను ఆర్థికంగా దివాళా తీయించారు. డబ్బులను పందేరం చేసి ఓట్లను కొనాలని చూశారు. అయినా ప్రజలు గెలిపించలేదు. ఇప్పుడు చంద్రబాబు, రేవంత్ అదే పనిచేస్తున్నారు. ఇలాంటి పథకాలను సమీక్షించాలి. ఆర్థికంగా దెబ్బతీస్తున్న పథకాలను అదుపులోకి తేవాలి. ఉచిత పథకాలను రద్దుచేయాలి. లేదా క్రమబద్ధీకరించాలి. ముఖ్యమంత్రులు ఇప్పటికైనా పరిస్థితులను మదింపు చేసుకొని తగు దిదిద్దుబాటు చర్యలు చేపట్టని పక్షంలో పరిస్థితి చేయి దాటిపోయినా ఆశ్చర్యపోవాల్సింది ఉండదు. తెలంగాణలో అధికారంలోకి రావాలని భారతీయ జనతా పార్టీ కలలు కంటోంది. కానీ ఉచిత పథకాలు, ఆర్థిక దుబారాపై మాట్లాడడం లేదు. గతంలో సుప్రీం కోర్టు పలు సందర్భాల్లో ఉచిత పథకాలపై అనేక హెచ్చరికలు చేసింది. ఇది అనుసరించి సమీక్షించుకునే సమయంగా చూడాలి. లేకుంటే తెలుగు రాష్ట్రాలు మరింత దివాళా తీసి జీతాలు కాదుకదా దేనికీ డబ్బులు లేకుండా వడ్డలు కట్టుకుంటూ కూర్చునే దుస్థితి రాగలదు.



# ఎన్నికలకు మార్గం సుగమం!!

మొదటిపేజీ తరువాయి..

ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాదులు సిద్ధార్థ దవే, అభిషేక్ సింఘ్వీ, ఏడీఎన్ రావు సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆర్టికల్ 32 కింద పిటిషన్ ఎందుకు ఫైల్ చేశారని పిటిషనర్ తరఫు న్యాయవాదిని జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం ప్రశ్నించింది. హైకోర్టు స్టే ఇవ్వనందున సుప్రీంకోర్టుకు వచ్చామని పిటిషనర్ పేర్కొన్నారు. హైకోర్టు స్టే ఇవ్వకుంటే సుప్రీంకోర్టుకు వచ్చేస్తారా? అని ధర్మాసనం ప్రశ్నించింది. అనంతరం పిటిషన్‌ను జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం కొట్టివేసిందివసంది. దీంతో బీసీల రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి బిగ్ రిలీఫ్ లభించింది. అంతేగాకుండా బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ని విచారించడానికి నిరాకరించింది సుప్రీంకోర్టు. తెలంగాణ హైకోర్టులో ఇదే అంశంపై రెండు పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాదులు తెలిపారు. హైకోర్టులో పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నందున... విచారణకు స్వీకరించలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆర్టికల్ 32 కింద దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఎలా జోక్యం చేసుకుంటుందని ప్రశ్నించింది ధర్మాసనం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు, జీవో నెంబర్- 9ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై న్యాయస్థానంలో సోమవారం విచారణ జరిగింది. ఈ విచారణకు స్వయంగా తెలంగాణ మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి హాజరయ్యారు. వీరు సీనియర్ న్యాయవాదులతో ఆదివారం నుంచి మంతనాలు జరిపారు. ప్రభుత్వ వాదనలను గట్టిగా వినిపించాలని కోరారు. దీంతో ఇక ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లేందుకు దాదాపుగా మార్గం సుగమమయ్యిందని భావిస్తున్నారు.

# సుప్రీం కోర్టు తీర్పు శుభ పరిణామం

మొదటిపేజీ తరువాయి..

కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తరపున బీసీ రిజర్వేషన్ల కల్పన కోసం అభిషేక్ మనుసింఘ్వి వాదనలు గట్టిగా వినిపించారన్నారు. అంతకు ముందు మాట్లాడుతూ...బీసీ రిజర్వేషన్ల కల్పనకు సుప్రీంకోర్టు అంగీకరిస్తుందని తమకు నమ్మకం ఉందని చెప్పారు. ఇందిరా సహానీ కేసు తీర్పు ఆధారంగా తెలంగాణలో రిజర్వేషన్లు కల్పించవచ్చన్నారు.



సిపెక్ సర్వే ద్వారా సమగ్రమైన జన గణన వివరాల ఆధారంగా రిజర్వేషన్లు కల్పిస్తున్నామని వెల్లడించారు. రిజర్వేషన్ల కల్పన కోసం హైకోర్టు, సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం వాదనలు వినిపిస్తుందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. కాగా.. బీసీ రిజర్వేషన్‌పై సుప్రీం కోర్టులో జరిగే వాదనలు సందర్భంగా తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకాటి శ్రీహరి కోర్టుకు హాజరయ్యారు. సుప్రీం తీర్పును మంత్రి పొన్నం ప్రభాకర్ స్వాగతించారు. తెలంగాణ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట వ్యాప్తంగా ఇంటికి ఇంటికి సర్వే నిర్వహించామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. సబ్ కమిటీ ద్వారా సమీక్షించి క్యాబినెట్ అనుమతి తీసుకొని దాన్ని అసెంబ్లీలో పెట్టి అన్ని రాజకీయాల పార్టీల ఏకగ్రీవ నిర్ణయంతో చట్టాన్ని గవర్నర్‌కు పంపించామని తెలిపారు. గవర్నర్ రాష్ట్రపతికి పంపించారన్నారు. అయితే దీనిపై కొంతమంది వ్యక్తులు కోర్టుకు వెళున్నారని మండిపడ్డారు. రాష్ట హైకోర్టులో వాదనలు జరిగాయని.. ఎన్నికల నోటిఫికేషన్‌కు వెళ్లొచ్చని చెప్పారని మంత్రి వెల్లడించారు. హైకోర్టులో ఈకేసుపై 8వ తేదీ విచారణ జరగాల్సి ఉందని.. ఈ లోపే వారు సుప్రీంకోర్టుకు వచ్చారన్నారు. న్యాయబద్ధంగా సుప్రీంకోర్టులో వాదనలు వినిపించామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఢిల్లీ వచ్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. సుప్రీంలో కేసు ఉన్నందున ఈ క్రమంలో తెలంగాణ మంత్రులు భట్టి విక్రమార్క , పొన్నం ప్రభాకర్, వాకాటి శ్రీహరి నిన్న రాత్రి ఢిల్లీ చేరుకున్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. తెలంగాణలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేయబోతున్నారని పిటిషన్ వేశారు. 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేస్తున్నారంటూ సుప్రీంకోర్టులో వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. గతంలో సుప్రీంకోర్టు 50 శాతం రిజర్వేషన్ మించరాదంటూ ఇచ్చిన తీర్పుకు విరుద్ధమని పిటిషన్ దాఖలైంది. జస్టిస్ విక్రమ్ నాథ్ ధర్మాసనం ముందు కేసు విచారణకు రాగా పిటిషన్‌ను ధర్మాసనం విచారించేందుకు తిరస్కరించింది. దీంతో మంత్రులు సుప్రీం నిర్ణయాన్ని స్వాగతించారు.

# మోగిన బీహార్ ఎన్నికల నగారా

మొదటిపేజీ తరువాయి..

అందజేశాం. అభ్యంతరాలు ఉంటే వ్యక్తం చేసే అవకాశం ఇచ్చాం. తుది జాబితాను సెప్టెంబర్ 30న ప్రకటించాం. ఇప్పటికీ అభ్యంతరాలు ఉంటే స్వీకరిస్తాం అని తెలిపారు. ఈ ఎన్నికలను ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పారదర్శకంగా నిర్వహిస్తామని జ్ఞానేశ్ చెప్పారు. 90 వేల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తామన్నారు. 7.43 కోట్ల మంది ఓటు వేయనున్నారని, వారిలో 3.92 కోట్ల మంది పురుషులు, 3.50 కోట్ల మహిళా ఓటర్లు ఉన్నారని చెప్పారు. రద్దీ నిర్వహణ కోసం ఒక్కో బూత్‌లో 1200 మంది ఓటు వేసేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈవీఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలు వేసే పక్రియను ఈ ఎన్నికలతోనే ప్రారంభిస్తున్నామని తెలిపారు. రెండు దశల్లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. నవంబర్ 22లోపు ఎన్నికల పక్రియ పూర్తి చేస్తామని సీఈసీ చెప్పింది. ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుని, ఆగస్టు 1న ఓటర్ల తుది జాబితా ప్రకటించామని సీఈసీ సభ్యులు తెలిపారు. బిహార్‌లో మొత్తం 7.42 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, ఓటర్ల జాబితాలో సవరణలకు ఇంకా అవకాశం ఉందని కూడా సీఈసీ తెలిపింది. నామినేషన్లకు 10 రోజుల ముందు కూడా.. ఓటరు జాబితాలో మార్పులు చేసుకోవచ్చని సూచించింది. ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామని,ఈసారి ఎన్నికల పక్రియ మరింత సులభతరం చేస్తున్నామని సీఈసీ వెల్లడించింది. బిహార్ ఎన్నికల కోసం 90,712 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి పోలింగ్ స్టేషన్‌లోనూ వెబ్‌క్యాస్టింగ్ ఉంటుందని సీఈసీ స్పష్టం చేసింది. బీహార్ మొదటి విడత ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ అక్టోబర్ 10న వస్తుంది. నామినేషన్ల దరఖాస్తుకు చివరి తేదీ అక్టోబర్ 17. నామినేషన్ ఉపసంహారణ గడువు అక్టోబర్ 20తో ముగుస్తుంది. నవంబర్ 6 తేదీన మొదటి విడత ఎన్నికలు జరుగుతాయి. ఇక, రెండో విడత ఎన్నికలకు గెజిట్ నోటిఫికేషన్ అక్టోబర్ 13న విడుదల చేస్తారు. నామినేషన్ల దరఖాస్తుకు అక్టోబర్ 20 చివరి తేదీ. నామినేషన్ల ఉపసంహారణకు అక్టోబర్ 23 వరకూ అవకాశం ఉంటుంది. తుది దశ ఎన్నికల పోలింగ్ నవంబర్ 11న జరుగుతుంది. నవంబర్14న కౌంటింగ్ చేపట్టి అదేరోజు ఎన్నికల ఫలితాలు విడుదల చేస్తారు. వృద్ధులు, దివ్యాంగ ఓటర్లకు ఇంటి దగ్గరే ఓటింగ్ అవకాశం కల్పిస్తున్నామని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. ఎలాంటి ఫిర్యాదుకైనా 1950 నెంబర్‌కు ఫోన్ చేసే అవకాశం ఉంటుందని, సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని ఎన్నికల సంఘం హెచ్చరించింది. బిహార్ ఎన్నికల నుంచి కొత్తగా 17 సంస్కరణలు తీసుకొస్తున్నామని కూడా చెప్పింది. ఈ సంస్కరణలను భవిష్యత్‌లో దేశవ్యాప్తంగా అమలుచేస్తామంది. బిహార్‌లో మొత్తం 7.42 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో 14 లక్షల మంది కొత్త ఓటర్లని సీఈసీ చెప్పింది. ఇక నుంచి ఇ÷ఎంలపై అభ్యర్థుల కలర్ ఫొటోలు ఉంటాయని ఎన్నికల సంఘం తెలిపింది. ప్రస్తుతం బిహార్‌లో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో ఉంది. 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకీ స్పష్టమైన ఆధిక్యం లభించలేదు. దీంతో జేడీయూ, భాజపా కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. నీతీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. కానీ, రెండేళ్లకే నీతీశ్ ఎన్డీయేను వీడి.. ఆర్జేడీ, కాంగ్రెస్‌తో మహాగఠ్‌బంధన్‌లో చేరి మళ్లీ ముఖ్యమంత్రి అయ్యారు. అయితే, ఈ బంధమూ ఎంతోకాలం నిలవలేదు. 2024 జనవరిలో మహా కూటమిని వీడిన జేడీయూ మళ్లీ ఎన్డీయేతో కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. దీంతో మరోసారి నీతీశ్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు.

## నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక

మొదటిపేజీ తరువాయి..

షెడ్యూల్‌ను సోమవారం ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. నవంబర్ 11న పోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపింది. అనంతరం నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేస్తున్నట్లు పేర్కొంది. బీహార్ ఎన్నికల షెడ్యూల్‌తో పాటు జూబ్లీహిల్స్ తదితర రాష్ట్రాల్లో పలు అసెంబ్లీ ఉప ఎన్నికలను నిర్వహించనున్నారు. ఈనెల 13న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్లకు ఈనెల 21 వరకు గడువు విధించనున్నట్లు సమాచారం. అలాగే స్వీకరించిన నామినేషన్లను 22వ తేదీన పరిశీలన చేయనున్నారు. ఈ నేపథ్యంలో నగరంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. బీహార్‌తో పాటే నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. జూబ్లీహిల్స్ పరిధిలో మొత్తం 3,92,669 మంది ఓటర్లు ఉన్నారు. మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో ఇక్కడ ఉప ఎన్నిక నిర్వహిస్తున్నారు. నోటిఫికేషన్ విడుదల: అక్టోబర్ 13, నామినేషన్లకు తుది గడువు: అక్టోబర్ 21, నామినేషన్ల పరిశీలన: అక్టోబర్ 22, నామినేషన్ల ఉపసంహారణకు తుది గడువు: అక్టోబర్ 24 పోలింగ్ తేదీ: నవంబర్ 11, ఓట్ల లెక్కింపు : నవంబర్ 14న ఉంటుంది. కేంద్ర ఎన్నికల సంఘం జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదల చేయడంతో హైదరాబాద్ జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా పరిధిలోని పొలిటికల్ అడ్వర్టయిజ్‌మెంట్లు తొలగిస్తున్నా మని చెప్పారు. నవంబర్ 11న జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం మొత్తం 407 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన విషయం తెలిసిందే. దివంగత నేత మాగంటి గోపినాథ్ మృతితో ఖాళీ అయిన జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి నవంబర్ 11న ఉప ఎన్నిక నిర్వహించనున్నట్లు ఈసీ వెల్లడించింది. జూబ్లీహిల్స్ బైపోల్‌కు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయడంతో ఈ మేరకు జీహెచ్‌ఎంసీ కమిషనర్, హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్, హైదరాబాద్ సీపీ సజ్జనార్ సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వీ కర్ణన్ మాట్లాడుతూ.. ఓటర్లు, ఎన్నికల సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పిస్తామని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నిర్వహణకు రూ.6 కోట్ల ఖర్చు అవుతుందని తెలిపారు. జూబ్లీహిల్స్?లో మొత్తం 4 లక్షల ఓటర్లు ఉన్నారని.. కేంద్ర ఎన్నికల సంఘం గుర్తించిన ఐడీ కార్డులతో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవచ్చని స్పష్టం చేశారు. 2025, నవంబర్ 14న యూసఫ్ గూడలోని కోట్ల విజయ్ భాస్కర్ స్టేడియంలో ఓట్ల లెక్కింపు పక్రియ చేపడతామని తెలిపారు. ఎన్నికకు సంబంధించి తప్పుడు సమాచారం వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సరిపడా ఈవీఎంలు అందుబాటులో ఉన్నాయని.. ఫస్ట్ లెవెల్ ఈవీఎం చెకింగ్ కూడా పూర్తయిందని వెల్లడించారు. రాజకీయ పార్టీలు ఎన్నికల కోడ్ తప్పకుండా పాటించాలని.. మీడియా కూడా ఎలాంటి ఫేక్ న్యూస్ టెలికాస్ట్ చేయవద్దని రిక్వెస్ట్ చేస్తున్నామన్నారు.

## రాయదుర్గంలో ఎకరా 177కోట్లు

మొదటిపేజీ తరువాయి..

చేసుకుంది. ఎకరాకు రూ.177 కోట్ల చొప్పున మొత్తం రూ.1357 కోట్లకు చేజిక్కించుకుంది. మరోవైపు తెలంగాణ హౌజింగ్ బోర్డు ప్లాట్ల విక్రయాల్లో కూడా రికార్డు ధర నమోదైంది. కుత్బుల్లాపూర్ పరిధిలోని చింతల్‌లో చదరపు గజం రూ.1.14 లక్షలు పలికింది.

## వైద్యశాస్త్రంలో విశేష కృషి

మొదటిపేజీ తరువాయి..

దక్కింది. స్వీడన్‌లోని స్టాక్‌హోంలో నోబెల్ బృందం ఈ ప్రకటన చేసింది. మేరీ ఇ.బ్రంకో, ఫ్రెడ్ రామ్స్‌డెల్ అమెరికాకు చెందినవారు కాగా సకగుచీ జపాన్‌కు చెందిన పరిశోధకుడు. వైద్య విభాగంతో మొదలైన నోబెల్ పురస్కారాల ప్రదానం ఈ నెల 13వ తేదీ వరకు కొనసాగనుంది. శరీరంలో శక్తిమంతమైన రోగనిరోధక వ్యవస్థకు నియంత్రణ తప్పనిసరి. లేకపోతే.. సొంత అవయవాలపై దాడి చేసే అవకాశం ఉంది. దీన్ని నిరోధించే 'పెరిఫెరల్ ఇమ్యూన్ టాలరెన్స్'కు సంబంధించిన ఆవిష్కరణలకుగానూ ఈ ముగ్గురికి నోబెల్ లభించింది. రోగనిరోధక కణాలు సొంత శరీరంపై దాడి చేయకుండా అడ్డుకునే 'రెగ్యులేటరీ టీ సెల్స్'ను వీరు గుర్తించారు. రోగనిరోధక వ్యవస్థ ఎలా పనిచేస్తుందో, అందరికీ ఆటోఇమ్యూన్ వ్యాధులు ఎందుకు రావో అర్థం చేసుకునేందుకు వారి ఆవిష్కరణలు దోహదపడతాయని నోబెల్ కమిటీ ఛైర్మన్ ఓలె కాంపే తెలిపారు.

## మీరు పనులు వదిలివెళితే మేం చేస్తున్నాం

మొదటిపేజీ తరువాయి..

డిసెంబర్ నాటికి అందుబాటులోకి తెస్తాం. ఎలక్షన్స్ వచ్చాయి కాబట్టి రాజకీయం కోసం పొలిటికల్ విజిట్స్ చేశారు. ప్రజల మేలు కోసం మేము చిత్త శుద్ధితో పనిచేస్తున్నాం' అని హరీష్ రావును ఉద్దేశించి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఎర్రమంజిల్ ప్రభుత్వ పాఠశాల నూతన భవనంను మంత్రి కోమటిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. 'సుమారు 8 కోట్ల వ్యయంతో కార్పొరేట్ స్థాయి హంగులతో ఎర్రమంజిల్ ప్రభుత్వ పాఠశాల నిర్మించాం. త్వరలో డిజిటల్ క్లాస్‌తో పాటు ఏసీ రూంలు ఏర్పాటు చేయనున్నాం. ఈ పాఠశాల తెలుగు రాష్టాల్లో్ కెల్లా బెస్ట్ మోడల్ స్కూల్‌గా నిలవనుంది. విద్యకు మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. ప్రపంచంతో పోటీ పడే విధంగా సీఎం రేవంత్ రెడ్డి గారు, మా క్యాబినెట్ అంతా కలిసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించాలని నిర్ణయించాం. 20 వేల కోట్లతో అన్ని నియోజకవర్గాల్లో ఈ అధునాతన రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మిస్తున్నాం. నల్గొండలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ స్లాబ్ లెవల్ వరకు వచ్చింది. ఎర్రమంజిల్ ప్రభుత్వ పాఠశాలను ఇంత చక్కగా నిర్మించేందుకు కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్, జిల్లా కలెక్టర్ హరి చందన, ఆర్ అండ్ బీ అధికారులు, నిర్మాణ సంస్థకు నా శుభాకాంక్షలు. ఈ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు నా శుభాశీస్సులు' అని మంత్రి కోమటిరెడ్డి చెప్పుకొచ్చారు.


## రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు.. కటింగ్ మాస్టర్

మొదటిపేజీ తరువాయి..

ఇక ప్రజలు నమ్మరు అని హరీష్ రావు అన్నారు. తెలంగాణ బీజేపీ ఎంపీలకు హరీష్ రావు సవాల్ విసిరారు. వడ్లకో నీతి, గోధుమలకో నీతా అని అడిగే దమ్ముందా? బీజేపీ ఎంపీలకు అని అడిగారు. బీజేపీ అంటే తెలంగాణను మోసం చేసిన పార్టీ అని.. బీజేపీది సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ కాదు, పూరా బక్వాస్ అని ఎద్దేవా చేశారు. బీజేపీ అంటే తెలంగాణను మోసం చేసిన పార్టీ అని పేర్కొన్నారు. ప్రాంతీయ పార్టీ బలంగా ఉంటే కేంద్రం మెడలు వంచి పనులు చేసుకోవచ్చు. ఏపీలో టీడీపీ ఇప్పుడు అదే చేస్తుంది. సీఎం రేవంత్ కేరళ, కర్ణాటక, ఢిల్లీ తిరగడానికి సరిపోతుంది. రాష్ట్రంలో ఆర్ఆర్ టాక్స్ నడుస్తుంది. పోలీసులు మా కార్యకర్తలపై అక్రమ కేసులు పెడితే పింక్ బుక్కులో రాసుకుంటాం. మా ప్రభుత్వం వచ్చాక ఆ పోలీసుల పని పడతాం. కేసీఆర్ వచ్చాకే మార్కెట్ కమిటీల్లో బీసీలకు అవకాశం ఇచ్చాం' అని హరీష్ రావు చెప్పారు. 'సంగారెడ్డి జిల్లాలో లక్షా 20 ఎకరాల సాగు కోసం సంగమేశ్వర బసవేశ్వర ప్రాజెక్టు తెచ్చాడు కేసీఆర్. త్వరలో సంగమేశ్వర బసవేశ్వర ప్రాజెక్టు కోసం పెద్ద



ఎత్తున పోరాటం చేస్తాం. కాంగ్రెస్ పోవాలి కేసీఆర్ రావాలి అని జనాలు కోరుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రామిసరి నోట్, బాండ్ పేపర్లకు విలువ లేకుండా చేసింది. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చారు. రేవంత్ రెడ్డి వచ్చాక కొత్త పింఛన్లు ఇవ్వలేదు కానీ 2 లక్షల పింఛన్లు తీసేశారు. రెండు నెలల పింఛన్ ఎగ్గొట్టారు. కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రతి గ్రామంలో పంచాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు ఓటు అడగటానికి వస్తే హామీలపై నిలదీయండి. కల్యాణ లక్ష్మీ పథకంలో 8 లక్షల తులాల బంగారం కాంగ్రెస్ పార్టీ బాకీ పడింది. నిరుద్యోగ యువతకు 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి 20 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. రేవంత్ ఎన్నికల ముందు రజిని కాంత్ తర్వాత గజిని కాంత్ లా అయ్యాడు. ఫ్యూచర్ సిటీలో రోడ్లు, మూసి సుందరికరణ కోసం నిధులు ఉంటాయి. ప్రజలకు ఇచ్చే పథకాల కోసం మాత్రం నిధులు ఉండవు. కేసీఆర్ 33 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేస్తే రేవంత్ 19 వేల కోట్ల రూపాయలే రుణమాఫీ చేశారు. రైతులకు యూరియా సరఫరా చేయలేని దద్దమ్మ, చేతగాని ప్రభుత్వం ఈ కాంగ్రెస్. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని జిల్లాల్లో బీఆర్ఎస్ గెలవడం పక్కా' అని హరీష్ రావు ధీమా వ్యక్తం చేశారు.



# హైదరాబాద్‌లో ఎలి లిల్లీ పరిశ్రమ

మొదటిపేజీ తరువాయి..

చెప్పారు. జీనోమ్ వ్యాలీలో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని.. అవసరమైన సాంకేతిక సహకారం అందిస్తామని వెల్లడించారు. ఆనంద్ మహీంద్రా నేతృత్వంలో స్కిల్ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తున్నామని.. ఫార్మాకు సంబంధించిన ప్రముఖులు ఆ యూనివర్శిటీ బోర్డు మెంబర్స్‌గా ఉన్నారని సీఎం వివరించారు. తెలంగాణ మరోసారి ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ప్రపంచంలో పేరొందిన ఫార్మా దిగ్గజ కంపెనీ ఎలిలిల్లీ కంపెనీ దేశంలోనే మొదటి సారిగా తమ మాన్యుఫాక్షరింగ్ యూనిట్‌ను హైదరాబాద్‌లో నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. ఈ యూనిట్ ఏర్పాటుకు ఒక బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.9000 కోట్లు భారీ పెట్టుబడులకు కంపెనీ ముందుకొచ్చింది. దీంతో ఎలిలిల్లీ కంపెనీ ప్రపంచ వ్యాప్తంగా తమ ఔషధాల సరఫరా సామర్థ్యాన్ని విస్తరించనుంది. సోమవారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎలిలిల్లీ కంపెనీ ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. సీఎంతో పాటు ఐటీ అండ్ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఎలిలిల్లీ సంస్థ ప్రెసిడెంట్ ప్యాట్రిక్ జాన్సన్, లిల్లీ ఇండియా ప్రెసిడెంట్ విన్సెలో టుకర్, ప్రత్యేక కార్యదర్శి సంజయ్ కుమార్, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. చర్చల అనంతరం ఎలిలిల్లీ కంపెనీ తమ విస్తరణ ప్రణాళికలు, తెలంగాణలో భారీ పెట్టుబడులకు సంబంధించి కీలక ప్రకటన చేసింది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో దేశంలో అధునాతన తయారీ యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసే మాన్యుఫాక్షరింగ్, క్వాలిటీ హబ్ తమకు అత్యంత కీలకమైందని కంపెనీ ప్రకటించింది. ఇక్కడి నుంచే దేశంలో ఉన్న ఎలిలిల్లీ కాంట్రాక్ మాన్యుఫాక్షరింగ్ నెట్వర్క్ సాంకేతిక పర్యవేక్షణ, నాణ్యత నియంత్రణ, అధునాతన సాంకేతిక సామర్థ్యాలను అందించనుంది. కొత్త హబ్ ఏర్పాటుతో మన రాష్ట్రంతో పాటు దేశంలో ఫార్మా రంగంలో పని చేస్తున్న వేలాది మంది ప్రతిభావంతులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి. వీలైనంత తొందరలోనే కెమిస్టులు, అనలిటికల్ సైంటిస్టులు, క్వాలిటీ కంట్రోల్, మేనేజ్మెంట్ నిపుణులు, ఇంజనీర్ల నియామకాలు చేపట్టనున్నట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. అమెరికాకు చెందిన ఎలిలిల్లీ కంపెనీకి 150 ఏళ్లుగా ప్రపంచ వ్యాపంగా ఔషధాల తయారీ రంగంలో విశేషమైన వైద్య సేవలను అందిస్తుంది. మేక్ ఇన్ ఇండియా లక్ష్యానికి అనుగుణంగా దేశంలో తొలిసారిగా ఏర్పాటు చేస్తున్న ఈ అధునాతన యూనిట్ తెలంగాణను అత్యాధునిక ఆరోగ్య పెట్టుబడుల గమ్యస్థానంగా నిలబెట్టనుంది. ప్రధానంగా డయాబెటిస్, ఓబెసిటీ, అల్జీమర్, క్యాన్సర్, ఇమ్యూన్ వ్యాధులకు సంబంధించిన ఔషధాలు, కొత్త ఆవిష్కరణలపై ఈ కంపెనీ పని చేస్తుంది. ఇండియాలో ఇప్పటికే గురుగ్రామ్, బెంగుళూరులో ఎలిలిల్లీ కంపెనీ కార్యకలాపాలు ఉన్నాయి. హైదరాబాద్ లో ఈ ఏడాది ఆగస్ట్ నెలలోనే గ్లోబల్ కెపాబులిటీ సెంటర్‌ను ప్రారంభించింది. విస్తరణలో భాగంగా ఎల్ లిల్లీ కంపెనీ భారీ పెట్టుబడులకు ముందుకు రావటం ఆనందంగా ఉందని, తెలంగాణకు ఇదొక గర్వ కారణమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణపై నమ్మకం ఉంచినందుకు కంపెనీ ప్రతినిధులను అభినందించారు. పెట్టుబడులతో వచ్చే కంపెనీలు, పరిశ్రమలకు తమ ప్రభుత్వం అన్ని రకాలుగా మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ ఇప్పటికే దేశంలోనే ఫార్మ హబ్గా పేరొందిందని, ఇప్పుడు ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తుందన్నారు. 1965లో ఇందిరా గాంధీ హైదరాబాద్‌కు ఐడీపీఎల్ తీసుకు వచ్చినప్పటి నుంచి ఫార్మా రంగం విస్తరించిందని అన్నారు. పేరొందిన దిగ్గజ ఫార్మా కంపెనీలుండటంతో 40 వాతం బల్క్ డ్రగ్స్ హైదరాబాద్‌లోనే ఉత్పత్తి అవుతున్నాయని అన్నారు. కోవిడ్ వ్యాక్సిన్లను ఇక్కడే తయారు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఫార్మా కంపెనీలను ప్రోత్సహించే ఫార్మా పాలసీని ప్రభుత్వం అనుసరిస్తుందని చెప్పారు. జీనోమ్ వ్యాలీలో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, జీనోమ్ వ్యాలీకి కావాల్సిన సాంకేతిక సహకారం అందిస్తామని చెప్పారు.

## ప్రజా సమస్యల పత్రిక కథనాలకు పరిష్కారంలో ఆలస్యం




**ఆసిఫాబాద్ జిల్లా ఫోటో జర్నలిస్ట్ అక్టోబర్ 06 ప్రజాజ్యోతి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో వివిధ శాఖలలో జరిగే అవినీతి పై అదే విధంగా జిల్లాలో ప్రజా సమస్యల పై వివిధ దిన పత్రికలలో వచ్చే కథనాలపై జిల్లా స్థాయి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు కనీసం చలనం లేదు ఈ కథనాలను కొమురంభీం జిల్లా స్థాయి అధికారులకు చేర వేయడం లో జిల్లా పౌర సంబంధాల అధికారి డిపిఆర్ఓ సరైన సమయానికి జిల్లా అధికారులకు పత్రికల్లో వచ్చిన కథనాలు చేరవేస్తలేరా..? లేక అధికారులకే ప్రజా సమస్యలు పట్టింపు లేదా.? ఇట్టి విషయంపై జిల్లా పౌర సంబంధాల అధికారి (డిపిఆర్ఓ) స్పందించాలని కోరిన డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ సందర్భంగా మాట్లాడుతూ కొమరం భీమ్ ఆసిఫాబాద్, జిల్లాలో ప్రతిరోజు ఏదో ఒక శాఖలో ఏదో ఒక సమస్యపై ప్రధాన పత్రికల్లో కథనాలు వస్తున్నప్పటికీ వాటిపైన ఎలాంటి చర్యలు తీసు కో కపోవడం వల్ల అనుమానాలు వ్యక్తం ఇట్టి అనుమానాలను జిల్లా పౌర సంబంధాల అధికారి నివృత్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్న ఉందన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు కడెం పోలీసుల పనితీరు భేష్

**– జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల**



**ఖానాపూర్ అక్టోబర్ 6 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ పోలీస్ సర్కిల్ కడం పోలీసులు ప్రమాదాల నివారణకు చెట్లు నరికి వేయడం అభినందనీయమని నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి.జానకి షర్మిల ప్రశంసించారు. కడెం పోలీస్ స్టేషన్ పరిధిలో ధర్మాజీపేట మూలమలుపు వద్ద ఉన్న రహదారిపై చెట్లు ఏపుగా పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక, ఇటీవల ఒక రోడ్డు ప్రమాదం చోటుచేసుకుని ఒక వ్యక్తి ప్రాణం కోల్పోయారు. ఈ ఘటనను దృష్టిలో ఉంచుకుని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు,కడెం పోలీసులు గ్రామస్తులకు అవగాహన కల్పించి, గ్రామ ప్రజల సహకారంతో రహదారి పక్కన ఏపుగా పెరిగిన చెట్లను తొలగించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల మాట్లాడుతూ రోడ్డు భద్రత అందరి బాధ్యత. ప్రజల సహకారంతో ఇలాంటి చర్యలు కొనసాగితే ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయి. కడెం పోలీసులు చూపిన చొరవ ప్రశంసనీయం" అని జిల్లా ఎస్పీ తెలిపారు. పోలీసులు, ప్రజలను రోడ్డు భద్రతపై జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రమాదాలు నివారించేందుకు అందరూ భాగస్వాములవ్వాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## జిల్లా స్థాయి బాక్సింగ్ జట్టు ఎంపిక



**నిర్మల్, అక్టోబర్ 6(ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు జిల్లాస్థాయి బాక్సింగ్ (అండర్ –14 బి మరియు అండర్ –17 బి, జి) నిర్మల్ జిల్లా జట్టు క్రీడాకారుల ఎంపిక ఎన్టీఆర్ మినీ స్టేడియం నిర్మల్ నందు జరిగినది. త్వరలో జరిగే జోనల్ స్థాయి పోటీలలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా జట్టు ఎంపిక కొరకు పాల్గొంటారు. ఇట్టి కార్యక్రమంలో ఎన్.సత్తయ్య, పీడీ, బాక్సింగ్ కోచ్ చందుల స్వామి, వ్యాయామ ఉపాధ్యాయులు మరియు క్రీడాకారులు ఎస్జిఎఫ్ సెక్రెటరీ నిర్మల్, ఏ.రవీందర్ గౌడ్ పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు లేదు

**– బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్**





**ఖానాపూర్ అక్టోబర్ 6 (ప్రజాజ్యోతి) :** స్థానిక సంస్థల ఎన్నికల్లోప్రజలను ఓటు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలకు లేదని బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ అన్నారు సోమవారం ఖానాపూర్ మండల అధ్యక్షులు పుప్పాల ఉపేందర్ అధ్యక్షతన జరిగిన మండల స్థాయి సమావేశానికి హాజరై, రాబోయే ఎన్నికల్లో బీజేపీ నాయకులు కష్టపడి పని చేసి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.గెలుపే లక్ష్యంగా అందరూ కలిసి పని చేయాలని బీజేపీ జడ్పీటీసీ ఎంపీటీసీలు,ఎంపీపీ కైవసం చేసుకొవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఆకుల శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లా రవీందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం రవీందర్, అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్,పట్టణ అధ్యక్షులు కీర్తి మనోజ్ కుమార్, జిల్లా సెక్రెటరీ మదిరే శ్రీనివాస్,మండల ప్రధానకార్యదర్శి కంతి లింబాద్రి, సీనియర్ నాయకులు చిలుకూరి తిరుమల గిరి,ఇనుముల స్వామి,బక్కశెట్టి వెంకట్రాములు,గుగ్లావత్ సురేందర్, జెట్టి సురేందర్,ఎనగందుల నారాయణ, ఉపాధ్యక్షులు పుప్పాల పవన్,పెట్టేం చంద్రశేఖర్, సెక్రెటరీలు దూస గంగరాజం, కాలేరి రాజేందర్,బూత్ అధ్యక్షులు దాడిశెట్టి కృష్ణ,కందుకాల కమలాకర్ మట్టి రాకేష్, శాతం పోతరాజు, మంగలారపు మహేందర్, రేండ్ల శంకర్, నెరేళ్ల రాజేందర్, కోడారి మొగిళి, మోతే రవీందర్, సదుల రమేష్, బుర్ర నరేష్ గౌడ్ కరిపే శ్యాం బుచ్చిమల్లు యాదవ్, రేగుల లక్పతి, చింటూరి శేఖర్, ఎత్తేరి పుల్లయ్య, బత్తుల నారాయణ, హేమ్లా నాయక్, మోహన్ యాదవ్,పంజాల శివ, ఆడిదెల మహేష్, మల్లేష్,నాయకులు సింగం వెంకటేష్ గౌడ్,వెంకటేష్, రాజుకుమార్, మక్కల ప్రవీణ్, ఛిన్నారెడ్డి, కాలేరి విలాస్, గంగ నర్సయ్య, దినేష్, పి.వెంకటేష్, ప్రభాకర్,గడ్డం సాయికుమార్, లక్ష్మణ్, పాలేపు శేఖర్, చుక్క సురేందర్,పోతుగంటి శేఖర్ గౌడ్ కుడుదుల మహేష్, నర్సయ్య, లింగన్న, సురేషరాజు, రమేష్, రవి, భీమన్న, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం ఐఎన్టియుసి నిరంతరం కృషి

**ఐఎన్టీయూసీ కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు**





**మంచిర్యాల, 6, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం ఐఎన్టియుసి నిరంతరం కృషి చేస్తున్నదని ఐఎన్టీయూసీ కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు తెలిపారు. శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ గనిలో ఎస్ సిఎంఎల్ యు (ఐఎన్టియుసి) సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమ యూనియన్ కార్మికుల పక్షాన విశేషంగా నిలిచిందని, కార్మిక సమస్యలపై సింగరేణి యాజమాన్యంతో, ప్రభుత్వ మంత్రులతో, కోల్ బెల్ట్ ప్రాంత ప్రజాప్రతినిధుల సమన్వయంతో ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ బి. జనక్ ప్రసాద్ నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. లాభాల వాటా, దీపావళి (పిఎల్ఆర్) బోనస్ సాధనలో కీలక పాత్ర పోషించినందుకు కార్మికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారన్నారు .శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ గనిలో సభ్యత్వ నమోదు కార్యక్రమం పిట్ కార్యదర్శి ఓరం జగన్, పిట్ కమిటీ సమన్వయంతో అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెట్టి శంకర్రావు హాజరయ్యారు . ఈ సందర్భంగా, ఓపెన్ కాస్ట్ గనిలో పని చేసే ఉద్యోగులు, ఉద్యోగినులు పెద్ద సంఖ్యలో హాజరై, ఐఎన్టియుసి యూనియన్‌కు స్వచ్ఛందంగా సభ్యులుగా చేరారు. సభ్యత్వ రుసుమును యూనియన్ స్కానర్ ద్వారా చెల్లిస్తూ తమ మద్దతును వెల్లడించారు. ఈ సందర్భంగా లాభాల వాటా, దీపావళి బోనస్ సాధనలో కీలక పాత్ర పోషించినందుకు యూనియన్ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ బి.జనక్ ప్రసాద్ కు కార్మికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కేంద్ర నాయకులు: గరిగ స్వామి, కలవేణి శ్యామ్, తిరుపతి రాజు, జీవన్ జోయల్, శీలం చిన్నయ్య బ్రాంచ్ నాయకులు చంద్రమోహన్, లక్ష్మీ నారాయణ, తిరుపతి అన్ని షిఫ్టుల కార్యదర్శులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు 4నెలల జీతాలను ఇవ్వకుండా, విధులకు తీసుకోకుండా ఇబ్బందులకు గురిచేస్తూన్నారు

**తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా నాయకులు మహేష్ వర్మ**





**మంచిర్యాల, 6, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** కాంట్రాక్ట్ కార్మికులకు 4నెలల జీతాలను ఇవ్వకుండా, విధులకు తీసుకోకుండా ఇబ్బందులకు గురిచేస్తూన్నారని తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా నాయకులు మహేష్ వర్మ ఆరోపించారు. శ్రీరాంపూర్ ఏరియాలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు సోమవారం నిర్వహించిన ధర్నా, నిరసన కార్యక్రమంలో పాల్గొని వారికి మద్దతుగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ మద్దతు తెలిపిందన్నారు. మహేష్ వర్మ మాట్లాడుతూ, సిఆర్ఆర్ కంపెనీ, ఉదయ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు కాంట్రాక్ట్ కార్మికులతో 4 నెలలుగా జీతాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని, కార్మికులను విధులకు కూడా తీసుకోకుండా కంపెనీ పూర్తిగా ఎత్తేశారన్నారు. కాంట్రాక్ట్ యాజమాన్యానికి సంబంధించి ఎవరు లేకపోవడంతో ఎవరిని సంప్రదించాలని ఆందోళనలకు గురి అవుతూ,కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ విషయం పై సింగరేణి జనరల్ మేనేజర్ ని కలవగా డబ్బులు ఇప్పిస్తానని కల్లబొల్లి మాటలు చెప్పి ఇప్పుడు మాకు సంబంధం లేదని మాట మార్చారని, కీలక బాధ్యత ఉద్యోగంలో ఉంది కార్మికుల జీతాలు ఇప్పించడం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ఇలాంటి మోసపూరిత కంపెనీలకు కాంట్రాక్టు ఎలా ఇస్తున్నారని ప్రశ్నించారు. కార్మికుల శ్రమ దోచుకున్న కంపెనీలపై చర్యలు తీసుకోవాలని, వాటిని బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని, వాటి లైసెన్స్‌లను ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల జీతాలను వడ్డీతోసహా చెల్లించాలని లేనిపక్షంలో రానున్న రోజుల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ సింగరేణి యాజమాన్యంపై ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్న కాంట్రాక్ కంపెనీల, సింగరేణి యాజమాన్యం ముక్కుపిండి వసూల్ చేస్తామని, బాధిత కార్మికులకు తెలంగాణ రాజ్యాధికార అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు పాకాల దినకర్, దాస్యపు దీపక్ కుమార్, పడాల శివతేజ, సిపతి సాయి కుమార్, ఎండి లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## వర్ష వాస్ ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర - మంత్రి వివేక్ రాక



**వాంకిడి, అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి) :** వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో మంగళవారం నిర్వహించ నున్న 34వ వర్ష వాస్ ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర బొగ్గు గనులు కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి హాజర వుతున్నరని మండల భారతీయ బౌద్ధమగ సభ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుర్గం దుర్గాజి, గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే సోప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రేలు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమానికి వాంకిడి మండల చుట్టు పక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.గత మూడు నెలల నుండి స్థానిక బుద్ధ విహార్ లో బుద్ధ అండ్ హిస్ దమ్మ గ్రంథ పట్టణ కార్యక్రమం బౌద్ధ గురు బంతే భరద్వాజ్ ఆధ్వర్యంలో కొనసాగుతుందని, బౌదులకు పవిత్రమైన ఆషాడ మాసం నుండి అశ్విని మాసం వరకు ఈ కార్యక్రమా న్ని దిగ్విజయంగా పూర్తి చేసుకొని మంగళవారం పౌర్ణమి రోజున ముగింపు నిర్వహించిన సందర్భంగా రాష్ట్ర బొగ్గు గనులు మరియు కార్మిక శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్యఅతిథిగా కార్యక్రమానికి హాజరవుతున్నారని వారు తెలిపారు. ముగింపు కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఈ సందర్భంగా విడుదల చేశారు.

**న్యాయమూర్తి పై దాడిని ఖండిస్తున్నాం .....** సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయ్ పై దాడి ప్రయత్నాన్ని బౌద్ధ సంఘం, అంబేద్కర్,సంఘం సిద్ధార్థ యువజన సంఘం, రమాబాయి మహిళా మండలి పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని వారు తెలిపారు. కుల దురహంకారం, మత అసహనమూ నేడు దేశమంతటా రాజ్యమేలుతున్నాయి. రాజ్యాంగం పట్ల, ప్రజాస్వామ్యం పట్ల, న్యాయవ్యవస్థ పట్ల ఏమాత్రం గౌరవం లేని అనాగరిక, అసాంఘిక శక్తులు విచ్చలవిడిగా విజృంభిస్తున్నాయి. వీటిని కట్టడి చేయాల్సిన పాలకులు ప్రత్యక్షంగానో పరోక్షంగానో వారిని ప్రోత్సహిస్తూ ఉండటం ఆందోళన కలిగిస్తున్నద ని వారు అన్నారు.

సిజెఐ పై దాడికి ప్రయత్నించిన అడ్వకేట్ ను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్,ఉప్రే, కార్యదర్శి రోషన్ ఉప్రే, బౌద్ధ ఉపాసకులు పాండురంగ జాడే,సమాజ అధ్యక్షులు శ్యామ్ రావు లహుజీ దుర్గే, రాజేశ్వర్ ఉప్రే, ప్రతాప్ రాంటికే, సిద్దార్థ యువజన సంఘం అధ్యక్షులు కొయ్యల మహేష్, నాయకులు రమేష్ నూతన్,మనోజ్,శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థుల అన్వేషనే కీలకం

**– గెలుపు ఛాయలుంటేనే టికెట్**
**– సమాచారం సేకరిస్తున్న పార్టీలు**





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 6, (ప్రజాజ్యోతి) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో ధీటైన అభ్యర్థుల అన్వేషణ ప్రారంభమైంది. ఆయా స్థానాల్లో గెలుపు అవకాశాలు వరించే అభ్యర్థుల సమాచారం సేకరిస్తున్నారు. సదరు అభ్యర్థుల రాజకీయ నేపథ్యం సంబంధిత స్థానాల్లో వారి పలుకుబడిపై ఆరా తీస్తున్నారు.అన్ని పార్టీలకు ఎంపిటీసి జడ్పీటీసీ అభ్యర్థుల ఎంపికను ఆచితూచి చేయనున్నారు.ఈ అభ్యర్థుల ఎంపికనే మండలాధ్యక్షులు ,జిల్లా పరిషత్తు ఛైర్మన్ కీలకం కావడం వలన పక్కాగా గెలిచే వారినే పరిశీలిస్తున్నారు. గెలుపు ఛాయలుంటునే టికేట్టును ఇవ్వాలని నాయకులు భావిస్తున్నారు. ఇప్పటికే ఎన్నికల బరిలో దిగే అభ్యర్థులు ప్రధాన పార్టీ నేతలను సంప్రదించగా మరో మారు అభ్యర్థిత్వం ఖరారు చేసేందుకు సన్నద్ధం మవుతున్నారు.గ్రామాల్లో ఒటర్ల మద్దతును కూడ కట్టుకునేందకు తమ ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. కుల సంఘాలను ,పెద్ద మనుషులను ఒప్పించేందుకు దారులను పరిశీలిస్తున్నారు.ఒటర్ల సంఖ్య ఎక్కువ వున్న కుటుంబాల మద్దతును కూడకట్టుకుంటున్నారు.ఆయా మండలాల మండలాధ్యక్షుల రిజర్వేషన్ల జాబితాల ఆధారంగా అభ్యర్థుల ఖరారు వేగవంతం చేస్తున్నట్లు సమాచారం .అధికార కాంగ్రెస్ ఎలాగైన మెజారిటీ మండలాలను కైవసం చేసుకునేలా ప్రణాళికలను సిద్దం చేస్తున్నారు.బిఆర్ ఎస్ ఈ ఎన్నికల్లో తమ సత్తా చాటాలని ప్రయత్నిస్తుంది కాంగ్రెస్ అసంతృప్తి పాలనను స్పష్టం చేయాలని ముందుకు వెళుతుంది. భారతీయ జనతా పార్టీ గ్రామాల్లో మంచి ఆచరణకు సంపాదించడంతో ఈ మారు ఎన్నికల్లో కమల వికాసం ఖాయమని ధీమాను వ్యక్తం చేస్తుంది. పార్టీతో పాటు ప్రజా ఆదరణగల అభ్యర్థుల అన్వేషణనే గెలుపుకు దోహదమవుతుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.



## ఉచిత కంటి పరీక్షా శిబిరానికి విశేష స్పందన





**జన్నారం, అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి) :** వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా జన్నారం మండల కేంద్రంలోని జ్యోతి గార్డెన్‌లో సోమవారం రోజున కరీంనగర్ శరత్ మాక్సవిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి దవాఖాన, కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో మండల సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పరీక్ష శిబిరానికి విజయ స్పందన లభించినట్లు నిర్వాహకులు తెలిపారు. వయోవృద్ధులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ కౌన్సిల్ సభ్యులు, సీనియర్ సిటిజన్ కార్పోరేషన్ సైన్ల మొండయ్య హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను రాష్ట్ర, జాతీయ స్థాయిలో సీనియర్ సిటిజెన్స్ సమస్యలపై గలమెత్తి హక్కుల సాధనకొరకు రాజిలేని పోరాటము చేస్తున్నామన్నారు. వృద్ధాప్యములో తల్లితండ్రులను వారి పిల్లలు పోషించాల్సిన భాధ్యత తీసుకోవాలని ఆకాంక్షించినారు. కార్యక్రమం లో సీనియర్ సిటిజెన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గోపి సత్యనారాయణ, కార్యదర్శి దుర్గం రాజలింగం, ఉపాధ్యక్షులు పిట్టా రాజారావు, రామకృష్ణ కోశాధికారి యాద పుల్లయ్య, కార్యవర్గ సభ్యులు తిరుపతి రెడ్డి, రాజలింగు, సహాయ కారదర్శి గాబ్రాయల్, పెన్షనర్స్ అసోసియేషన్ జన్నారం మండల అధ్యక్షులు అడ్డగూరి భూమన్న తదితరులు పాల్గొన్నారు.

## అటవీశాఖ ఆధ్వర్యంలో వన్యప్రాణి వారోత్సవాలు




**జన్నారం, అక్టోబర్ 6 (ప్రజాజ్యోతి) :** అటవీశాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజున వన్యప్రాణి వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. వన్యప్రాణి వారోత్సవాల సందర్భంగా జన్నారం ఎఫ్డివో రామ్మోహన్ ఆధ్వర్యంలో అటవీశాఖ అధికారులు, సిబ్బంది భారీ ర్యాలీ నిర్వహించారు. అడవులను రక్షిద్దాం వన్యప్రాణులను కాపాడుదాం, వన సంరక్షణ మన అందరి బాధ్యత , ప్రకృతి అందాలను ఆస్వాదించండి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి అంటూ ప్లకార్డ్స్ పట్టుకొని ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎఫ్డివో రామ్మోహన్ మాట్లాడుతూ అడవులను, వన్యప్రాణులను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో జన్నారం ఇన్చార్జి ఎఫ్ఆర్ఓ మమత, తాళ్లపేట, ఇంధనపెల్లి ఎఫ్ ఆర్వోలు సుష్మరావు, శ్రీధరా చారి అటవీశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బుల్లాయి సంబరాలు...





**వాంకిడి, అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి) :** వాంకిడి మండల కేంద్రలోని కేబి.నగర్‌లో నూతన "బుల్లాయ్"ను ప్రారంభించిన యువ నాయకుడు దుర్గం ప్రశాంత్ ఈ కార్యక్రమంలో దుర్గం ప్రశాంత్ మాట్లాడుతూ బుల్లాయ్ అనగా మట్టిని దేవతగా పూజించే సంప్రదాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సాగర్, అన్నారవ్ దీపక్, హరీష్, రాహుల్, ఆనంద్ రావ్, దొంగ్రి సుభాష్, స్థానికులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చెట్లను కొట్టారు ...తీయడం మరిచారు





**మంచిర్యాల, 6, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల పట్టణంలో విద్యుత్ అధికారులు వర్షాకాలంలో భారీగా వానలు పడుతున్నా దృష్ట్యా ప్రజలకు విద్యుత్ వల్ల ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తీసుకుంటున్న చర్యలు లేదా జాగర్తలు బాగానే ఉన్నాయి. అయితే కొన్ని చర్యలు ప్రజలకు, వాహన దారులు ఇబ్బందులను గురి చేస్తున్నాయి .రోడ్ల వెంబడి లాగే కాలనీలలో పర్యావరణం, పచ్చదనం కోసం మున్సిపల్ అధికారులు ఫారెస్ట్ డిపార్టుమెంటు సహకారం తో పలు చోట్ల పలు రకాల మొక్కలు నాటారు. అవి పెద్ద గా పెరిగి వాటి కొమ్మలు విద్యుత్ తీగలకు అంటుకునే వరకు పెరిగిన కారణంగా వాటిని విద్యుత్ అధికారులు తొలగించే కార్యక్రమాన్ని తీసుకున్నారు. తమ సిబ్బంది తో కొమ్మలతో పాటు కొన్ని చోట్ల చెట్లను కూడా నరికి అక్కడే కుప్పలు ఉంచారు . విషయం మంచిదే అయినా నరికిన కొమ్మలను, చెట్లను తెయడం మరిచారు. దాంతో ప్రజల, వాహన దారుల రాకపోకలను అవి ఇబ్బందిగా మారాయి. ఈ విషయంపై విద్యుత్ శాఖ లేదా మున్సిపల్ అధికారులు స్పందించి యుద్ధ ప్రతి పదికన త్వరగా వాటిని తొలగించాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

# బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**అడ్డాకుల అక్టోబర్ 06 ( ప్రజా జ్యోతి )** వివిధ కారణాలతో మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సోమవారం పరామర్శించారు. ముసాపేట మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గౌతమ్, నాగేష్, రాజు, గాజులపేట గ్రామానికి చెందిన యాదగిరి, భూత్పూర్ మండలం పాత ముల్గర గ్రామానికి చెందిన చంద్రకళ, పోతులమడుగు గ్రామానికి చెందిన ఈటె రంజిత్ కుమార్, మూసాపేట మండలం కొమ్మిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన వెంకట్ రాములు, కొత్తకోట మండలంహావడ్డెవాట గ్రామానికి చెందిన నరసమ్మ, మూసాపేట మండలంహో జానంపేట గ్రామానికి చెందిన కాశన్నలను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆ ఇంటిలో పాములు.. భయం గుప్పెట్లో ప్రజలు..



**దేవరకద్ర అక్టోబర్ 6 ప్రజా జ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో స్థానిక రైల్వే స్టేషన్లో ఉన్న బీసీ కాలనీలో మల్లికార్జున్ కు సంబంధించిన ఇంటిలో పాములు తిరుగుతున్నాయని దాని వలన ప్రజలు భయం గుప్పెట్లో ఉన్నారు. అతని ఇల్లు కూలిపోయి చాలా రోజులు అవుతుంది అందువలన పాములు విపరీతంగా ఉన్నాయని ఆ ప్రాంత ప్రజలు సోమవారము మున్సిపల్ అధికారులకు తెలిపారు. రాత్రి సమయంలో తమకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అందువలన అధికారులు స్పందించి వెంటనే పాములు బెడద లేకుండా ఉ ఒడేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# దేవాలయంలో భక్తులకు అన్నదానం



**దేవరకద్ర అక్టోబర్ 6 ప్రజా జ్యోతి** దేవరకద్ర మండల కేంద్రంలో స్థానిక ఈశ్వర వీరపయ్య స్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారము భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన నట్టలి నరసింహులు నట్టలి బీరమ్మ అతని కుమారుడు నరేష్ నవనీత పిల్లలు మనోజ్ఞ వేదాన్సి విక్రం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి వారము ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం వస్తున్నది అని ఆలయ అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నాగరాజు నాగభూషణం ఆలయ సిబ్బంది వారు పాలకమండలి సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలి

– నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి





**దేవరకద్ర అక్టోబర్ 6 ప్రజా జ్యోతి** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకుని వెళ్లి పూర్తిగా ప్రజలకు వివరించాలని నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి కార్యకర్తలను కోరారు. సోమవారము మండల కేంద్రంలో తన నివాస గృహం నందు మండల బిజెపి ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని ఆయన కార్యకర్తలను ఆయన కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాలు పోటీ చేసి విజయం సాధించే విధంగా పనిచేయాలని కార్యకర్తలకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కోయిల్ సాగర్ కు చెందిన అర్జున్ యాదయ్య, ప్రసాద్, నాగారం కు చెందిన అర్జున్ కేకన్నా బిఆర్ఎస్ పార్టీ నుండి బిజెపిలోకి చేరారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల అధ్యక్షుడు కృష్ణంరాజు, రాష్ట్ర నాయకులు యజ్ఞభూపాల్ రెడ్డి , ఓ బి సి కార్యవర్గ సభ్యులు దేవన్న సాగర్, జిల్లా కార్యదర్శి నారాయణరెడ్డి, మండల ఉపాధ్యక్షులు సత్యనారాయణ, కుమ్మరి శ్రీను, రాచాల రాజు, శ్రీను, శివ, శివ కుమార్ రెడ్డి,గుడిబండ అప్పి, మండల ముఖ్య నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వటవర్ల పల్లిలో నీటిఎద్దడి

– పట్టించుకోని పాలకులు.. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు
– త్రాగునీటి కోసం.. రాస్తారోకో చేసిన గ్రామస్తులు



**నాగర్ కర్నూల్ అక్టోబర్ 6( ప్రజా జ్యోతి ప్రతినిధి)** నాగర్ కర్నూల్ జిల్లా వటవర్లపల్లి గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు రాక నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న సంఘటన సోమవారం చోటు చేసుకుంది .రెండో రోజు కూడా శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారిపై ఖాళీ బిందెలతో వటవర్ల పల్లి గ్రామ మహిళలు నిరసన తెలుపుతూ రోడ్డుపై బైఠాయించి.. ధర్నా రాస్తారోకో చేస్తూ నిరసనలు తెలిపారు . ఇంత నీళ్ల ఎద్దడిని ఎదుర్కొంటున్న ఆర్డబ్ల్యూఎస్ అధికారులు డి ఈ హేమలత సంబంధిత ఏఈలు వారం రోజుల నుండి మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని పాలకులు అధికారుల వద్ద విన్నపించిన సమస్యలు పరిష్కారం కాకపోవడంతో. త్రాగడానికి గుక్కెడి నీళ్లు దొరకక గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని గ్రామస్తులు వాపోయారు. నీళ్ల ఎద్దడిని నివారించాలని ఖాళీ బిందెలతో నిన్న ఈరోజు రెండు రోజులు నిరసన తెలిపిన ఎవరు హామీ ఇవ్వడం లేదని గ్రామ మహిళలు ప్రజలు ఆరోపించారు. ఇంత ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆర్డబ్ల్యూఎస్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు మండిపడ్డారు. ఈ రాస్తారోకో ధర్నాతో శ్రీశైలం భక్తులకు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ రాస్తారోకో కార్యక్రమంలో గ్రామ మహిళలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్

# రాధాకృష్ణను పరామర్శించిన జర్నలిస్టులు



**నాగర్ కర్నూల్ (టౌన్) : అక్టోబర్ 06 ప్రజా జ్యోతి** కాంగ్రెస్ సీనియర్ దళిత నాయకుడు రాధాకృష్ణనుజర్నలిస్టులు పరామర్శించారు.ఇటీవల రాధాకృష్ణ గుండె ఆపరేషన్ చేయించుకోవడంతో సోమవారంనాగర్ కర్నూల్ పట్టణంలోని ఆయన నివాసంలో పరామర్శించి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో సీనియర్ జర్నలిస్ట్అబ్దుల్లా ఖాన్,జెమినీ సురేష్, సురేష్ రావు, రాజేష్ గౌడ్, ఖానాపురం, బాలస్వామి, మహమ్మద్ సాజీద్, శేఖర్, ప్రదీప్, వెంకటేష్, మహమ్మద్ సాదిక్, జంగిటిరాజేష్, రాష్ట్ర దళిత నాయకుడు జెట్టి ధర్మరాజు ఉన్నారు.

# రిజర్వేషన్లను వ్యతిరేకించే బీజేపీని ఓడించాలి

– సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశా నాయక్



**నాగర్ కర్నూల్ అక్టోబర్ 6 =ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఆర్డినెన్స్ తీసుకొస్తే రిజర్వేషన్లకు బిజెపి అడ్డుపడుతుందని, స్థానిక ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ దేశా నాయక్ పిలుపునిచ్చారు. నాగర్ కర్నూల్ జిల్లా కొండనాగుల గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ సమావేశము కామ్రేడ్ మహేందర్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశా నాయక్ మాట్లాడుతూ.. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని కార్మిక చట్టాలను కాలరాస్తుందని , బడా పెట్టుబడిదారులకు కార్పొరేట్ వ్యవస్థకు అనుకూలంగా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చిన బీసీ రిజర్వేషన్లను అమలు చేయకుండా అడ్డుకుంటుందని రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఉంటున్న బిజెపిని ఎక్కడికక్కడ స్థానిక ఎన్నికల్లో ప్రజలు ఓడించాలని అన్నారు. సిపిఎం పార్టీ అభ్యర్థులుగా ఈ మండలంలో మూడు ఎంపీటీసీ స్థానాలు మూడు సర్పంచ్ స్థానాల్లో పోటీ చేస్తున్నామని అక్కడ సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. నిరంతరం ఎర్రజెండా ప్రజా పోరాటాలు నిర్వహిస్తూ ప్రజల యొక్క సమస్యలను ఎప్పటికీ అప్పుడు ప్రభుత్వాలకు తెలియజేసే విధంగా ఉద్యమాలు నిర్వహిస్తున్న ఈ దేశంలో ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీలే అని కమ్యూనిస్టు పార్టీకి ఆదరణ ఇచ్చి గెలిపిస్తే ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి పరిష్కారం కోసం కృషి చేస్తారని వారు అన్నారు.బిజెపి పాలిత రాష్ట్రాల్లో ప్రజలు అష్ట కష్టాల పాలవుతున్నారని గుర్తు చేశారు. బిజెపి ప్రభుత్వం ప్రజా పాలన గాలికి వదిలేసి కార్పొరేట్ వ్యవస్థకు ఊడిగం చేస్తుందని అన్నారు. ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేసే కమ్యూనిస్టు పార్టీలకు ప్రజలు ఆదరించాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ బల్మూరు మండల కార్యదర్శి శంకర్ నాయక్, గ్రామ కార్యదర్శి భాస్కర్ బాలయ్య పరశురాములు గౌడ్ లక్ష్మయ్య గంగయ్య తదితరులు ఉన్నారు.

# రాజాపూర్ మండలంలో జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన

మండల కేంద్రంలో పిహెచ్‌సి, అంగన్ వాడి, చౌకధర దుకాణం,
జడ్‌పి ఉన్నత పాఠశాల, తహశీల్దార్ కార్యాలయంను తనిఖీ చేసిన కలెక్టర్







**మహబూబ్ నగర్ అక్టోబర్ 06 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** పి.హెచ్.సి డాక్టర్ లు,వైద్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ రాజాపూర్ మండలం లో విస్తృతంగా పర్యటించి పలు ప్రభుత్వ కార్యాలయాలను తనిఖీ చేశారు. మండల కేంద్రంలో పీ.హెచ్. సి, అంగన్వాడి కేంద్రం, చౌక ధర దుకాణం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తహశీల్దార్ కార్యాలయం ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. తొలుత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను తనిఖీ చేశారు. ఓ.పి. వివరాలు అడిగి అడిగి తెలుసుకున్నారు. పి.హెచ్.సి.లో రికార్డ్ లను పరిశీలించారు. వైద్య సిబ్బంది వివరాలు గురించి తెలుసుకున్నారు
ల్యాబ్ టెక్నీషియన్స్ లేరని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. మందుల స్టాక్ పరిశీలించారు. రోగులతో మాట్లాడి వైద్య సేవలు గురించి ఆరా తీశారు. వైద్య సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉ ంటూ వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. మండల కేంద్రం లో అంగన్వాడీ కేంద్రం–4ను తనిఖీ చేశారు. ఎంతమంది పిల్లలు, గర్భిణీలు బాలింతలు వస్తున్నారు అని ఆరా తీశారు. పిల్లలు బలహీనంగా ఉన్నారు పిల్లలకు బాలామృతం, గుడ్లు ఇస్తున్నారా పిల్లల కోసం వండిన అన్నం, పప్పు, గుడ్లు ను పరిశీలించారు. పప్పులో కొద్దిగా ఆకుకూర తక్కువ ఉంది అన్ని చెప్పారు. అంగన్వాడీ కేంద్రం లో గర్భిణీ లు, బాలింతలకు పౌష్టిక ఆహారం అందించాలని ఆదేశించారు. పర్యటనలో బాగంగా చౌక ధర దుకాణం లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ను పరిశీలించారు. అక్కడికి వచ్చిన జనాలతో మాట్లాడుతూ బియ్యం ఎలా ఉన్నాయి ? మంచిగానే ఉన్నాయి అని లబ్ధిదారులు కలెక్టర్ కు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ముందుగా పదవ తరగతి ఇంగ్లీష్ మీడియం విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు ఏంటి ఇంత తక్కువ మంది ఉన్నారు. మొత్తం విద్యార్థులు హాజరు గురించి తెలుసుకున్నారు. 10వ తరగతిలో విద్యార్థుల సంఖ్య, ఉత్తీర్ణత శాతం ఫలితాలు గురించి అడిగారు. ఈ సంవత్సరం కూడా మంచి ఫలితాలు సాగించాలని, నూరు షాట్ ఉత్తీర్ణత సాధించాలని, అన్నారు విద్యార్థులతో మాట్లాడుతూ అక్షయ పాత్ర ద్వారా వచ్చిన భోజనం ఎలా ఉంది? స్పెషల్ క్లాసెస్ జరుగుతున్నాయా? ఈరోజు ఏ క్లాస్ ఉంది ? అని విద్యార్థులను అడిగి సమాధానాలు రాబట్టారు అక్షయపాత్ర ద్వారా వచ్చిన భోజనం అంత బాగా లేదని అని స్పెషల్ క్లాస్ జరుగుతున్నాయని విద్యార్థులు కలెక్టర్ కు తెలిపారు. ఏ ఏ సబ్జెక్టుల లో ఇబ్బందిగా ఉంది అని అడిగారు. గణితశాస్త్రం, భౌతిక శాస్త్రం కొంత కఠినంగా ఉన్నాయని తెలిపారు. 10వ తరగతి తెలుగు మీడియం లో హిందీ పాఠ్యాంశాలు చదివించారు. తర్వాత తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహశీల్దార్ కార్యాలయంలో వివిధ పనుల నిమిత్తం ముఖ్యంగా ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలకు ఎక్కువ సంఖ్యలో ప్రజలు రావడం కలెక్టర్ గమనించారు. కుల,ఆదాయ ధృవీకరణ పత్రాల జారీ కి మీరు “మీ సేవ” ద్వారా దరఖాస్తు చేసుకుంటే జారీ చేయడం జరుగుతుందని, కార్యాలయం చుట్టు తిరగవలసిన అవసరం లేదని తెలిపారు. రిజిస్ట్రేషన్స్ గురించి తెలుసుకున్నారు భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను త్వరగా భూ సమస్యలను పరిష్కరించి పెండింగ్ లేకుండా చూడాలని సూచించారు. తహసీల్దార్ లాగిన్ లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆమె ఆదేశించారు. కలెక్టర్ వెంట మండల అధికారులు ఉన్నారు.

# బస్సులలో స్పెషల్ చార్జీల వడ్డన ఆపాలి

– బిఎస్పీ ఈసమెంబెర్ పృథ్వీరాజ్



**నాగర్ కర్నూల్ అక్టోబర్ 6( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బహుజన సమాజ్ పార్టీ(బిఎస్పీ) ఆధ్వర్యంలో సోమవారం నాగర్ కర్నూల్ బస్సు డిపో మేనేజర్ యాదయ్య కి బస్సు చార్జీల పెంపుపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బిఎస్పీ రాష్ట్ర మాజీ ఈసీ మెంబెర్ పృథ్వీరాజ్, జిల్లా ఇంచార్జ్ కళ్యాణ్ వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పండగల పూట ప్రజా రవాణా సంస్థ ద్వారా ప్రజలపై అదనపు చార్జీల భారం మోపడాన్ని తీవ్రంగా ఖండిస్తూందని అన్నారు. ఉదాహరణకు నాగర్ కర్నూల్ నుండి పెద్దముద్దునూర్ కు రెగ్యులర్ గా – 30/– రూపాయలు. ఇప్పుడు స్పెషల్ చార్జీ పేరుతో 50/రూపాయలు తీసుకుంటున్నారు. అనగా 20/– రూపాయలు అదనం. కల్వకుర్తి నుండి బాకారం రెగ్యులర్ గా 80/– రూపాయలు. ఇప్పుడు స్పెషల్ చార్జీ 110 అనగా 30/–రూపాయలు అదనం. దసరా, దీపావళి, సంక్రాంతి రాష్ట్రములో అతి పెద్ద పండగలు అనీ పండగల పేరుతో ప్రజా రవాణాను ప్రభుత్వం ఈ రకంగా దుర్వినియోగం చేయడం తగదన్నారు. ప్రజా రవాణా ప్రయివేట్ వాహనాల ద్వారా నిరంతరం జరుగుతున్న ఆర్టీసీనీ ఆదరిస్తున్న ప్రజలపై అదనపు చార్జీల వడ్డన తగదన్నారు. పండగలు అయిపోయి 2–3 రోజులు గడిచాక కూడా ఇంకా స్పెషల్ చార్జీలు వసూలు చేయడం ఏంటని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏం జరుగుతుందో అర్థం కానీ పరిస్థితి నెలకొని ఉందన్నారు. ఫీజు రీ ఎంబర్స్మెంట్ పెండింగ్, ఆరోగ్య శ్రీ బిల్లుల్లు పెండింగ్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కు ఇవ్వాల్సిన బిల్లులు పెండింగ్ ఇలా ప్రతిదీ పెండింగ్ పెడుతూ – పెండింగ్ గవర్నమెంట్ గా మారిందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రెగ్యులర్ బస్సులలో స్పెషల్ చార్జీల వడ్డన ఆపాలని డిమాండ్ చేశారు. ఇ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా కోశాధికారి దాస్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బోనాసి భాస్కర్, బిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, డివిజన్ అధ్యక్షులు రాంచందర్, నాయకులు మధు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ టి శ్రీనివాస్ రావు

– బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం



**గద్వాల అక్టోబర్ 06(ప్రజా జ్యోతి ప్రతినిధి):** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన12 అర్జీలను జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు పరిశీలించారు. ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు.ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.సోమవారం వచ్చిన ఫిర్యాదులలో భూ వివాదాలకు సంబంధించి–06,గొడవకు సంబంధించి–01, కొడుకులు పటించు కోవడంలేదని–01,ప్లాట్స్ కబ్జా కు సంబంధించి–02,డబ్బులు అప్పుగా తీసుకొని ఇవ్వడం లేదని–01,ఇతర అంశాలకు సంబంధించి–01,ఫిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు.

## అమరగిరి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంఈఓ




**కొల్లాపూర్ అక్టోబర్ 6 ప్రజా జ్యోతి.** మండల అధికారి ఎంఈఓ పి ఇమ్మానుయేలు యం. పి. పి. స్ అమరగిరి పాఠశాలను ఆకస్మికంగా విజిట్ చేయనైనది. అక్కడి విద్యార్థుల పార్ఫామేన్స్ పుస్తక పఠనం లెక్కలు, ఇంగ్లిష్ పాఠ్యంశాలపై విద్యార్థులను అడగడం వారి పార్ఫామేన్స్ పూర్ గా ఉండడం చూసి మెరుగు పడేలా విద్యార్థులపై తాగుశ్రద్ధ తీసుకోవాలని ఉ పాధ్యాయులకు సూచించారు. తక్కువ విద్యార్థుల పాఠశాలలకు హాజర వుతున్నారని. హాజరు రిజిస్టర్ పట్టికని చూశారు పాఠశాల సమయానికి ముందే ఉపాధ్యాయులు వచ్చి విద్యార్థుల వారి ఇండ్లకు వెళ్లి విద్యార్థి వచ్చేటట్లు తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వాలి విద్యార్థులు బడికి పంపండని చెప్పాలి. నోట్ బుక్స్ వ్రాయడం పై శ్రద్ధపెట్టి వ్రాయాలని విద్యార్థులకు నచ్చజెప్పి ప్రేమాభిమానాలతో భాగ్య స్వాములు కావాలని ఉపాధ్యాయులకు వివరించారు. మధ్యాహ్న భోజనం నాణ్యమైన భోజనం పెట్టాలని అధికారులకు సూచించారు,వార్ష కాలంకాబట్టి విద్యార్థులకు పరిసరాల ప్రాంతాలలో పరిశుభ్రతంగా నుంచే విధంగా తగు జాగ్రత్తలు తీసుకొనివివరించారు. కార్యక్రమంలో. సిఆర్పి మహమ్మద్ అలీ. ఉ పాధ్యాయులు చిన్నారులు తదితరులు. పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**– బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సంజీవ రెడ్డి**



**ఆత్మకూరు, అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సంజీవ రెడ్డి సూచించారు. సోమవారం ఆత్మకూరు మండలంలోని కటాక్షపూర్, హౌస్ బుజుర్గ్, తిరుమలగిరి, గూడెప్పాడ్, కొత్తగట్టు, మల్కపేట గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులతో సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి, కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, సమన్వయ కమిటీ సభ్యులు దుంపలు బుచ్చిరెడ్డి, కాంతాల కేశవరెడ్డి, బొళ్లబోయిన రవియాదవ్, సావురే రాజేశ్వరరావు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

**– బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మన్నూర్తి శ్రీకాంత్ యాదవ్**





**ఎల్కతుర్తి అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మన్నూర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హుస్నాబాద్ కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎల్కతుర్తి బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ, రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి, ఎన్నికలలో 12 స్థానాలలో 12 స్థానాలు గెలవాలని ఎట్టి పరిస్థితుల్లో జడ్పిటిసి స్థానాన్ని కైవసం చేసుకోవాలని దాన్ని తగ్గట్టుగా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ప్రతి గ్రామంలో కేంద్ర ప్రభుత్వం చేసే అభివృద్ధిని వివరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తూ ప్రతి ఇంటింటికి ప్రచారం చేయవలసిందిగా మండల నాయకులకు కార్యకర్తలకు సూచించడం జరిగినది. అందరికీ ఇచ్చారు అవకాశం ఇచ్చారు బీజేపీకి ఇవ్వండి అవకాశం అనే నినాదంతో ముందుకెళ్లాలని ప్రతి గ్రామంలో అభివృద్ధి జరిగిందంటే భారతీయ జనతా పార్టీతోనే జరిగిందని కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పథకాలను ప్రతి గడపగడపకు ప్రచారం చేయాలని ఈ సందర్భంగా కార్యకర్తలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల మాజీ అధ్యక్షులు కుడితాడి చిరంజీవి, సీనియర్ నాయకులు కంచర్ల శంకరయ్య, జనగాని కృష్ణయ్య, తాజా మాజీ సర్పంచులు శక్తి కేంద్రం ఇన్చార్జీలు బూతు అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి చేయూత



**పర్వతగిరి, అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండలం జమాల్ పురం గ్రామంలో బండి మల్లయ్య అనారోగ్యం కారణంగా ఇటీవల మృతి చెందగా జమాల్ పురం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జున్ను కానుకయ్య యాదవ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేసారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గోదారి రాజు, కారింగుల కిషన్, జిల్ల రాజబాబు, గోదారి సంపత్, భైరబోయిన శ్రీను, జిల్ల రాజు, లాదెల్ల హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలతో వందల ఎకరాల్లో పంట నష్టం

**– గోదావరి కమ్ముతో నీటమునిగిన పంట**

**– ఎకరానికి సుమారు డెబ్బయి వేల నష్టం**

**– కన్నీరు మున్నీరవుతున్న రైతన్న**



**పలిమెల అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలంలో కురిసిన వర్షాలతో రైతులు వందల ఎకరాల పంట నష్టపోయారు. తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురవడంతో మండలం లోని లెంకలగడ్డ, పంకెన గ్రామాలకు గోదావరి వరద కమ్ము తో వందల ఎకరాల్లో మిర్చి, పత్తి పంటను ఇప్పడి వరకు మూడు సార్లు గోదావరి కమ్ము తో నీట మునగడం తో పత్తి మొక్క చిగుర్లు ఎండిపోయి పూత, కాయ నెల రాలడంతో రోదిస్తూ రైతులు పనికిరాని చెట్లను పీకేస్తున్నారు. రైతులు కన్నీరు మున్నీరవుతూ ఇప్పటివరకు ఎకరాకు కవులు తో కలిపి డెబ్బై వేల వరకు ఖర్చు అయ్యిందని చేతికచ్చిన పంట నీట మునగడం తో నోటికాడికి వచ్చిన ముద్ద నెల మీద పడ్డట్టు అయిందని రైతులు వాపోతూన్నారు. సంబంధిత అధికారులు, ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## మొబైల్ అప్పగింత



**చిట్యాల(ప్రజాజ్యోతి) అక్టోబర్ 6 :** మండల కేంద్రానికి చెందిన చిలుక రాకేష్ తన మొబైల్ ఫోన్ పోగొట్టుకొని గత ఆరు నెలల క్రితం స్థానిక చిట్యాల పోలీస్ స్టేషన్లో దరఖాస్తు చేసాడు. ఎస్సై జి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు కానిస్టేబుల్ లాల్ సింగ్ సీఈఐఆర్ పోర్టల్ ద్వారా వరం గల్‌లో ఉందని గుర్తించి సోమవారం బాధిత చిలుక రాకేష్‌కు మొబైల్ అప్పజెప్పారు. తిరిగి మొబైల్ లో పొందిన రాజేష్ శ్రవణ్ కుమార్‌కి తిరిగి మొబైల్‌లో పొందిన రాజేష్ ఎస్సై శ్రవణ్ కుమార్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆగమవుతున్న అన్నదాతలు

- నేలకొరిగిన పలు రైతుల వరి పంట పొలాలు గోడున విలపించిన రైతులు
- ప్రభుత్వం తక్షణమే పంట నష్టపరిహారం అందించాలి
- టీఆర్ఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్








**ఎల్కతుర్తి అక్టోబర్ 6 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సూరారం దండేపల్లి బావుపేట్ పలు గ్రామంలో వాతావరణ పరిస్థితులు ఎడతెరిపిలేని వర్షాలు అన్నదాతను ఆగమాగం చేస్తున్నాయి భారీ వర్షానికి నేలకొరిగిన ఇరువురి రైతుల వరి పంట పొలాలు పూర్తిగా నేలకొరిగిందని విషయం తెలుసుకున్న సూరారం గ్రామానికి చెందిన తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ కరీంనగర్ జిల్లాల అధ్యక్షులు హింగే భాస్కర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు హాజరయ్యారు. ఆదివారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న వరి పొలాలను సందర్శించి రైతులను పరామర్శించారు హింగే భాస్కర్ మాట్లాడుతూ, సుమారుగా 1000 ఎకరాల పంట పొలాలు చేతికందే సమయానికి నేలమట్టం కావడం రైతులు ఒక్కసారిగా లబోదిబో అని పంట నష్టం వాటిలిందని గోడున విలపించారు వర్షం కారణంగా పంటలు తీవ్రంగా నష్టపోయాయని ఈ నష్టానికి రైతులకు ప్రభుత్వం ఒక్కో ఎకరానికి 50 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. రైతులు ఇప్పటికే అప్పుల భారంతో ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో బ్యాంకులు రైతులపై ఉన్న పాత రుణాలను రుణమాఫీ చేయాలని కొత్త రుణాలు తక్షణమే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ప్రభుత్వం రైతుల కోసం పంట బీమా పథకాన్ని ఏర్పాటు చేయాలని పంట బీమా ద్వారా అతివృష్టి అనావృష్టి వంటి సహజ విపత్తుల వల్ల సంభవించే నష్టాలను తగ్గించే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని రైతు రక్షణ సమితి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నష్టపోయిన రైతులు హింగే రవీందర్, ఎర్రబెల్లి లింగారావు, సాతూరి శ్రీపతిరావు, సాతూరి ప్రహల్లా రావు, పులింటి రాములు, హింగే రమేష్, ఎర్రబెల్లి రాజేశ్వరరావు, బిట్ల రాజు, గడల సమ్మయ్య, ఎండి రియాజ్, బచ్చు సంపత్ రావు, మేకల రాజ కొమురయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హన్మకొండ డిసిసి భవన్‌లో మీడియా సమావేశం

**బిఆర్ఎస్ కా డొఖా కార్డ్ విడుదల చేసిన ఎంపీ కావ్య ఎమ్మెల్యేలు నాయిని, ఎమ్మెల్యే నాగరాజు**





**హన్మకొండ 06 అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** హన్మకొండ డిసిసి భవన్ నందు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మీడియా సమావేశంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ కలిసి బి ఆర్ ఎస్ కా డొఖా కార్డ్ ను విడుదల చేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ..దళితుడ్ని సీఎం చేస్తానన్న కాపలాకుక్క ఫామ్ హౌస్‌లో పడుకుంది.

టిల్లుగాడేమో మా నాన్న నదులకు నడక నేర్పిండని చెబుతున్నాడు. ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పి విద్యా ర్థులను మోసం చేసిన కుటుంబం కల్వకుంట్ల కుటుంబం. నిరుద్యోగులం దరికీ నిరుద్యోగ భృతి ఇస్తానని హామీ ఇచ్చి హామీని నెరవేర్చుకోలేదు కానీ ఇప్పుడు నీతులు మాట్లాడుతున్నారు. మమ్మల్ని చార్ సౌ బీస్ అంటుండు.వాళ్ల ఇంటిలోనే డెకాయిట్లు ఉన్నారు. లిక్కర్ స్కాంతో అడ్డంగా దొరికిన దొంగలు కల్వకుంట్ల దొంగలు.టిల్లుగాడు ఆస్ట్రేలియాలో వెయ్యి ఎకరాలు కొన్నాడని సమాచారం త్వరలోనే చిట్టా అంతా బయటికి తీస్తాం. అందుకే మేము కూడా నేడు బీఆర్ఎస్ కా ధోఖా బాజ్ కార్డు విడుదల చేశాము. దీన్ని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సోషల్ మీడియా వేదికగా విస్తృత ప్రచారం చేయాలి విజ్ఞప్తి చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ పార్టీల వాళ్లకు బుద్ధి చెప్పాలి. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, డివిజన్ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ఎంహౌస్ ఆఫ్ ఎన్ ఫ్యాషన్ డిజైనర్ షాప్ ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు







**హన్మకొండ 06 అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు నకరగంటి మోహన్ కుమార్తె హన్మకొండ ఎస్ బి హెచ్ కాలనీ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఎం.హౌస్ ఆఫ్ ఎం ఫ్యాషన్ డిజైనర్ షాప్ ను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా యాజమాన్యం ను ఎమ్మెల్యే నాగరాజు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. అనంతరం షాప్ యాజమాన్యం తమ తరఫున ఎమ్మెల్యే నాగరాజు ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రావు నర్సింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట్ట మహేందర్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు ఇల్లందుల ఎలీషా, సీనియర్ నాయకులు రాయపురం సాంబయ్య, మహేందర్ గౌడ్, పోలేపల్లి శంకర్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తో పాటు వారి కుటుంబ సభ్యులు ఫ్యాషన్ డిజైనర్స్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమం





**దామెర, అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి) :** దామెర మండలం లాదెళ్ల గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ పునఃప్రతిష్ఠా కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు , రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి – శ్రీమతి పెసరు సుధేష్ణ దంపతులు పాల్గొని హోమం నిర్వహించి, విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా విజయ చందర్ రెడ్డి మాట్లాడుతూ.. "మన భారతీయ సాంప్రదాయంలో దేవాలయాలు ఆధ్యాత్మిక శాంతి, సామాజిక ఏకతకు ప్రతీకలు అన్నారు. ఇలాంటి పునఃప్రతిష్ఠా కార్యక్రమాలు యువతలో ధార్మిక చైతన్యాన్ని, సేవా భావాన్ని పెంపొందిస్తాయి. భక్తి, సేవ, సమాజాభివృద్ధి ఒకే దారిలో సాగాలి. ఈ ఆంజనేయ స్వామి ఆలయం గ్రామ ప్రజలకు స్ఫూర్తి కేంద్రంగా నిలవాలని ఆకాంక్షిస్తున్నాను" అన్నారు. "లాదెళ్ల గ్రామ ప్రజల పట్ల నాకు ఎంతో అనుబంధం ఉంది. నా వంతు సహాయం ఎప్పుడైనా అవసరమైతే గ్రామ అభివృద్ధి, ప్రజల సేవ కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను" అని తెలిపారు. ఈ సందర్భంగా ఇండ్ల రాజు ఆధ్వర్యంలో మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిట్టల రమేష్ – స్వాతి దంపతులు, ఇండ్ల రాజు దంపతులు, గొడిశాల సంబరాజు దంపతులు, ఇండ్ల శివ – అనూష దంపతులు, డెంగు నవీన్, పిడుగు అనిల్,బత్తుల రవి,బత్తుల నాగేందర్, బత్తుల సుమంత్, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆంజనేయ స్వామి ఆశీర్వాదాలను పొందారు.

## రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది బిఆర్ఎస్ ప్రభుత్వమే

**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి**



**శాయంపేట అక్టోబర్ 6 ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి బాకీ కార్డుల పేరుతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్త నాటకానికి తెరలేపారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి విమర్శించారు. భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి బాకీ కార్డులు పంపిణీ చేసిన నేపథ్యంలో సోమవారం మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహం నుండి పిఎసిఎస్ భవన నిర్మాణం కోసం గతంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి భూమి పూజ చేసిన శిలాఫలకం వరకు పాదయాత్ర చేసి అట్టి శిలాఫలకం వద్ద పిండ ప్రధానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ ఏ పార్టీ అయినా ఎన్నికల ముందు ఇచ్చే హామీలు అధికారంలోకి వచ్చాక అమలు చేయాలని ఉద్దేశంతోటే ఇస్తారన్నారు. మిగులు రాష్ట్రంలో పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ అవినీతికి పాల్పడి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతూ ఒక్కొక్కటిగా హామీలు అమలు చేస్తున్న క్రమంలో పాలనలో కనీసం రెండేళ్లు పూర్తికాకుండానే తమ ఉనికి కోసం బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. 22 నెలల కాలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రైతులకు రుణమాఫీ, సన్నాలకు బోనస్, 200 యూనిట్ల ఉచిత కరెంటు, ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత గ్యాస్ కనెక్షన్, సుమారు 60 వేల ఉద్యోగ కల్పన, రేషన్ కార్డుల పంపిణీ హామీలు అమలు అవుతున్నాయని, మేనిఫెస్టోలో లేని రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ పథకం సైతం అమలు జరుతుందని, ఈ పథకాలు బీఆర్ఎస్ నాయకులకు కూడా అమలయ్యాయని అన్నారు.

**బీఆర్ఎస్ పార్టీ బాకీలు :** పదేళ్లు అధికారంలో ఉండి ఇంటికొక ఉద్యోగం, దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడు ఎకరాల భూమి, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్ రూమ్ లు, కేజీ టు పీజీ విద్య, పోడు భూముల పట్టాలు, అమరుల కుటుంబాలకు ఉద్యోగం, ముస్లిం లకు రిజర్వేషన్లు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో హామీలు ఇచ్చారు. అవన్నీ అమలు చేశారో చెప్పాలని నిలదీశారు.మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకరమణరెడ్డి శాయంపేట మండలానికి ఎంతో బాకి పడ్డారు అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతో గెలిచి, వారి సతీమణికి పదవితెచ్చుకున్నారే తప్ప అభివృద్ధి చేసిన పాపాన పోలేదు. పిఎసిఎస్ భవనానికి శిలాఫలకం వేసి నిధులున్నా కట్టించలేని అసమర్థులు శాయంపేట పిఎసిఎస్‌లో మాజీ పాలకవర్గ సభ్యులు అయిన గండ్ర వెంకట రమణారెడ్డి అనుచరులు 15 లక్షల రూపాయల అవినీతికి పాల్పడి సొసైటీకి బాకీ పడితే అవి రికవరీ చేయించలేని అసమర్థ నాయకులు అట్టి రూపాయలను వెంటనే రికవరీ చేయించి కాంగ్రెస్ ప్రభుత్వం పై మాట్లాడాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు.

మండల కేంద్రంలో రోడ్డు విస్తరణలో ఇళ్లను కోల్పోయిన వారికి 15 రోజుల్లో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల ప్రొసీడింగ్స్ తెచ్చి, కట్టిస్తా అన్నారు. కట్టించారా డ్రైనేజీలు లేని రోడ్డు వేసి స్థానికులను ఇబ్బందులు పెట్టడం వాస్తవం కాదా, సుమారు 200 డబుల్ బెడ్రూమ్ లకు శిలాఫలకాలు వేశారు కట్టించారా జిపి భవనాలకు శిలాఫలకాలు వేశారు కట్టించారా మండల ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలిచే అంబులెన్స్ కావాలని అడిగితే డీజిల్ ఎవరు పొయ్యాలి,ఎవరు నడపాలి, అని అవహేళనగా మాట్లాడింది మీరు కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ హామీలపై ప్రశ్నిస్తున్న మాజీ ఎమ్మెల్యే వీటికి సమాధానం చెప్పాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

**– డాక్టర్ కె నర్సింగరావు**




**ఆత్మకూరు, అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి):** సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని డాక్టర్ కె నర్సింగరావు సూచించారు. సోమవారం ఆత్మకూరు మండలంలోని హౌస్ బుజుర్గ్ గ్రామంలోని డాంబర్ ప్లాంట్ నందు మండల వైద్యాధికారి డాక్టర్ స్పందన సూచనల మేరకు మెడికల్ క్యాంపు నిర్వహించారు. క్యాంపు నందు 60 మందిని పరీక్షించి మందులు పంపిణీ చేయడం జరిగింది. బీపీతో నలుగురు, షుగర్ తో ఇద్దరు, ఫీవర్ తో ఒకరు, స్కిన్ డిసీస్ తో 15 మందిని పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నర్సింగారావు మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. క్యాంపు నందు డాక్టర్ కె నర్సింగరావు పిడిఎమ్ఓ, ఏఎన్ఎంలు సజీనా, ఆశ హేమలత, ప్లాంట్ ప్రాజెక్టు మేనేజర్ వై. నాంచారయ్య, దుర్గ ప్రసాద్, సిహెచ్ఓ జునేది, హెచ్.ఎస్ సంపత్, ఆశాలు పాల్గొన్నారు.

## ఎన్నికలలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకం

**– ములుగు జిల్లా కలెక్టర్ దివాకర**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర,అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)సంపత్ రావుతో కలసి ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల నిర్వహణ కొరకు రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రిటర్నింగ్ అధికారులు ఎలాంటి నిర్లక్ష్యం జరగకుండా కార్య దీక్షతో విధులు నిర్వర్తించాలని తెలిపారు.ప్రతి విషయంలో అత్యంత జాగ్రత్త పాటించాలన్నారు.ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులు నిర్వర్తించాల్సిన విధులు బాధ్యతలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి రిటర్నింగ్ అధికారులు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ప్రతి మండలంలో మూడు లేదా నాలుగు ఎంపీటీసీలకు ఒక రిటర్నింగ్ అధికారిని, ప్రతి జడ్పిటిసికి ఒక రిటర్నింగ్ అధికారిని నియమించామని తెలిపారు.రాష్ట్రఎన్నికల సంఘం సూచించిన మార్గ దర్శకత్వాలు రిటర్నింగ్ అధికారులు హ్యాండ్ బుక్ లో సవివరంగా ఉన్నాయని, వాటిని క్షుణ్ణంగా అవగాహన చేసుకొని దానికనుగుణంగా విధులు నిర్వర్తించాలని అన్నారు.రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నిర్వహణ నియమావళి ప్రకారం ఎన్నికల నోటీసు ఇవ్వాలని, నామినేషన్ల పేపర్ల స్వీకరణ,రిటర్నింగ్ అధికారి కార్యాలయం నోటీసు బోర్డుపై స్వీకరించిన అభ్యర్థుల నామినేషన్ పత్రాల జాబితా, స్వీయ ప్రకటన ప్రతులను ప్రచురించాలని,నామినేషన్ పత్రాల పరిశీలన, ఏదేని నామినేషన్ పత్రాన్ని తిరస్కరించినచో దానికి గల కారణం తెలపాలని, నామినేషన్ పత్రాల జాబితా ప్రచురించాలని,అభ్యర్థుల ఉపసంహరణ నోటీసు స్వీకరించాలని,పోటీ చేయు జాబితా గుర్తులు కేటాయింపు పోస్టల్ బ్యాలెట్ పేపర్ పోలింగ్ కేంద్రాలు ఉపయోగించే బ్యాలెట్ పేపర్ ముద్రణ, ప్రతిరోజు పర్యవేక్షించాలని,ఎన్నికల నోటిఫికేషన్ వెలుబడినప్పటి నుండి ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని అన్నారు. ఏరోజుకారోజు టీ పోల్ సాఫ్ట్వేర్‌లో ఆర్ఓలు నివేదికలను ఎలక్షన్ ప్రాసెస్ మాడల్‌ను ఉంచాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు,మాస్టర్ ట్రైనర్లు, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ



**చిట్యాల(ప్రజాజ్యోతి) అక్టోబర్ 6 :** ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన పలు కుటుంబాలను సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి పరామర్శించారు. మండలంలోని లక్ష్మీపురం తండా గ్రామానికి చెందిన నగవత్ గణేష్, చల్లగరిగ గ్రామానికి చెందిన జాలిగాపు పోచమ్మ ల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందించి భరోసాను కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవకాశం ఇస్తే ప్రజలకు సేవ చేస్తా

### తుంగతుర్తి మండల జడ్పీటిసి టికెట్ బరిలో గుగులోతు రవి నాయక్

తుంగతుర్తి, అక్టోబర్ 6,(ప్రజా జ్యోతి):



త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు తుంగతుర్తి మండలం ఎస్టి జనరల్ కావడంతో జెడ్పిటిసి బరిలో మండల పరిధిలోని రామన్నగూడెం తండాకు చెందిన గుగులోతు రవి నాయక్ ఉండనున్నట్లు సోమవారం ఆయన ఒక పట్టణంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత 22 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా ఉంటూ 2004- 05సంవత్సరంలో ఉమ్మడి వెంపటి గ్రామపంచాయతీ నుండి వార్డు సభ్యునిగా గెలిచి ప్రజలకు సేవ చేసినట్లు తెలిపారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జెడ్పిటిసి ఎస్టీ కావడంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అవకాశం ఇస్తే ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో ఈ ప్రాంతంలో వివిధ పాఠశాలలో ప్రైవేటు ఉపాధ్యాయునిగా పనిచేస్తూ ఎంతోమంది పేద విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. ఒక ఉపాధ్యాయునిగా పనిచేసిన నాకు ప్రతి గ్రామంలో ఉన్న పరిచయాలతో యువత మద్దతు తెలుపుతున్నట్లు తెలిపారు.

## స్థానిక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్ కు తిరుగులేదు

మునగాల, అక్టోబర్ 06(ప్రజాజ్యోతి):

ప్రభుత్వం అసమర్థతే మాకు బలం అని బి.ఆర్.ఎస్. గ్రామ శాఖ అధ్యక్షుడు బొమ్మ చిన్న వెంకన్న అన్నారు. నరసింహాపురం గ్రామంలో




రాబోయే ఎన్నికల్లో బి.ఆర్.ఎస్. విజయం ఖాయమని, తమ పార్టీకి ప్రజల మద్దతు స్పష్టంగా ఉందని బి.ఆర్.ఎస్. గ్రామ శాఖ అధ్యక్షుడు ధీమా వ్యక్తం చేశారు. స్థానికంగా ఈ రోజు కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత అధికార ప్రభుత్వం యొక్క అసమర్థ పాలన తమకు అతిపెద్ద కలిసి వచ్చే అవకాశంగా మారుతుందని అన్నారు. "ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైంది. సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావడం లేదు, పెండింగ్ బిల్లులు నిధులు విడుదల కాలేదు, స్థానిక అభివృద్ధి కుంటుపడింది దీని కారణంగా ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఈ అసంతృప్తే రాబోయే ఎన్నికల్లో బి.ఆర్.ఎస్.కు బ్రహ్మాస్త్రం కానుంది."అని తెలిపారు ఈ కార్యక్రమం లో బీ ఆర్ ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోదాడలో ఘనంగా వడ్డెర ఓబన్న వర్ధంతి

### ఓబన్న పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయం

కోదాడ టౌన్,అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి):

స్వాతంత్ర్య పోరాట యోధుడు వడ్డెర ఓబన్న వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం కోదాడ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



పట్టణంలో బస్టాండ్ వద్ద గల ప్రధాన రహదారిపై ఉన్న ఆయన విగ్రహానికి అన్ని పార్టీల నాయకులు, వడ్డెర సంఘం నాయకులు కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బలహీన వర్గాల్లో పుట్టినప్పటికీ దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ వారిపై అలుపెరగకుండా పోరాడిన స్వాతంత్ర సమరయోధుడు ఓబన్న ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. త్వరలో జరగబోయే అన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో వడ్డెర కులస్తులకు రాజకీయ పార్టీలు టికెట్లు కేటాయించి మద్దతు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వంటిపులి వెంకటేష్, బత్తుల ఉపేందర్, చింతల నాగేశ్వర రావు, చింతల లింగయ్య, వంటిపులి శ్రీనివాస్, ఓర్సు దుర్గా రావు, ఉప్పతల కోటేశ్వర రావు, బండ్ల దాసు, ఉప్పతల శ్రీనివాస్, వేముల రాము, చల్లా వెంకన్న, బత్తుల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చీటింగ్ కేసులో 14 రోజుల జ్యుడిసియల్ రిమాండ్

నాగార్జునసాగర్, అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి):

కోర్టు వాయిదాకి హాజరుకాకుండా తప్పించుకొని తిరుగుతున్న నాగేశ్వరరావుకు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించినట్లు పట్టణ



ఎస్ఐ ముత్తయ్య తెలిపారు, సోమవారం స్థానిక ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం క్రైమ్ నెంబర్ 9/2022 లో చీటింగ్ కేసులో కోర్టు వాయిదాలకు హాజరు కాకుండా రెంటల గ్రామం సత్తెనపల్లి,కి చెందిన తీర్దాల నాగేశ్వర రావు, తండ్రి అంజయ్య,తప్పించుకోని తిరుగుతుండడంతో సోమవారం పోలీస్ సిబ్బందితో కలిసి నాగేశ్వరరావు ను నిడమనూరు కోర్టు లో హాజరు పరచగా న్యాయమూర్తి స్వప్న ముద్దాయికి 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించారని తెలిపారు,కోర్టు పరిధిలో ఉన్న ముద్దాయిలు తమ వాయిదాలకు తప్పకుండా హాజరుకావాలి, కోర్టుకు హాజరుకాకుండా తప్పించుకొని తిరిగితే ముద్దాయి లకు రిమాండ్ విధించే అవకాశం ఉందని ఆయన తెలిపారు.పోలీస్ సిబ్బంది శేఖర్,సురేష్ ఉన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అక్రమాలకు పాల్పడ్డ 8 మంది నిందితుల అరెస్ట్

### 34,58,400 రూపాయల విలువగల 51 చెక్కులు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 06(ప్రజాజ్యోతి):

సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు టెక్నికల్ అసిస్టెంట్ గా పని చేసే పెండెం వెంకటేష్ మరియు ఎమ్మెల్యే ప్రైవేట్ పి ఏ లుగా పనిచేసిన ఓంకార్ల వద్దనే బాధితులకు అందాల్సిన ముఖ్యమంత్రి సహాయ నిధి సంబంధించిన చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ చెక్కులు కలిగి పెండెం వెంకటేష్ ఓంకార్లు వాటిని పర్యవేక్షించేవారు.ఆ చెక్కులపై మంజూరు అయిన డబ్బులు మొత్తాన్ని అక్రమంగా కాజేయాలని దురుద్దేశంతో కొన్ని వివిధ పేర్లతో ఉన్న సీఎం రిలీఫ్ ఫండ్ లను అదే పేర్లతో ఉన్న వేరే వ్యక్తులను చూసుకొని వారి అకౌంట్లో డబ్బులు జమ చేయించి తీసుకోవాలని పథకం పన్నీ అట్టి పథకంలో 7 చెక్కులను బెల్లంకొండ వెంకటేశ్వర్లు సహాయంతో అదే పేర్లతో ఉన్న వారిని చూసుకొని అకౌంట్లో చెక్కులు జమ చేయించి డబ్బులను లబ్ధిదారులకు చెందకుండా నకిలీ పత్రాలతో డబ్బులు డ్రా చేయడం జరిగింది.వచ్చిన డబ్బులతో నకిలీ వ్యక్తులకి కొంత కమిషన్ ఇచ్చి మిగతా మిగిలిన డబ్బు మొత్తాన్ని వాటాలుగా పంచుకున్నారు.నిందితుల వద్ద నుండి 7,30,000 రూపాయలను 6 మొబైల్ ఫోన్లు 6 అకౌంట్ పాస్బుక్కులను స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.హుజూర్నగర్ మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్న క్యాంప్ కార్యాలయం నందు పనిచేసే ప్రైవేట్ వ్యక్తులు వారి స్వలాభం కోసం




వ్యక్తుల పేర్లు మార్చి హుజూర్నగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కి తెలియకుండా అక్రమంగా వేరే వ్యక్తుల పేర్ల మీద చెక్కులు డ్రా చేసి ఈ నేరానికి పాల్పడ్డారని ఒప్పుకున్నారు.నిందితులు 1)పెండే వెంకటేశ్వర్లు,2)బెల్లంకొండ వెంకటేశ్వర్లు,3)పులింది ఓంకార్,4)మాదాసు వెంకటేశ్వర్లు,5)మట్టపల్లి సైదులు,6)గొట్టేముక్కుల వెంకటేశ్వర్లు,7)బెల్లంకొండ సైదులు,8)బెల్లంకొండ పద్మ.ఈ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల కేసును చేదించిన సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్,కోదాడ రూరల్ సి ఐ కె.ప్రతాప్ లింగం,మేళ్లచెరువు ఎస్ ఐ పి.పరమేష్,హెడ్ కానిస్టేబుళ్లు జూకూరి నాగేశ్వరరావు,లింగరాజు, కానిస్టేబుళ్లు మాదాసు రామారావు,దిలీప్ కుమార్,బాలాజీ రామకృష్ణ చారి,నరసింహ రావు లకు ఎస్పీ రివార్డ్ అందించారు.

## నాగార్జునసాగర్ బీసీ డిగ్రీ కళాశాల తరలింపు తాత్కాలికమే

### నూతన భవనం నిర్మించేంతవరకే కళాశాల తరలింపు

నాగార్జునసాగర్ అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి)

నాగార్జునసాగర్ లోని బీసీ గురుకుల విద్యాలయంలో నిర్వహిస్తున్న డిగ్రీ కళాశాలను తాత్కాలికంగా నిడమనూరు కి తరలించడం చేస్తున్నామని సాగర్ బీసీ గురుకుల పాఠశాల,కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు.ఆయన సోమవారం పాఠశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీ గురుకులంలో ప్రారంభంలో కేవలం 1000 మంది విద్యార్థులకు మాత్రమే సరిపడి విధంగా పాఠశాలలో భవన నిర్మాణం చేయడం జరిగిందని అన్నారు,ప్రస్తుతం ఇందులో ఇంటర్,డిగ్రీ,పాఠశాలకు చెందిన మొత్తం 1400 మంది విద్యార్థులు ఉండడం తో సౌకర్యం విషయంలో కొన్ని సమస్యలు తలెత్తే అవకాశం ఉంది,అదేవిధంగా డిగ్రీ విద్యార్థులకు అవసరమైన ప్రయోగశాల, గ్రంథాలయము,ఇతర సౌకర్యాలు లేకపోవడం ముఖ్యంగా డిగ్రీ విద్యార్థుల యొక్క ఆలోచన విధానాల వేరుగా ఉండడంతో ఇంటర్,పాఠశాల విద్యార్థులపై ప్రభావం చూపకుండా ఉండాలని పాఠశాల కళాశాల విద్యార్థుల తల్లిదండ్రుల కోరిక మేరకు వేరే చోటికి




తరలించడానికి ప్రయత్నం జరిగింది.ఈ కళాశాలను తాత్కాలికంగా నిడమనూరుకి తరలించడం జరుగుతుందన్నారు.ఇటీవల పైలాన్ కాలనీలోని ఉపాధ్యాయ శిక్షణ కళాశాల భవనాన్ని పరిశీలించడం జరిగింది. కానీ అది శిథిలావస్థకు చేరడంతో అక్కడ విద్యార్థులకు సురక్షితం కాదని అక్కడ నూతన భవన నిర్మాణం జరిగే వరకు డిగ్రీ కళాశాలను మన నాగార్జున సాగర్ నియోజకవర్గంలోని నిర్మల వరకు తరలించడం జరుగుతుందని తెలిపారు సాగర్ లోనే నూతన భవన నిర్మాణం అనంతరం ఈ కళాశాల సాగర్ లోనే యధావిధిగా కొనసాగుతుందని వారు పేర్కొన్నారు కళాశాల తరలింపు విషయంపై పై వస్తున్న రకరకాల అసత్యపు ప్రచారాలను ఎవరు నమ్మవద్దని ప్రిన్సిపల్ కోరారు.

## నడిగూడెం మండల ఏవోగా గోలీ మల్సూర్

నడిగూడెం, అక్టోబర్ 06, ప్రజాజ్యోతి:



నడిగూడెం మండల వ్యవసాయ అధికారిగా గోలి మల్సూర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నల్లగొండలో ఏఈఓ గా పని చేస్తున్న మల్సూర్ పదోన్నతి పొంది నడిగూడెం ఏవోగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా సిబ్బంది నూతన ఏవోను అభినందించారు. అభినందించిన వారిలో ఏఈవోలు పిచ్చయ్య ఉప్పయ్య, రేణుక పాల్గొన్నారు.

## అనగనగా ఒక రాజు ఒక రాణి చిత్రం షూటింగ్ ప్రారంభం

కోదాడ టౌన్,అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి):

ప్రముఖ లఘు చిత్ర దర్శక నిర్మాత తిరుప్ ఏర్పుల దర్శకత్వంలో నిర్మిస్తున్న అనగనగా ఒక రాజు ఒక రాణి లఘు చిత్రం ను తెర సంస్కృతిక కళామండలి వ్యవస్థాపక అధ్యక్షుడు వేముల వెంకటేశ్వర్లు,





ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అధ్యక్షులు పంది తిరపయ్య, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు చింతాబాబు, కాంగ్రెస్ నాయకులు గంధ పాండుల చేతుల మీదగా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడకు చెందిన డైరెక్టర్ తిరుప్ ఏర్పుల ఎన్నో సందేశాత్మకమైన చిత్రాలను నిర్మించి ప్రేక్షకుల ఆదరాభిమానాలు పొందుతున్నారని అంతేకాకుండా కోదాడ నుండి అనేకమంది కళాకారులను తయారు చేశారని వారిని ప్రత్యేకంగా అభినందించారు. అనగనగా ఒక రాజు ఒక రాణి లఘు చిత్రం ప్రేక్షకుల నుంచి మంచి విజయాన్ని అందుకోవాలని ఆకాంక్షించారు. అంతకుముందు కోదాడ పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో చిత్ర బృందం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నటీనటులు చిత్ర బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి

గుండాల అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి):



గుండాల మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం వాసవి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ఎండి ఖలీల్ మాట్లాడుతూ ఎంపిటిసి జడ్పిటిసి సర్పంచ్లు ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ నుండి సభ్యులను ఖరారు చేయుటకు సమావేశం ఏర్పాటు చేసుకున్నమని అన్నారు మండలంలో తాజా మాజీ సర్పంచులు ఎంపీటీసీలు ముఖ్య పార్టీ నాయకుల సలహాలు సూచనలు తీసుకొని గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు ఆయా గ్రామ శాఖలు ముఖ్య నాయకుల సూచనలు మేరకు జడ్పిటిసి ఎంపిటిసి సర్పంచుల పోటీ చేసే అభ్యర్థుల అభిప్రాయము సేకరించారు జడ్పిటిసి బీసీ జనరల్ కావడంతో బీఆర్ఎస్ పార్టీలో తీవ్ర పోటీ నెలకొన్నది బీఆర్ఎస్ పార్టీలో జెడ్పిటిసి టికెట్ కోసం పోటీ పడుతున్న అభ్యర్థులు బబ్బూరి సుధాకర్ గౌడ్ మూగల శ్రీనివాస్ బడక మల్లయ్య ఎండి ఖలీల్ పురుగుల మల్లేష్ పంజాల వెంకటేశ్వర్లు బొంగు శ్రీశైలం ఆశావాహులుగా ఉన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసిలు గడ్డమీది పాండరీ మందాడి రామకృష్ణారెడ్డి గిరికత్తుల శ్రీనివాస్ గౌడ్ మద్దుల బాలరెడ్డి తాండ్ర శోభన్ బాబు పొన్నగాని మహేష్ తుమ్మ చిన్నపరెడ్డి మచ్చ చెన్నారెడ్డి వినోద్ పెండ్యాల తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు

## డీఎస్పీగా ఎంపికైన వ్యవసాయ అధికారిని వర్షిత

### ప్రస్తుతం సంస్థాన్ నారాయణపురం మండల ఏవోగా విధులు

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్. 06, (ప్రజాజ్యోతి) :

పట్టుదలతో కష్టపడితే సాధించలేనిది



లేదంటూ నిరూపించింది యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం వ్యవసాయ అధికారిని వర్షిత. ఒకవైపు వ్యవసాయ అధికారినిగా ఉద్యోగం చేస్తూ మరోవైపు గ్రూప్ వన్ పరీక్షలు రాసింది కొత్తకాపు వర్షిత. ఆ పరీక్షల్లో పోలీస్ డీఎస్పీగా ఉద్యోగం సాధించి ఔరా అనిపించింది. వికారాబాద్ జిల్లా తారూరు మండలం నాగారం గ్రామానికి చెందిన కొత్తకాపు వర్షిత గత సంవత్సరం వ్యవసాయ అధికారినిగా ఉద్యోగం సాధించింది. ఉద్యోగం చేస్తూనే గత సంవత్సరం ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ వన్ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి డిఎస్పీగా ఎంపికై ప్రభుత్వం నుంచి అపాయింట్మెంట్ లెటర్ ను అందుకున్నది. బీఎస్సీ అగ్రికల్చర్ ఆంధ్రప్రదేశ్ లోని ఎన్జీరంగా యూనివర్సిటీలో చదువుకున్నది. ఎమ్మెస్సీ అగ్రికల్చర్ రాజేంద్రనగర్లోని అగ్రికల్చర్ యూనివర్సిటీలో పూర్తి చేసింది. అప్పటినుంచి గ్రూప్ 1 గ్రూప్ 2 పరీక్షలకు ప్రిపేర్ అవుతూ వస్తున్నది. ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్ 1 గ్రూప్ 2 పరీక్షలలో రాసిన వెంటనే గత సంవత్సరం వ్యవసాయ అధికారిని ఉద్యోగాన్ని సాధించి సంస్థాన్ నారాయణపురం మండలం లో పనిచేస్తున్నది. ఈ సంవత్సరం ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్ వన్



ఫలితాలలో డిఎస్పీగా ఉద్యోగం సాధించింది. తల్లితండ్రులు ఇద్దరు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్నారు. పిల్లలిద్దర్నీ ఉన్నత స్థాయిలో ఉద్యోగాలు చేయించాలన్న తల్లిదండ్రుల కలలను వారి కూతుర్లు ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి నిజం చేశారు. ఆమె సోదరి ప్రభుత్వ ఉద్యోగం నిర్వహిస్తున్నది. పట్టుదలతో కష్టపడి చదివితే ఉన్న స్థాయికి ఎదగవచ్చునని వర్షిత తెలిపారు. వ్యవసాయ అధికారిని నుంచి పోలీస్ డీఎస్పీ ఉద్యోగానికి ఎంపికైన వర్షితను పలువురు వ్యవసాయ మందుల విక్రయ షాపుల యజమానులు సోమవారం శాలువాలతో సన్మానించారు.

## సిపిఎం నేతల ముందస్తు అరెస్టు

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 06, (ప్రజాజ్యోతి) :

రాష్ట్ర ప్రభుత్వం బాధిత రైతులకు న్యాయం చేయకుండానే రోడ్డు పనులను ముందుకు తీసుక పోవడం దారుణమని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు జి శ్రీనివాస చారి ఆరోపించారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం త్రిబుల్ ఆర్ బాధిత రైతులతో హెచ్ఎండిఏ కార్యాలయం ముందు ధర్నాకు పిలుపునిచ్చారు. ధర్నాకు వెళ్తున్నారనే



సమాచారంతో పోలీసులు ముందస్తుగానే తెల్లవారుజామున నేతలందర్నీ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించారు. విషయం తెలుసుకున్న బాధిత రైతులు సైతం పోలీస్ స్టేషన్కు చేరుకున్నారు. వీరందరినీ మధ్యాహ్నం వరకు అక్కడే ఉంచిన పోలీసులు అనంతరం వదిలివేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసచారి మాట్లాడుతూ రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రైతులకు న్యాయం చేస్తాను అని చెబుతూనే రోడ్డు పనులను మొదలు పెడుతున్నారని విమర్శించారు. అటు బిజెపి ప్రభుత్వం ఇటు కాంగ్రెస్ ప్రభుత్వం రెండు కూడా త్రిబుల్ ఆర్ పేరుతో రైతులను ముంచిస్తున్నాయన్నారు. పోలీసుల చేత నిర్బంధం చేస్తే రైతులు ఉద్యమించకుండా ఉంటారా అని ప్రశ్నించారు. రైతులకు న్యాయం చేసే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి, నాయకులు కడ్తాల భిక్షం, బద్దుల వెంకటయ్య, గాజుల అంజయ్య, సుదర్శన చారి, రైతులు పుష్పారెడ్డి, పుల్లారెడ్డి, మల్లేష్, నాగార్జున తదితరులు ఉన్నారు.

## డీఎస్పీగా ఎంపికైన వల్లెపు మౌనికకు సన్మానం: పిట్ల శ్రీధర్




**బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 6 (ప్రజాజ్యోతి)** గ్రూప్-1 ద్వారా డీఎస్పీగా నియామకం పొందిన వడ్డెర సమాజానికి చెందిన వల్లెపు మౌనికను ఆమె స్వగ్రామమైన మల్లంపల్లిలో జాతీయ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో పీట్ల శ్రీధర్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడకు చెందిన జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్, రాష్ట్ర అధ్యక్షుడు వల్లెపు శివకుమార్, గౌరవ అధ్యక్షుడు రూపాని లోకనాథం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భం గా జాతీయ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్ మాట్లాడుతూ,తల్లిదండ్రుల కష్టాన్ని చూసి పెరిగిన మౌనిక ఎంతో శ్రమించి, ఇష్టంగా చదువుకొని డీఎస్పీగా నియా మకం పొందడం వడ్డెర సమాజానికే గర్వకారణ ణ మన్నారు చదువుతోనే జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని మౌనిక నిరూపించిందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు మంచి విద్య అందించేందుకు కృషి చేయాలి. పిల్లలు కూడా తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా కష్టపడి చదివి,మౌనికలా సమాజంలో ఉన్నత స్థానాలు అధిరో హించాలన్నారు.వడ్డెరకులంలో పుట్టిన ఆణిముత్యం వల్లెపు మౌనిక అని పిట్ల శ్రీధర్ కొనియాడారు.కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వేముల భవాని, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు బోదాస్ రవి, గ్రేటర్ మహిళా అధ్యక్షు రాలు మక్కల ధనలక్ష్మి, పిట్ల గోపాల్, శివరాత్రి ఎల్లయ్య, వల్లెపు చంద్రశేఖర్, ఉప్పుతోల్ల కోటి,తురక వీరబాబు, ములుగు జిల్లా అధ్యక్షుడుగండికోట వెంకటస్వామి తదితరులు పాల్గొని, మౌనికకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రం నలుమూలల నుండి వడ్డెర సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని, మౌనిక విజయాన్ని పురస్కరించుకొని ఘన సన్మానం చేశారు.

### అత్యవసర పరిస్థితుల్లో
## ఉన్న వృద్ధునికి ప్లేట్ లెట్స్ అందజేత

- సకాలంలో రక్తదానం చేసిన రక్తదాతలకు అభినందన
- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు




**కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 6. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలం పరమల్ల గ్రామానికి చెందిన నారాయణ (68) కు అత్యవసరంగా ప్రభుత్వ వైద్యశాల కామారెడ్డి లో మూడు యూనిట్ల తెల్ల రక్త కణాలు అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో రక్తదాతలు రాకేశ్, మణికంఠ, జగదీశ్వర చారి ల సహకారంతో తెల్ల రక్తకణాలను కాలంలో అందజేయడం జరిగిందని అన్నారు. ఒక వ్యక్తి చేసే రక్తదానంతో ముగ్గురు ప్రాణాలను కాపాడవచ్చు అని ఒక యూనిట్ రక్తం నుండి ప్లాస్మా,తెల్ల రక్త కణాలు ఎర్ర రక్త కణాలను వేరు చేయడం జరుగుతుందని అన్నారు. రక్తదానం పట్ల ఉన్న అపోహలను తొలగించుకొని ప్రాణాలను కాపాడడానికి ముందుకు రావాలని రక్తదానం చేసిన రక్త దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమద్, ఉపాధ్యక్షులు పర్ష వెంకటరమణ లు పాల్గొనడం జరిగింది.

## గర్భిణీలో పౌష్టికాహార లోపాన్ని నియంత్రించాలి

- 1921కు ముందు సరైన వైద్య సేవలు లేక పౌష్టికాహార లోపంతో శిశు మరణాలు సంభవించేవి
- అమ్మ ఒడితో గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారం





**భిక్కనూరు, అక్టోబర్ 6( ప్రజాజ్యోతి)** మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో సోమవారం రోజు వైద్యాధికారి యామీమా ఆధ్వర్యంలో ఆశా డే మరియు అమ్మ ఒడి కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యమీమా మాట్లాడుతూ ..1921 ముందు పౌష్టికాహార లోపం మరియు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో లేకపోవడం వల్ల మాతా శిశు మరణాలు సంభవించేవి అని, తదనంతరం గర్భిణీలకు పౌష్టిక ఆహారం పట్ల అవగాహనను కల్పిస్తూ, మెరుగైన వైద్యుల సేవల ద్వారా మాతా శిశు మరణాలను తగ్గించడం జరిగింది.తద్వారా ఆరోగ్యవంతమైన జనాభా వృద్ధి చెందని తెలిపారు.అదే విధంగా ఆషా డే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాలో వైద్య విస్తరణ అధికారి వెంకటరమణ, మండలంలోని అన్ని గ్రామాల నుండి ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## లైసెన్స్ ఒకరిది..నిర్వహణ మరొకరిది..

ఇలా కొనసాగుతున్న మీ సేవ కేంద్రలు

**కమ్మర్‌పల్లి అక్టోబర్ 6,ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండలంలో వున్న మీ సేవ కేంద్రలు లైసెన్స్ ఒకరిది ఐతే నిర్వహణ మాత్రం మరొకరిది గా వున్నాయి. లైసెన్స్ వున్నవారు మీసేవ కేంద్రం నడిపిచకుండా వేరే వాళ్లకి లిజికి ఇచ్చి డబ్బులు తీసుకుంటున్నారు. కొన్ని కేంద్రాల్లో అయితే శిక్షణ లేని వారికి ఇవ్వడంతో దరఖాస్తుల్లో తప్పులు ఉ ంటున్నా పట్టిచుకొనే నాథుడే లేడు. యజ మానులకు బదులు ఇతరులు నిర్వహిస్తుండటంతో సేవల ధరల పట్టికను అనుసరించడం లేదు. మీ సేవ అవినీతి పై దృష్టి సారిస్తే అనేక అవినీతి అక్రమాలు బహిర్గతమవుతాయి. ఆధార్ నమోదు సౌకర్యం ఉన్న మీసేవా కేంద్రాల్లోనూ ఇదే తంతు కొనసాగుతుంది. మీసేవ కేంద్రాల్లో దందాలను అరికట్టి సంక్రమంగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

## మాజీ ఎమ్మెల్యేను కలిసిన నాయకులు



**రామారెడ్డి అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నేత పాల మల్లేష్, అదేవిధంగా కన్నాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కూసాంగి రాజనర్సు, స్థానిక మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ను సోమవారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ అభివృద్ధి గురించి, స్థానిక ఎన్నికల సమీపిస్తున్న సందర్భంగా అభ్యర్థులను గెలిపించే దిశగా మాజీ ఎమ్మెల్యేతో చర్చించడం జరిగిందని తెలిపారు.

## ఆర్టీసీ మేనేజర్‌కి వినతిపత్రం అందజేత



**రామారెడ్డి అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి)** కామరెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ కి సోమవారం వినతి పత్రం అందజేయడం జరిగింది. కామరెడ్డి నుండి భీంగల్ వెళ్తున్న ఎక్స్ప్రెస్ బస్సు రామారెడ్డి మండల పరిధిలోని జగదాంబ తండా,స్కూల్ తండా, భట్టు తండా లవద్ద ఎక్స్ప్రెస్ బస్సు ఆపుట గురించి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి, అదే విధంగా జగదాంబ తండా మాజీ సర్పంచ్ గంగవాత్ రాజు, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బానవత్ రాజు, నాయకులు గంగావత్, బాలు,గంగావత్ రమేష్, పాల్గొనడం జరిగింది.

## వరి కొనగోలు కేంద్రం ప్రారంభం



**కమ్మర్‌పల్లి అక్టోబర్ 6,ప్రజా జ్యోతి.** కమ్మరపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో సోమవారం రోజున వరి ధాన్యం కొనుగోలు కేంద్రం స్థానిక తహశీల్దార్ జి. ప్రసాద్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందని చైర్మన్ దేవేందర్ తెలిపారు..ఈ యొక్క కార్యక్రమానికి ఏఓ రమ్య శ్రీ,ఏఈఓ, అర్ ఐ శరత్,, సంఘ కార్యదర్శి యు.శంకర్ , పి ఐ సి కార్య వర్గ సభ్యులు, సంఘ సిబ్బంది,గ్రామ రైతులు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

## వడ్యాట్‌లో ఫంక్షన హాల్ ప్రారంభం




**మోర్తాడ్ అక్టోబర్ 06( ప్రజా జ్యోతి )** మోర్తాడ్ మండలంలోని వడ్యాట్ గ్రామంలో బలరాం రెడ్డిస్ ఫంక్షన్ హాల్ సోమవారం ప్రారంభించారు. ఈ ఫంక్షన్ హాల్ ను రెండు కోట్ల రూపాయలతో నిర్మించారు. ప్రారంభోత్సవ సందర్భంగా గ్రామ ప్రజలందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే భూపతి రెడ్డిని
## పరామర్శించిన వినయ్ రెడ్డి

**నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 6 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయం లో సోమ వారం పరామర్శించారు. గత నెల 29 న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి తల్లి లక్ష్మి నర్సమ్మ మృతి చెందిన విషయం తెలిసిందే. ఆమె మరణించిన విషయం తెలుసుకున్న ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి సోమవారం నగరంలోని బైపాస్ రోడ్డులో గల రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో రేకులపల్లి లక్ష్మీనరసింహ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే భూపతి రెడ్డి ని పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుకి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఆర్మూర్ ఎ ఎం సీ చైర్మన్ సాయిబాబా గౌడ్, కాంగ్రెస్ నాయకులు పండిత్ పవన్, అశోక్ భూపేందర్,నటరాజ్, కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.



## ఎన్నికల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి: ఎంపీడీవో

- స్థానిక సంస్థల ఎన్నికలతో రాష్ట్ర అభివృద్ధి





**భిక్కనూరు అక్టోబర్ 6 ప్రజా జ్యోతి** బిక్కనూరు పట్టణంలోని రైతు వేదికలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజ్ కిరణ్ రెడ్డి అధ్యక్షతన రెండవసారి ఎన్నికల శిక్షణ తరగతులను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సిబ్బంది ఎన్నికల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, తద్వారా ఎన్నికల నిర్వహణ సులభం అవుతుందని, ఎలాంటి అక్రమాలకు అవినీతికి తావు లేకుండా వ్యవహరించాలని ఎన్నికల సంఘం అధ్యక్షులకు, సహాయ అధ్యక్షులకు, మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాజగంగారెడ్డి మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

- ఎమ్మెల్యే మదన్మోహన్ రావు





**రామారెడ్డి అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి నియోజకవర్గం రామారెడ్డి మండల బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ సొసైటీ డైరెక్టర్ రాజేందర్, గిద్ద గ్రామానికి చెందిన మాజీ వార్డ్ మెంబర్ లు నర్సవ్వ, రాజవ్వ, రమేష్ రెడ్డి, సీనియర్ నాయకులు లింబ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తో పాటు 30 మంది నాయకులు బీఆర్ఎస్ పార్టీని వీడి, ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే మదన్ మోహన్ నాయకత్వంలో రామారెడ్డి మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చూసి ఆకర్షితులమయ్యాం. ప్రజల కోసం నిజమైన సేవ చేయడానికి కాంగ్రెస్ పార్టీలో చేరాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ప్రవీణ్ గౌడ్, రామారెడ్డి మాజీ సర్పంచ్ రంగు రవీందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవుఫ్, మండల ఉపాధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ, మండల బీసీ సెల్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు అరవింద్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఐడీసీఎంఎస్ ఆధ్వర్యంలో
## వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**నిజాంబాద్ రూరల్: అక్టోబర్, 6 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలం జంగిలోడి తండా, రావుట్ల గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన డిసిసి సెక్రెటరీ గొల్ల ఎర్రన్న. సోమవారం ఐ డి సి ఎం ఎస్ వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన అనంతరం రైతులతో మాట్లాడుతూ దళారులకు ఇచ్చి మోసపోకండి ప్రభుత్వం ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాల్లో దాన్యం ఇచ్చి లాభాలు పొందాలని అన్నారు. అలాగే చీమన్ పల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో బొమ్మిన రాజారెడ్డి క్యాతం జలంధర్ బంగిమోహన్ సేంట ఇన్చార్జి బొమ్మన మైపాల్ రెడ్డి, సూపర్వైజర్ ప్రశాంత్, రమేష్, సెంటర్ ఇన్చార్జిలు ప్రసాద్, శివాజీ నాయక్, దాస్, సామెల్, భాస్కర్, సుమంత్, రాజేందర్ గ్రామల రైతులు పాల్గొన్నారు.

### సహకార సంఘం ఆధ్వర్యంలో
## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ఎడపల్లి అక్టోబర్ 06(ప్రజాజ్యోతి)** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఈ రోజు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మండల తహసిల్దార్ దత్తాద్రి హాజరై ఆయన చేతుల మీదుగా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగలం కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోకూడదని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి లాభాల బాట పట్టాలని ఆయన అన్నారు. ఏ గ్రేడ్ రకం ధాన్యానికి 2,389 రూపాయలు, బి గ్రేడ్ (సన్న రకాల) ధాన్యానికి 2,369 రూపాయల మద్దతు ధరను ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. కోనుగోలుకేంద్రాలలోధాన్యానీ విక్రయించిన రైతులు పట్టాపాస్ పుస్తకం, ఆధార్ కార్డ్, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ ప్రతులను కొనుగోలు కేంద్రాలలోని సిబ్బందికి అందజేయాలని ఆయన తెలిపారు. అంతేకాకుండా రైతులు ధాన్యాన్ని విక్రయించిన అనంతరం మిగిలిన బార్దాన సంచులను తిరిగి కొనుగోలు కేంద్రాలకు అప్పగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎడపల్లి సహకార సంఘం అధ్యక్షులు పోల మల్కారెడ్డి, కార్యదర్శి రాజారాం, పాలకవర్గం సభ్యులు చేపూర్ నగేష్ గౌడ్, బర్దిపూర్ ప్రవీణ్, సిబ్బంది ప్రభాకర్ గౌడ్, బేగారి సాయిలు, జగన్, శ్రీనివాస్, అశోక్ కుమార్, రాగి చెట్టుకింది సురేష్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల యొక్క వీధుల గురించి సూచనలు ఇచ్చిన సీఐ



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్) అక్టోబర్, 6** ఇందల్వాయి సిబ్బందికి. గ్రామపంచాయతీ ఎన్నికల గురించి సిబ్బందికి సీఐ వినోద్ పలు సూచనలు ఇచ్చారు ఎస్సై సందీప్ సిబ్బందితో మీటింగ్ నిర్వహించి విలేజ్ పోలీస్ ఆఫీసర్లకు గ్రామాల నుంచి ఇన్ఫర్మేషన్ కలెక్షన్ గురించిఎన్నికల సమయంలో పోలీసుల విధుల యొక్క నియమావళి గురించి ఎలక్షన్ కోడ్ వెలువడిన వెంటనే పోలీసుల యొక్క విధుల గురించి సూచనలు ఇవ్వడం జరిగింది. మీ యొక్క విధులు సక్రమంగా నిర్వహించాలని విలేజ్ పోలీస్ మీకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహించాలని సిఐ కోరారు. మీ విలేజ్లలో ఎలాంటి సమస్యలు ఉన్న మీపై అధికారికి తెలియజేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సందీ ప్. జందార్. ప్రకాష్. కిషోర్. నవీన్. కిషన్ ప్రశాంత్ సిబ్బంది పాల్గొన్నారు.

## బేటి బచావో బేటి పడావో నినాదంతో మహిళా శిశు సంక్షేమ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

– నియో ప్రగతి ఉన్నత పాఠశాల నిర్వహణ




**కల్హేర్/ నారాయణఖేడ్.6. అక్టోబర్ ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్ర లో మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక నియో ప్రగతి హై స్కూల్ నారాయణఖేడ్ లో విద్యార్థులకు భేటీ బచావో బేటి పడావో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా సంక్షేమ శాఖ మహిళా సాధికారత కేంద్రం ఫైనాన్షియల్ స్పెషలిస్ట్ పి నర్సింలు గారు మాట్లాడుతూ బాలికల హక్కులు ,రక్షణ మరియు పోక్సో యాక్ట్ మరియు లింగ సమానత్వం లింగ సాధికారత గురించి తెలియజేశారు బాల్య వివాహ నిర్మూలనలో మన వంతు పాత్ర గురించి వివరించారు మరియు టోల్ ఫ్రీ నెంబర్ 1098 మరియు 181 గురించి వివరించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాఠశాల కే ప్రకాష్ ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ బాలబాలికల సంబంధించిన సామాజిక బాధ్యతను సమాన విద్య మరియు సామాజిక మాధ్యమాల వల్ల జరిగే అనర్థాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నియో ప్రగతి పాఠశాల యజమాన్యం కరస్పాండెంట్ కే వెంకటరత్నం గారు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి

– టీమ్ వర్క్‌తో ఆదర్శంగా నిలుద్దాం – సిపిగా బాధ్యతలు స్వీకరించిన వై ఎం విజయ్ కుమార్





**సిద్దిపేట, అక్టోబర్ 6,(ప్రజాజ్యోతి) :** ప్రతి పోలీస్ అధికారి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి. సత్యనిష్ఠతో, క్రమశిక్షణతో, సేవాస్ఫూర్తితో పనిచేయాలని సిద్దిపేట నూతన పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ వై. ఎం. విజయ్ కుమార్ సూచించారు. సిద్దిపేట నగరంలో కొత్త పోలీస్ కమిషనర్‌గా శ్రీ వై. ఎం. విజయ్ కుమార్ సోమవారం ఘనంగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ముందుగా పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి, అనంతరం అధికారికంగా పదవిని స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనరేట్ పరిధిలోని అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది కొత్త కమిషనర్ గారిని ఆహ్వానించి పుష్పగుచ్ఛాలు, మొక్కలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కమిషనర్ తరువాత కార్యాలయంలోని వివిధ విభాగాలను సందర్శించి, పనితీరును సమీక్షించారు. తదనంతరం నిర్వహించిన ఇంటరాక్టివ్ సెషన్‌లో పోలీస్ అధికారులతో మాట్లాడుతూ ప్రజా భద్రత మరియు శాంతి భద్రతల పరిరక్షణలో టీమ్ వర్క్ అత్యంత ముఖ్యమైనది. ప్రతి పోలీస్ అధికారి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి. సత్యనిష్ఠతో, క్రమశిక్షణతో, సేవాస్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. మరింత సమర్థవంతమైన పోలీసింగ్ ద్వారా సిద్దిపేట కమిషనరేట్‌ను రాష్ట్రంలో ఆదర్శంగా తీర్చిదిద్దాలనే సంకల్పం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) సిహెచ్. కుశాల్కర్, ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, గజ్వేల్ ఏసీపీ నరసింహులు, హుస్నాబాద్ ఏసీపీ సదానందం, టాస్క్ ఫోర్స్ ఏసీపీ రవీందర్, ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్, ఏసీపీ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్లు, సిఐలు, ఎస్‌ఐలు, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్ హైమావతి ఆకస్మిక తనిఖీలు

– కుకునూరుపల్లి మండల కేంద్రం పిహెచ్‌సీలో వైద్య సేవల పరిశీలన





**కొండపాక సెప్టెంబర్ 6.. ప్రజా జ్యోతి.** సోమవారం కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శ్రీమతి కె. హైమావతి గారు ఆకస్మికంగా సందర్శించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ప్రత్యక్షంగా సమీక్ష జరిపారు. ల్యాబ్‌లో జరుగుతున్న టెస్టుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. రాపిడ్ టెస్టులు తప్పనిసరిగా చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. గర్భిణీ స్త్రీలకు ఎచ్ఐవీ, సిఫిలిస్ పరీక్షలు తప్పక నిర్వహించాలని సూచించారు. ప్రతి రోజు టెస్టుల వివరాలు, స్టాక్ వివరాలు రిజిస్టర్‌లో పొందుపరచాలని సూచించారు.మెడికల్ స్టోర్‌లో మందుల నిల్వలను పరిశీలిస్తూ కాలం చెల్లిన మందులు వాడరాదని హెచ్చరించారు. టెస్టులకు కావలసిన పరికరాలు పిహెచ్‌సీ లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, రోగులతో ఓర్పుగా ప్రవర్తించి మెరుగైన వైద్య సేవలు అందించాలని మెడికల్ ఆఫీసర్‌ను ఆదేశించారు.రాజీవ్ రహదారి వెంబడి ఉన్న ఈ పిహెచ్‌సీ వద్ద 108 అంబులెన్స్ తప్పనిసరిగా ఉండేలా చూడాలని డీఎంఅండ్‌డిహెచ్‌ఓకి ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చారు.

**గజ్వేల్ – ప్రజ్ఞాపూర్ పరిధిలో మధ్యాహ్న భోజనంపై కలెక్టర్ తనిఖీ**

గజ్వేల్%–%ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ కె. హైమావతి గారు సందర్శించి మధ్యాహ్న భోజన (%వీఙవీ%) కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆ రోజున పప్పు, ఆలు గడ్డ, క్యారెట్ కలిపిన కూర, సాంబారు, బాగరా అన్నం వడ్డిస్తున్నట్లు వంట సిబ్బంది వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కూర నాణ్యతను పరిశీలించి, రుచికరంగా వండాలని, కామన్ డైట్ మెనూను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఆకుకూరలను ఎక్కువగా వాడాలని ఆదేశించారు. పాఠశాలలోని కిచెన్ గార్డెన్ పరిశీలనలో భాగంగా మునగ మొక్కలు నాటాలని, గార్డెన్ విస్తరించి విద్యార్థులకు తాజా ఆకుకూరలతో కూడిన మంచి భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని హెచ్‌ఎంను ఆదేశించారు.తరువాత పాఠశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ గదిని పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులు రోజూ వ్యాయామానికి ఒక పిరియడ్ కేటాయించాలని, ఇండోర్ మరియు ఔట్‌డోర్ గేమ్స్ నేర్పించి ప్రతిభావంతులను వివిధ టోర్నమెంట్లలో పాల్గొనేలా ప్రోత్సహించాలని సూచించారు.

## కాంగ్రెస్‌లో చేరిన టిఆర్ఎస్ నాయకులు

– కండువా కప్పి ఆహ్వానించిన ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి



**కొల్చారం (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 06:** స్థానిక ఎన్నికలు సమీపించిన నేపథ్యంలో సోమవారం టిఆర్ఎస్ నుండి సీనియర్ నాయకులు తుక్కాపూర్ మాజీ ఉపసర్పంచ్ ఆయిలు నర్సింలు, అయిలి అరవింద్ లు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఇన్చార్జి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో మండలంలో పార్టీ జెండా ఎగరేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ ,తుక్కాపూర్ తాజా మాజీ సర్పంచ్ మాధవి శ్రీశైలం, మాజీ ఎంపిటిసి గోవింద్ గారి శేఖర్ రెడ్డి ,సీనియర్ నాయకులు యెల్లు గారి శ్రీనివాస్ రెడ్డి, భూమేష్ ,ఎన్ ఎస్ యూ ఐ మండల ప్రెసిడెంట్ ఆయిల్ నవీన్ కుమార్. మాజీ ఉపసర్పంచ్ అంజన్న. ఆయిల్ మల్లయ్య. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలు రాములు తదితరులు పాల్గొన్నారు.

## రెండు నెలలు అయినా మున్సిపల్ కార్మికులకు వేతనాలు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం

– మున్సిపల్ కార్మికులకు కూడా వేతనాలు ఇవ్వని ఈ ప్రభుత్వం ఇంకెందుకు
– తక్షణమే వేతనాలు ఇవ్వాలి
– సీఐటీయు ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులకు వినతి






**జహీరాబాద్, అక్టోబర్ 06( ప్రజా జ్యోతి న్యూస్)** మున్సిపల్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులకు తక్షణమే రెండు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో శానిటరీ ఇన్స్పెక్టర్ సంధ్యకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ మాట్లాడుతూ నిత్యం అనేక మురికి పనులు చేస్తున్న మున్సిపల్ కార్మికులకు కూడా కనీసం నెలనెలా వేతనాలు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది ఏం లాభమని, కనీసం కార్మికులకు వేతనాలు కూడా ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద పండుగ అయిన దసరాకు కూడా కనీసం వేతనాలు ఇవ్వలేదని, ఇప్పుడు వస్తున్న దీపావళికి కూడా వేతనాలు ఇస్తారా లేదా అని ప్రశ్నించారు. తక్షణమే వేతనాలు ఇవ్వాలని లేనిపక్షంతో ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. మున్సిపల్ నుండి ట్రెజరీకి చెక్స్ పంపినాక నెలలు గడుస్తున్నా ప్రభుత్వం అప్రూవల్ చేయక పోవడం సరైనది కాదని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు సంజీవ్ మోహన్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి, కామారెడ్డి రెండు జిల్లాల సరిహద్దుల రాకపోకలకు అంతరాయం

– ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు





**కల్హే ర్. 6. అక్టోబర్ టప్రజా జ్యోతి.** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ – మాసాన్పల్లి మధ్య రాకపోకలు. సరిహద్దు జిల్లా అయిన కామారెడ్డి మరియు నిజాంబాద్ కు రవాణా సౌకర్యం పై చాలా ఏర్పడిన మహారాజువాగు. నీలం వాగు నక్క వాగు. ఉధృతంగా బ్రిడ్జ్ లపై నుంచి ప్రవహించడం వలన రవాణా సౌకర్యం పై తీవ్ర మైన సౌకర్యం ఏర్పడింది కల్హేర్ మండల కేంద్రం నుంచి మాసన్పల్లి వెళ్లే దారిలో వాగు ఉధృతి కారణంగా వరద నీరు రోడ్డుపై నుంచి ప్రవహిస్తుంది. దీంతో ఈ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. మండలంలోని మీరాAన్ పేట్ – బాచేపల్లి, కల్హేర్ – పిట్లం, ఫతేపూర్ – పిట్లం మార్గాల్లో ఇప్పటికే రాకపోకలు నిలిచిపోయాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రత్యేక నిఘా బృందం పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. పోలీస్ శాఖ హెచ్చరికలు జారీ చేస్తూ సెల్ఫోన్లో రీల్ చేయడం గాని సెల్ఫీలు దిగడం గాని వంటి చర్యలు తీసుకోవడం మంచిది కాదని పూర్తిగా వారద ఉధృతి తగ్గిన తర్వాతనే ప్రయాణాలు సాగించాలని ప్రజలకు హెచ్చరికలు చేస్తున్నారు పోలీస్ అధికారులు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారని ఇన్స్పెక్టర్ మధుసూదన్ రెడ్డి తెలపడం జరిగింది ఎవరికి ఏమైనా వర్షా ప్రభావం వలన గాని ఆటంకం ఏర్పడితే పోలీస్ శాఖను మరియు రెవెన్యూ యంత్రాంగాన్ని సంప్రదించగలరని తెలిపారు అధికారులు సూచిస్తున్నారు. కావున ప్రజలు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరుచున్నారు.

## వరిలో సుడి దోమ నివారించేందుకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

– వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున
– ఎల్లారెడ్డిపేటలో సుడి దోమ ఆశించిన వరి పైర్లు సందర్శన



**తొగుట అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి):** వరి పేర్లపై సుడి దోమ ను నివారించేందుకు రైతుకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున సూచించారు. సోమవారం ఎల్లారెడ్డిపేట్ గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున వరి పంటలను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ వరిలో అక్కడక్కడ సుడి దోమ ఆశించినట్లు గమనించడం జరిగిందని, ఈ సుడి దోమలు వరి దుబ్బుల మొదళ్ళను అశించి నష్టపరుస్తాయని, దీంతో మొక్కలు గిడసబారి పోషకాలు అందక పసుపు రంగుకు మారి సుడులు సుడులుగ ఎండిపోతుందన్నారు. వీటి ఉదృతి అధికంగా ఉన్నప్పుడు వరి కంకి వరకు కూడా అశించి నష్టాన్ని కలుగజేస్తాయని, ముఖ్యంగా అక్టోబర్, నవంబర్ నెలల్లో వీటి ఉధృతి పెరిగే అవకాశం ఉంటుందన్నారు. ఈ సుడి దోమ నివారణ కొరకు రైతులు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. దోమ వ్యాప్తిని నియంత్రించడానికి ముందుగా పొలంలో పాయలు తీసుకోవాలని, చిరు పొట్ట దశ నుంచి పూత దశలో ఉన్న వరి పైరును ఆశించిన దోమ నివారణకు బుఫ్రోఫిజిన్ 1.6 మి.లీ. గానీ, 1.5 గ్రాముల ఎనిఫేట్ గాని, ఇథోపెన్ ప్రాక్స్ 2 మి.లీ. లేదా ఇమిడాక్లోప్రిడ్ ప్లస్ ఎథిప్రోల్ 0.25 గ్రాములు గాని, ట్రీఫ్లూమేజాపైరి 0.5 మి.లీ. లేదా పైమెట్రోజిన్ 0.5 గ్రాములు లేదా డైనోటేఫ్యురాన్ 0.4 గ్రాములు ఒక లీటరు నీటికి కలుపుకొని స్ప్రే చేసుకోవాలన్నారు. స్ప్రే చేసేటప్పుడు పాయలు తీసుకున్న మొక్కల మొదళ్ళ భాగంలో మందు పడేలాగా పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు.

## 30 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత




**అల్లాదుర్గం అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. అల్లాదుర్గం మండల పరిధిలో అక్రమంగా తరలిస్తున్న 30 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సోమవారం టాస్కోర్స్ సిఐ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో అక్రమంగా తరలిస్తున్న 60 బ్యాగుల రేషన్ బియ్యాన్ని పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పగించారు. రేగోడు మండలం రాయలంక తాండ చెందిన వద్యా ధనుష్, బులోరా వాహనంలో రేగోడు నుండి అక్రమ రేషన్ బియ్యం తో వస్తుండగా తనిఖీలు నిర్వహిస్తున్న టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టుకున్నారు. దీనిపై అక్రమ బియ్యం తరలిస్తున్న, వర్త్య ధనుష్, తో పాటు డ్రైవర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, పిడిఎఫ్ బియ్యాన్ని సివిల్ సప్లై వారికి అప్పగించినట్లు ఎస్సై శంకర్ తెలిపారు.

## ఆపదలో అండగా అఖిల రాజ్ ఫౌండేషన్



**దౌల్తాబాద్ అక్టోబర్0 6: ప్రజా జ్యోతి** సమాజంలో ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ, మానవతా విలువలను నిలబెడుతున్న అఖిల రాజ్ ఫౌండేషన్ మరొకసారి తన సేవా మనసును చాటుకుంది. ఫౌండేషన్ మండల అధ్యక్షుడు శేఖర్ ఆధ్వర్యంలో దౌల్తాబాద్ మండలంలోని మహ్మద్ షాపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన కావేటి రాములు కుటుంబానికి 50 కిలోల బియ్యం పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు శేఖర్ మాట్లాడుతూ సమాజంలో సహాయం అవసరమైన ప్రతి కుటుంబం పక్కన నిలవడం మా ఫౌండేషన్ ధ్యేయం. ఆర్థికంగా వెనుకబడిన వారు,విద్యాపరంగా ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు సహాయం అందించేందుకు అఖిల రాజ్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.బాధిత కుటుంబ సభ్యులు ఫౌండేషన్ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.

## యువతకు చామంతుల రాజు ఆదర్శం



**చిన్నకోదూరు, అక్టోబర్ 06, (ప్రజా జ్యోతి):** పేదరికాన్ని జయించి ఉన్నత స్థాయి ఉద్యోగాన్ని సాధించిన చామంతుల రాజును యువత ఆదర్శంగా తీసుకోవాలని ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ కోరారు. మండల కేంద్రానికి చెందిన చామంతుల రాజు ముదిరాజ్ ఇటీవల గ్రూప్ 2 ఫలితాలలో రాష్ట్ర సచివాలయంలో ఆర్థిక శాఖ సెక్షన్ అధికారిగా ఉద్యోగం సాధించటంపట్ల ముదిరాజ్ సంఘం నాయకులు రాజును సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న తనంలోనే తండ్రిని కోల్పోయి ఎన్నో కష్టాలకోర్చి ఎంతో కష్టపడి ఇష్టంగా చదివాడన్నారు. తొలుత కానిస్టేబుల్ గా, ఉపాధ్యాయుడుగా ఉద్యోగం సాధించి నేడు సచివాలయంలో ఉద్యోగం సాధించటం రాజు కఠోర శ్రమకు నిదర్శనమన్నారు. ఉద్యోగ వేటలో పేదరికం అడ్డు కాలేదని కూలీ పనులు చేస్తూ సొంత కష్టంతో ఉన్నత స్థాయికి వచ్చిన రాజును ముదిరాజ్ నిరుద్యోగ యువత ఆదర్శంగా తీసుకొని గొప్ప స్థాయికి రావాలన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ రాష్ట్ర కార్యదర్శి మేడికాయల వెంకటేశం,మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షులు ఇట్టబోయిన శ్రీనివాస్,గుడిపల్లి వికాస్, రాజేష్,సుధాకర్, నాగరాజు తదితరులున్నారు.

## చెడు అలవాట్లకు బానిస కావొద్దు

**సిద్దిపేట , అక్టోబర్ 6, (ప్రజాజ్యోతి ):** చదువు మన భవిష్యత్తుకు బలమైన ఆయుధం, చెడు అలవాట్లకు బానిస కావొద్దని, డ్రగ్స్, మత్తు పదార్థాల నుంచి దూరంగా ఉండాలని సిద్దిపేట వన్ టౌన్ ఎస్ఐ జమాలోద్దీన్ సూచించారు .సిద్దిపేట ఉర్దూ మీడియం హై స్కూల్, నాసర్‌పుర్‌లో విద్యార్థినీ విద్యార్థులకు మహిళల భద్రత, నేర నిరోధక చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దిపేట వన్ టౌన్ ఎస్ఐ జమాలోద్దీన్ మాట్లాడుతూ మహిళల రక్షణకు ప్రభుత్వం రూపొందించిన పోక్సో, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాల నిరోధం, షీ టీమ్ విధులు వంటి చట్టాల గురించి విద్యార్థులకు వివరించారు. అపరిచితుల ఫోన్ కాల్స్, సోషల్ మీడియాలో వచ్చే అనవసరమైన మాటలను నమ్మవద్దన్నారు. సోషల్ మీడియాకు కొంత దూరంగా ఉంటే భవిష్యత్ మరింత సురక్షితంగా ఉంటుందని తెలిపారు. చదువు మన భవిష్యత్తుకు బలమైన ఆయుధం, చెడు అలవాట్లకు బానిస కావొద్దని, డ్రగ్స్ మరియు మత్తు పదార్థాల నుంచి దూరంగా ఉండాలని సూచించారు. పిల్లల విద్య కోసం తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని గుర్తించి చదువుపై శ్రద్ధ వహించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట షీ టీమ్ ఏఎస్ఐ కిషన్, మహిళ కానిస్టేబుల్ మమత, కానిస్టేబుళ్లు లక్ష్మీనారాయణ, ప్రవీణ్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఏఎస్ఐ ఓదెలు, భరోసా సెంటర్ సిబ్బంది హరిత, సోనీ తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగాన్ని కూని చేస్తున్న బిజెపి పార్టీపై పోరాటానికి సిద్ధం కావాలి

- టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగురింత పారిజాత......





బాలాపూర్ అక్టోబర్ 6 (ప్రజాజ్యోతి) : రాజ్యాంగాన్ని కూనీ చేస్తున్న బిజెపి పార్టీపై ప్రతి ఒక్కరు పోరాటం చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి అన్నారు. సోమవారం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఓటు చోరీపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన పోరాటంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షీ నటరాజన్ మరియు టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్ గౌడ్ ఆదేశాల మేరకు,ఓటు చోరీ పై వ్యతిరేకంగా చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును అపహాస్యం చేస్తూ ఓటు చోరీపై ఐక్యంగా పోరాటం చేయలన్నారు. ఓటు హక్కు ద్వారా నిజమైన నాయకులుగా గుర్తించబడతారని అటువంటి ఓటును సరైన విధంగా ఉపయోగించకుండా ఓటర్ల జాబితాలో తప్పులుగా, అక్రమాలకు పాల్పడి రాజ్యాంగాన్ని కూని చేస్తున్న బీజేపీ పార్టీపై ప్రతి ఒక్కరూ పోరాటం చేయాలని అన్నారు. ఓటు చోరీపై అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటం ఫలితంగా బీహార్ లో ఎన్నికల కమిషన్ పోలింగ్‌లో మార్పులు చేర్పులు చేసిందన్నారు. అదే విధంగా రానున్న ఎన్నికలలో అన్ని రాష్ట్రాలలో కూడా ఎన్నికల నిబం ధనలను కట్టుదిట్టం చేసి పోలింగ్, ఓట్ల సవరణను సరిదిద్దేల చర్యలు తీసుకునేంతవరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ గ్రామాన ఓటు చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ చేపట్టాలని సూచించారు. అనంతరం సంతకాల సేకరణ చేసి ప్రతి డివిజన్లో కనీసం 100 కు తక్కువ కాకుండా ఓట్ చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ డివిజన్ అధ్యక్షుల ఆధ్వర్యంలో చేపట్టాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, విచార్ విభాగ్ ఏఐసీసీ కో–ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాన్ యాదవ్, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, నవారు మల్లారెడ్డి, బోయపల్లి వెంకట్ రెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్, జంగయ్య, గుర్రం లక్ష్మారెడ్డి, జక్కిడి విష్ణువర్ధన్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, సూర్ణగంటి విజయ్, బంగారి అశోక్, పెద్దబావి బాబు, ఇక్కె శ్రీనివాస్, మసూద్, గిరి ముదిరాజ్, భాస్కర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ క్యాంటీన్లలో రూ.5 రూపాయల కే రుచికరమైన టిఫిన్

- పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ





శేరిలింగంపల్లి, అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని టెలికాం నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్‌లో 5.రూపాయలకే అల్పాహారం పథకం ను జోనల్ కమిషనర్ హేమంత్ బొర్ఖడే,డిసి ప్రశాంతి, ఏఎంఓహెచ్ శ్రీకాంత్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... ఇందిరమ్మ క్యాంటీన్లలో నేటితో రుచికరమైన టిఫిన్ కూడా అందుబాటులోకి రానుంది అని, పేదవాడు ఉదయం పూట అర్ధ ఆకలితో ఉండకూడదు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద మనస్సుతో అల్పాహారం పథకం ప్రవేశపెట్టడం జరిగినది.ప్రతిరోజూ ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు ఇడ్లీ,పూరీ,వడ, ఉప్మా,పొంగల్ వంటి టిఫిన్లను ప్రజలకు అందించనున్నారు అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ప్రభుత్వం పేదవాడి ఆకలి తీర్చడానికి ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి అని,ప్రభుత్వం పేదవాడి ఆకలి తీర్చడానికి ఉదయం పూట అల్పాహారం, మధ్యాహ్నం భోజనం కేవలం 5 రూపాయలకే చక్కటి రుచికరమైన టిఫిన్ బోజనం అందిస్తుంది అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ చక్కటి అవకాశం ను చుట్టుపక్కల పరిసర ప్రాంత వాసులు, ప్రయాణికులు, వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. పేదలు ఆకలితో అలమటించొద్దనే ఏకైక ఉద్దేశంతో నగరంలో రాష్ట్ర ప్రభుత్వం మరి కొన్ని ఇందిరమ్మ క్యాంటీన్లను ఏర్పాటు చేశారని.రోజు భోజనాలను ఈ క్యాంటీన్ల ద్వారా పేదలు ఆకలి తీరుస్తాయి అని వీటిని సద్వినియోగ పర్చుకోవలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఈఈ శిరీష,నాయకులు మంత్రిప్రగడ సత్యనారాయణ, కార్యకర్తలు,కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అందెలను హౌస్ అరెస్ట్ చేసిన బాలాపూర్ పోలీసులు

- ఒక వర్గం మెప్పుకోసం పనిచేస్తున్న అధికార యంత్రాంగం
- హిందువుల మనోభావాలను దెబ్బతీస్తే సహించం
- అందెల శ్రీరాములు యాదవ్





మహేశ్వరం, అక్టోబర్ 05,(ప్రజాజ్యోతి) : మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సుల్తాన్ పూర్ గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న మదర్సా పై చర్యలు తీసుకోవాలని గత కొంతకాలంగా పోరాటం చేస్తున్న రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు నిన్న సుల్తాన్ పూర్ గ్రామంలో ఉన్నటువంటి బొడ్రాయిపై ఒక వర్గం వారు కారు ఎక్కించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈరోజు సుల్తాన్ పూర్ లో ధర్నా చేపట్టాలని పిలుపునివ్వడంతో ఉదయాన్నే బాలాపూర్ సిఐ సుధాకర్, ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి శ్రీరాములు ని హౌస్ అరెస్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ మూడు నెలల క్రితం అక్రమంగా నిర్వహిస్తున్న మదర్స పై చర్యలు తీసుకోవాలని గ్రామంలో ధర్నా చేయడం జరిగిందన్నారు. అధికారులు, పోలీసు యంత్రాంగం ఒక వర్గం వారి మెప్పుకోసం పనిచేస్తున్నారని హిందువులకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ శుక్రవారం వరకు సమస్యను పరిష్కరించకపోతే హిందూ సంఘాలతో కలిసి మదర్సాను ముట్టడిస్తామని హెచ్చరించారు.

# దాడి చేసి మా పైనే బురద రాజకీయాలు



- అమాయక ప్రజలపై అకారణంగా దాడి చేశారు
- కావాలని కాంగ్రెస్ ను బదునాం చేసేలా బిజెపి నాయకుల తీరు
- బీజేపీ తీరును తీవ్రంగా ఖండించిన సంగెంకలాన్ మాజీ సర్పంచ్ మేఘనాథ్ గౌడ్
- ఘర్షణకు కారుకులెవరో చట్టమే చూసుకుంటుంది
- ఆసుపత్రిలో బాధితులను కలిసిన మాజీ సర్పంచ్

తాండూరు అక్టోబర్ 6 ప్రజాజ్యోతి : వికారాబాద్ జిల్లా తాండూరు మండలం సంగెంకలాన్ గ్రామంలో జరిగిన రెండు వర్గాల ఘర్షణలో తీవ్ర గాయాలకు గురైన బాధితులను సంగెం కలాన్ మాజీ సర్పంచ్ మేఘనాథ్ గౌడ్ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమాయక ప్రజలపై దాడి చేయడమే కాకుండా కావాలని కాంగ్రెస్‌ను బదునాం చేసే కుట్రతో బీజేపీ నాయకులు విమర్శిం చడం తగదన్నారు. గత రెండు రోజుల క్రితం సంగెంకలాన్‌లో జరిగిన దాడి ఘటనలో గాయపడిన బాధితులు ఎరుకల సంతోష్, యాదయ్యలను పరామర్శించడం జరిగిందని చెప్పారు.

రెండు వర్గాల మధ్య జరిగిన దాడిలో బాధితులను పరిమర్శించాల్సింది పోయి బీజేపీ నాయకులు కాంగ్రెస్‌పై బురదజల్లే రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఎంతో కాలంగా గ్రామంలో కులమతాలకు అతీతంగా జీవిస్తున్న అమాయక ప్రజలపై దాడి చేసి భయభ్రాంతులకు గురి చేశారని చెప్పారు. కొందరు వ్యక్తులు కావాలనే దళిత వర్గాలకు చెందిన వారిపై దాడులకు పాల్పడి ప్రశాంతంగా ఉన్న గ్రామంలో అల్లర్లు సృష్టించి శాంతి భద్రతలకు ఆటంకం కలిగించేలా చేస్తున్నరని విమర్శించారు. దళిత వర్గాలకు చెందిన వారిపై మూకుమ్మడిగా దాడులు చేయడమే కాకుండా దీనిని అడ్డం పెట్టుకుని కావాలనే రాజకీయ లబ్ది కోసం మా పైనే విమర్శలు చేయడం తగదు అన్నారు. గొడవలను ప్రోత్సహించే నైజం మాది కాదని కొట్టిపారేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ఇతరుల పైన బురదజల్లే విదంగా రాజకీయాలు చేయడం అలవాటు ఉందని చెప్పారు.

దాడిలో గాయపడి చికిత్స పొందుతూ ఇబ్బందులకు గురైన కుటుంబాలపై కనికరం కూడా లేదా అని ప్రశ్నించారు. ఘర్షణలో ప్రాణాలు పోయి ఉంటే బాధ్యత ఎవరిపై ఉండేదన్నారు. బాధితులపై దాడి చేసిన ఘటనలో నిందితులకు సరైన న్యాయమే జరిగిందన్నారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ నాయకులు కారణం అంటూ రాజకీయాలను జోడించడం మంచిదికాదని హెచ్చరించారు.

## భర్త ఆస్తి కోసం భార్య ఆరాటం

- తాండూర్‌లోని ఇంటిని ఎవరిపైన మార్చవద్దు
- మాదారం గున్నమ్మ మున్సిపల్ కమిషనర్‌కు వినతి






తాండూరు అక్టోబర్ 6 ప్రజాజ్యోతి : భర్త ఆస్తిని కాపాడడం కోసం (కీ శే,మాదారం బల్వంత్ రెడ్డి మొదటి భార్య మాదారం గున్నమ్మ తన భర్త పేరు పై ఉన్న ఇంటిని ఎవరిపైన బదిలీ చేయకూడదని తాండూరు మున్సిపల్ మిషనర్ యాదగిరికీ లిఖితపూర్వకమైన వినతి పత్రాన్ని అందజేశారు. వివరాల్లోకి వెళితే వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం గోపాల్ పూర్ గ్రామానికి చెందిన మాదారం బల్వంత్ రెడ్డికి ఇద్దరు భార్యలు ఉన్నారని మొదటి భార్య గున్నమ్మ చెప్పారు . మొదటి భార్య అయినా మాదారం గున్నమ్మతో పాటు రెండవ భార్యగా మాదారం సుకోచనను పెళ్లి చేసుకున్న బల్వంత్ రెడ్డికి గోపాల్ పూర్‌లో వ్యవసాయ భూమితో పాటు తాండూరు పట్టణంలోని సాయిపూర్‌లో ఓ ఇల్లు ఉనట్లు చెప్పారు. అట్టి ఇంటి నంబర్ 2-1-63/10 సాయిపూర్ లో ఉన్న గిల్లును కాపాడటం కోసం ఎక్కడికైనా వెళ్లడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పారు. మాదారం గున్నమ్మ భర్త బల్వంత్ రెడ్డి గత నెల 14.9-20 25నాడు మరణిం చినాడని చెప్పారు. తన భర్త మరణం హస్తిని సొంతం చేసుకో వడం కోసం బల్వంత్ రెడ్డి రెండవ భార్య మాదారం సుకోచన తనకు తెలియకుండానే ఇల్లును ఆమె పేరుపై మార్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారని గుర్తు చేశారు. తన భర్త పేరుపై ఉన్న ఇల్లును ఎవరి పైన కూడా బదిలీ చేయ కూడదని తాండూరు మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు కూడా చేయడం జరిగిందని చెప్పారు. అవసరం అనుకుంటే కోర్టుకు వెళ్లడానికి కూడా సిద్ధమేనని హెచ్చరించారు.

# సకాలంలో వైద్యం అందక రెండు పాడి గేదెల మృతి

- పాడి రైతుకు రూ.2 లక్షల నష్టం, -ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్





తాండూరు అక్టోబర్ 6 ప్రజాజ్యోతి : అంతుచిక్కని వ్యాధితో బాధప డుతున్న రెండు పాడి గేదెలకు సకాలంలో వైద్యం అందక పోవడం మూలంగానే రెండు పాడి గేదెలు మృతి చెందాయని పాడి రైతు ఆవేదన వ్యక్తపరిచారు. తాండూరు మండలం బెల్కటూర్ గ్రామానికి చెందిన అశోక్ కుమార్ కు జీవనోపాధిగా ఉన్న రెండు గేదెలు అకారణంగా మరణించాయన్నారు. ఇదే యేడాది మార్చిలో సంగారెడ్డి ప్రాంతంలో సుమారు రూ. 2లక్షల 30 వేల రూపాయలతో రెండు గేదెలను కొనుగోలు చేసుకుని జీవనోపాధికి ఆధారంగా పెట్టుకున్నానని చెప్పారు. గత ఆరు నెలల నుంచి ఈ రెండు గేదెల ద్వారా వచ్చే ఆదాయంతో తన కుటుంబ పోషణ సాగుతుందని చెప్పారు. అయితే రెండు, మూడు రోజుల క్రితం నుంచి ఎదో వింత వ్యాధితో బాధపడుతూ అనారోగ్యానికి గురయ్యాయని చెప్పారు. ఇట్టి విషయాన్ని గుర్తిం చిన రైతు పశువైద్యా ధికారులను సంప్రదించిన సరైన విధంగా స్పందించలేదని ఆవేదన వ్యక్తప రిచారు. తాండూరు మండలం చెంగోల్ క్లస్టర్ పరిధిలో ఉన్న అటెండర్ బాలకృష్ణ అనే వ్యక్తి ని సంప్రదించామని అక్కడికి వచ్చిన అటెండర్ తెలిసి తెలియని వైద్యం చేసి చేతులు దులుపుకున్నారని చెప్పారు. ఎదో ఇంజక్షన్ ను గేదెలకు ఇచ్చినట్లు రైతు తెలిపారు. మరుసటి రోజు ఉదయం 11 గంటలకు ఓ గేదె మృతి చెందిందగా మరో గేదె మూత్రం ఎరుపురంగులో రావడంతో ఆందోళనకు గురైన రైతు మళ్లీ చెంగోలు పశువైద్యశాలలో అటెండ ర్ గా పనిచేస్తున్న బాలకృష్ణను సంప్రదించగా స్పందించలేదని చెప్పారు. చివరకు మధ్యాహ్నం 3 గంటలకు రెండో గేదే కూడా మృతి చెందిందని తెలిపారు. తన వద్ద ఉన్న రెండు పాడి గేదెలకు సకాలంలో వైద్యం అందకపోవడం తోనే రెండు పాడి గేదెలు మృతి చెందాయని ఆందోళన వ్యక్తం చేశారు. పశు వైద్యాధికారులు అందుబాటులో లేకపోవడంతో అప్పు చేసి కొనుగోలు చేసిన గేదెలు మృతి చెందడంతో తనకున్న జీవనోపాధిని కోల్పోయానని చెప్పారు. తాను చేసిన అప్పు తీర్చడం కోసం ప్రభుత్వం తనను ఆదుకోవా లని డిమాండ్ చేశారు.

# జిల్లాలో స్థానిక సంస్థలు ఎన్నికలకు పటిష్ట కార్యాచరణ

- 20 జెడ్పిటిసి 227 ఎంపిటిసి స్థానాలకు రెండు దశలలో ఎన్నికలు
- ఈనెల 9 నుంచి నామినేషన్లు
- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ప్రతీక్ జైన్





వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 06(ప్రజాజ్యోతి) : వికారాబాద్ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పేర్కొన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఎన్ఐసి హాలు నందు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, ఏర్పాట్లపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిపిఓలతో కలిసి జిల్లా కలెక్టర్ పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంపిటిసి, జెడ్పిటిసి తో పాటు గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని పేర్కొన్నారు. గ్రామపంచాయితి ఎన్నికలను మూడు విడతలుగా జిల్లాలోని 20 మండలాల్లోని 594 గ్రామపంచాయితీలకు 5058 వార్డులలోని పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని అదే విధంగా 20 జడ్పిటిసి, 227 యంపిటిసి స్థానాల ఎన్నికలను రెండు విడతలలో నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లను సిద్ధం చేయడం జరిగిందని అన్నారు. గ్రామపంచాయితి ఎన్నికలను రెండవ విడతలో కొడంగల్, దౌల్తాబాద్, బొంరాస్ పేట్, దుద్యాల, వికారాబాద్, ధారూర్, మోమిన్ పేట, నవాబ్ పేట్, బంట్వారం, మార్పల్లి, కోట్ పల్లి 11 మండలాల్లోని 288 గ్రామపంచాయితిలలో 2490 వార్డులలో, మూడవ విడతలో పరిగి, పూడూర్, కుల్క చెర్ల, చౌడాపూర్, దోమ, తాండూర్, భాసీరాబాద్, యాలాల్, పెద్దేముల్, 9 మండలాల్లోని 306 గ్రామపంచాయితిలలోని 2568 వార్డులలో ఎన్నికలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జడ్పిటిసి, యంపిటిసి ఎన్నికలను రెండు విడతలలో 594 గ్రామపంచాయితీలలోని ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నోటిఫికేషన్ వెలువడిన నాటి నుండి ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో పటిష్టమైన చర్యలు తీసుకున్నామని, జిల్లాలో మొత్తం ఓటర్లు 6,98, 472 మంది, పురుషులు 3,43,668, మహిళలు 3,54,788, ఇతరులు 16, మొత్తం పోలింగ్ స్టేషన్‌లు 1289, పోలింగ్ లొకేషన్లు 614, మొదటి విడతలో 11 మండలాలు 115, రెండవ విడతలో 09మండలాలు 112, మొత్తం 227 ఏంపిటిసి, జడ్‌పిటిసి స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు 4, రిసిప్షన్ సెంటర్లు 4, స్ట్రాంగ్ రూమ్స్ 3, కౌంటింగ్ సెంటర్స్ 3 ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందుకొరకు 12 జిల్లా నోడల్ అధికారులు, 105 మంది జోనల్ స్థాయి అధికారులు, 45 ఫ్లయింగ్ స్క్వార్డ్ టీం లు, 59 సిట్టింగ్ స్క్వేడ్స్ టీంలు, 20 యంసిసి బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల జరిగిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వెంటనే ఎన్నికలు జరిగే గ్రామీణ ప్రాంతాలలో అమలులోకి రావడం జరుగుతుందని అన్నారు. ఎం.సి.సి నిబంధనల ప్రకారం తీసుకోవాల్సిన చర్యలను చేపట్టీ మండల అధికారులు రిపోర్ట్ అందించాలని అన్నారు. మండల కేంద్రాలలో నామినేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేస్తామన్నారు. నామినేషన్ల స్క్రూటినీ, ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు ప్రక్రియ పై సిబ్బందికి శిక్షణ అందించాలని అన్నారు. పోలింగ్ రోజు పాటించాల్సిన నిబంధనల, విధుల పై అధికారులకు ముందుగానే సమగ్ర అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్స్ చౌదరి, డిపిఓ జయసుధ తదితరులు పాల్గొన్నారు.

## శంభీపూర్ కృష్ణ పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ నేతల ఘన సన్మానం



కుత్బుల్లాపూర్ అక్టోబర్ 6(ప్రజాజ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పుట్టినరోజు పర్వదిన సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజి మంత్రి మల్లారెడ్డి, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, మాధవరం కృష్ణ రావు, లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, తదితరులు.

## కట్టెల కని వెళ్లి శవమై తేలిన యువకుడు



యాలాల్ అక్టోబర్ 6 ప్రజాజ్యోతి : యాలాల మండలం గ్రామానికి చెందిన ఓ యువకుడు కట్టెలకు వెళ్లి షో మై తేలిన సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది ఎస్సై విట్టల్ రెడ్డి తెలిపిన ప్రకారం పట్ల నరసమ్మ వీరికి ముగ్గురు సంతానం ఇద్దరు కొడుకులు ఒక కుమార్తె చిన్న కుమారుడు పకీరప్ప వయసు 16 సంవత్సరాలు ఈనెల మూడో తేదీన సాయంత్రం కట్టెల కోసంవెళ్లడం జరిగింది తిరిగి రాకపోవడంతో నాలుగో తేదీన తల్లిదండ్రులు యాలాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు శివసాగర్ ప్రాజెక్టు సమీపంలోని కాగ్న నదిలో శవమై తేలగా ఇది గమనించిన స్థానికులు యాలాల పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా యాలాల గ్రామానికి చెందిన పక్కిరప్పగా గుర్తించారు ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు సమాచారం అందించడం జరిగింది. ఈ శవాన్ని నదిలో నుండి బయటకు తీసే సమయంలో యాలాల ఎస్సై విట్టల్ రెడ్డి మానవత్వాన్ని చాటుకుని మృతదేహాన్ని బయటికి తీసుకొచ్చేందుకు కృషి చేశారు పోస్ట్ మాస్టర్ నిమిత్తం తాండూరు జిల్లా ఆసుపత్రికి తరలించారు తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుగుతున్నట్లు ఆయన తెలిపారు.

## బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా కార్యాలయంలో కాంగ్రెస్ బాకీ కార్డు ఉద్యమంపై కీలక సమావేశం



కుత్బుల్లాపూర్ అక్టోబర్ 6(ప్రజాజ్యోతి) : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన నయవంచక హామీలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు "బాకీ కార్డు ఉద్యమం"ను మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా చేపట్టాలని నిర్ణయించారు.ఈ నేపథ్యంలో మేడ్చల్ బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు ఆధ్వర్యంలో పార్టీ ప్రజా ప్రతినిధులు, ముఖ్యనాయకులు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి మల్లా రెడ్డి, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణరావు ,వివేకానంద గౌడ్, బండారి లక్ష్మా రెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి అలాగే మాల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి లతో పాటు జిల్లా ముఖ్యనాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీలను పూర్తిగా మోసం చేసిందని, ప్రజలను మభ్యపెట్టిందని విమర్శించారు.ప్రజల పట్ల ఈ కాంగ్రెస్ మోసపూరిత వైఖరిని,వంచనను బయటపెట్టడానికి బీఆర్ఎస్ పార్టీ "బాకీ కార్డు" రూపంలో ప్రజల్లోకి వస్తోందని పేర్కొన్నారు.

## ప్రమాదకరంగా అల్మాస్ గూడ, గుర్రం గూడా ప్రధాన రహదారి

- ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు.....



బాలాపూర్ అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి) : బాలాపూర్ అల్మాస్ గూడ, గుర్రం గూడ ప్రధాన రహదారిపై అండర్ గ్రౌండ్ డ్రైనేజి ప్రమాదకరంగా దర్శనమిస్తుంది. గత కొద్ది రోజుల క్రితం రహదారిపై ఏర్పడిన పెద్ద రంధ్రం ద్వారా మురుగు నీరు రోడ్‌పై పారుతుండ తో కాలనీవాసులు స్థానిక ప్రజలు రాకపోకలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు నవారు మల్లారెడ్డి కాలనీవాసులతో కలిసి సమస్యను పరిశీలించారు. అనంతరం స్థానిక మున్సిపల్ కమిషనర్ సరస్వతికి ఫిర్యాదు చేయగా ఆమె స్పందిస్తూ త్వరలోనే మరమ్మతులు నిర్వహించేందుకు సంబంధిత అధికారులను ఆదేశిస్తామని హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నవారు మల్లా రెడ్డి , గోలి రంజిత్ రెడ్డి, కాలనీవాసులు రూపచారి సందీప్ రెడ్డి, చెవుల శ్రీను, రాజశేఖర్, గాంధీ నాయక్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం - వోట్ చోరీని అడ్డుకుందాం

- శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి జగదీశ్వర్ గౌడ్






శేరిలింగంపల్లి, అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి): టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకు శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ పోరాటం.. సోమవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ అగ్రనేత,పార్లమెంట్ సభ్యుడు రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు,ప్రజాస్వామ్య పరిరక్షణకు నిదర్శనంగా దేశవ్యాప్తంగా వోట్ చోరీ వ్యతిరేక కార్యక్రమం ను కాంగ్రెస్ పార్టీ ఘనంగా నిర్వహిస్తోందని,అందులో భాగంగా తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు సాగుతున్నామని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాలని, ప్రతి ఓటు పవిత్రమైనదని, ప్రజల హక్కులను హరించే ఓటు చోరీ వంటి చర్యలను అరికట్టాలని పిలుపునిచ్చారు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడాలంటే ఓటు హక్కు కాపాడబడాలని,ప్రతి పౌరుడు తన ఓటును స్వేచ్ఛగా వినియోగించే హక్కు కలిగి ఉన్నాడని,ప్రజల్లో అవగాహన కల్పించే ర్యాలీలు,చర్చావేదికలు,బహిరంగ సభల ద్వారా ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రజలకు వివరించలని,ప్రజల ఓటు విలువను మోసం చేసే ఏ చర్యకూ కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, యువత, మహిళా నాయకులు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం చేసిన అనుచిత వాక్యాలను ఖండించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

ఎండపల్లి, సెప్టెంబర్ 6 (ప్రజాజ్యోతి)
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో ఇన్‌చార్జి మంత్రులు మీడియా సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ఆలస్యంగా హాజరైన ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈ క్రమంలో సభలో మనకు టైం అంటే తెలుసు.. జీవితమంటే తెలుసు.. వారికేం తెలుసు ఆ..దున్నపోతు గానికి' అంటూ సహచర మంత్రిని ఉద్దేశించి రవాణా శాఖ మంత్రి పొన్నం



ప్రభాకర్ అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఎండపల్లి మండలంలోని రాజారాంపల్లి స్వామి వివేకానంద కూడలిలో %వీ¬రూ% ఉమ్మడి వెల్గటూర్ మండలం అధ్యక్షులు చెన్న కుమారస్వామి ఆధ్వర్యంలో నిరసన తెలుపుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వాక్యాలను ఖండించారు.అనంతరం వారు మాట్లాడుతూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను అవమంచినట్లు కాదు దళిత జాతిని అవమానించే విధంగా మాట్లాడారని మండిపడ్డారు.మాదిగ జాతికి డబ్బులు, పదవులు ముఖ్యం కాదు, ఆత్మ గౌరవమే ముఖ్యమని అన్నారు .24 గంటల లోపల మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాదిగ జాతికి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ఆ క్షమాపణలు చెప్పని యెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టి దిష్టి బొమ్మలు దహనం చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే ఇంటి ముట్టడికి కూడా వెనకదామని వాఖ్యానించారు.ఈ కార్యక్రమంలొ %వీ¬రూ% జిల్లా ప్రధాన కార్యదర్శి మోకెనపల్లి సతీష్, %వీ¬రూ% సీనియర్ నాయకులు మంతెన లక్ష్మణ్,తాడూరి హన్మయ్య గ్రామ శాఖ అధ్యక్షులు సుంకే తిరుపతి, లింగంపెల్లి నవీన్, సీపెల్లి సాగర్, ప్రవీణ్, వినోద్,రాజేందర్, శ్రీనివాస్, అరుణ్, రిషి తదితరులు పాలొగొన్నారు.

## ఏపీపీ, ఆహ్వానితులకు బార్ అసోసియేషన్ సత్కారం

వేములవాడ, అక్టోబర్ 6, (ప్రజాజ్యోతి):
వేములవాడ సబ్ కోర్ట్ ఏపీపీ అవధూత రజనీకాంత్, బార్ అసోసియేషన్ ప్రత్యేక ఆహ్వానితులుగా నియమింపబడ్డ కే. విద్యాసాగర్ రావు, లక్ష్మారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, గోగికారి శ్రీనివాస్ లను బార్ అసోసియేషన్ హాల్లో సోమవారం శాలువాలతో



ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షులు గుడిసె సదానందం, సబ్ కోర్ట్, జెసిజె కోర్టు ఏపీపీలు బొడ్డు ప్రశాంత్ కుమార్, పుప్పాల భాను కృష్ణ, సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, గుండ రవి, పిట్టల భూమేష్, కే విద్యాసాగర్ రావు, పొత్తూరు అనిల్ కుమార్, కటకం జనార్ధన్, పెంట రాజు, క్రాంతి కుమార్, రేగుల రాజ్ కుమార్, మనోహర్,అనిల్ ,మధు , శ్రీకాంత్, జెట్టి శేఖర్,జనార్ధన్ ,మల్లేష్ , మహేష్ మహిళా న్యాయవాదులు జక్కుల పద్మ, అన్నపూర్ణ, బూర సరిత తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 8న టాస్క్ కేంద్రం వద్ద జాబ్ మేళా నిర్వహణ

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), అక్టోబర్ -06:
జిల్లాలోని నిరుద్యోగ యువకులకు టెలి పెర్ఫార్మెన్స్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ లో ఉద్యోగాలు కల్పించుటకు అక్టోబర్ 8న బుధవారం రోజున ఎంపీడీవో ఆవరణలోని టాస్క్ కేంద్రం వద్ద జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. టెలి పెర్ఫార్మెన్స్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ లో కస్టమర్ సర్వీస్ అసోసియేట్ కాంటెంట్ మోడరెటర్ ,అనలిస్ట్ పోస్ట్ లు ఖాళీలు ఉన్నాయని, ఈ పోస్టులకు ఏదైనా డిగ్రీ, బీటెక్ లేదా పిజీ ఉత్తీర్ణత సాధించి ఉండాలని, స్త్రీ పురుషులు దరఖాస్తు తీసుకువచ్చని, అభ్యర్థుల వయస్సు 18 నుండి 35 సంవత్సరాల లోపు ఉండాలని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు అక్టోబర్ 8న సంబంధిత సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో పాటు రేస్ యుమ్ తీసుకొని పాత ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గల టాస్క్ సెంటర్ నందు నిర్వహించే జాబ్ మేళా లో హాజరు కావాలని మరిన్ని వివరాలకు 9059506807 నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆ ప్రకటనలో తెలిపారు.



## ఎన్.సి.డి. న్యూ యాప్ పైన ఎం.ఎల్ .హెచ్ .పి. లకు అవగాహన

### జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పైన సమీక్ష

### పెద్దపల్లి జిల్లా డి. ఎం. ఎచ్.ఓ. డా.వాణి శ్రీ

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), అక్టోబర్ 6:
సమగ్ర జిల్లా అధికారుల కార్యాలయ సముదాయం లోని మినీ సమావేశ మందిరం నందు మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ లకు తెలంగాణ నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ ప్రోగ్రాం యాప్ నిర్వహణ పైన శిక్షణ కార్యక్రమముతోపాటు ఎన్.సి.డి ( అసంక్రామిక వ్యాధులు) కార్యక్రమం పై సమీక్ష నిర్వహించామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి. వాణిశ్రీ అని అన్నారు. ఈ సందర్భంగా డిఎం హెచ్ ఓ మాట్లాడుతూ ఈ శిక్షణ యందు ఎన్.సి.డీ స్క్రీనింగ్ నిర్వహించినప్పుడు కేసుల వివరాల నమోదు, పరీక్షల వివరాలు , చికిత్స, రెఫరల్ వివరాలను ఫాలో అప్ చేసిన వివరాలు ఇందులో నమోదు చేస్తారని అన్నారు. జాతీయ అసంక్రామిక వ్యాధుల నివారణ కార్యక్రమంలో 12 రకాల ప్రోగ్రాం లు నిర్వహిస్తామని అన్నారు. అందులో ఎన్. సి.డి, పాలియాటివ్ కేర్, ఎల్డర్లీ కేర్, టొబాకో, అయోడిన్ , క్లైమేట్ చేంజ్, మెంటల్ హెల్త్ ప్రోగ్రామ్ లాంటివి



నిర్వహిస్తారన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీ ని ప్రభుత్వ దావఖానా లో ప్రసవం అయేలాగా ప్రోత్సహించాలని ఆదేశించారు. ప్రతి క్షయ వ్యాధి గ్రస్తులను మందులను సక్రమంగా వాడేవిదంగా చూడాలని అన్నారు. ఇంటింటికి జ్వరాల సర్వే చేసి చికిత్స అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డా.ఆర్.రాజమౌళి, డా. బి. శ్రీరాములు, డా. కె. వి. సుధాకర్ రెడ్డి, డా. బి. కిరణ్ కుమార్ లు, ఎన్. సి.డీ. జిల్లా కోఆర్డినేటర్ లు ఎ . మధుసూదన్, టి. రాజేశం, జిల్లా డేటా మేనేజర్ మహీందర్ మరియు ఎం. ఎల్. హెచ్. పి.లు పాల్గొన్నారు.

## ఖని లో న్యాయవాదుల ధర్నా,ర్యాలీ

గోదావరిఖని , అక్టోబర్ 6(ప్రజా జ్యోతి)

గోదావరిఖనికి చెందిన న్యాయవాది గుళ్ళ రమేష్ పై కొంతమంది దాడి చేయడాన్ని నిరసిస్తూ ఖని బార్ అసోసియేషన్ ఆందోళనకు దిగింది.సోమవారం న్యాయవాదులు స్థానిక కోర్టు ఎదుట ధర్నా నిర్వహించారు.అనంతరం న్యాయవాదులు కోర్టు నుంచి స్థానిక ప్రధాన చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ నిత్యం న్యాయం కోసం పరితపించే న్యాయవాదులపై పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలో బీరు సీసాలతో దాడి చేయడం దారుణమన్నారు.రోజురోజుకు న్యాయవాదులపై దాడులు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.దాడులకు పాల్పడ్డ నిందితులను అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు.వెంటనే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.బార్



అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్ సంయుక్త కార్యదర్శి ముచ్చకుర్తి కుమార్,క్రీడా,సాంస్కృతిక కార్యదర్శి ఎరుకల ప్రదీప్ కుమార్,ఉపాధ్యక్షులు దేశెట్టి అంజయ్య,సీనియర్ కార్యవర్గ సభ్యులు పంగ శంకర్,కార్యవర్గ సభ్యులు పులిపాక రాజ్ కుమార్,న్యాయవాదులు బల్మూరి అమరేందర్ రావ్, మేడ చక్రపాణి,చందాల శైలజ,పెట్టం శ్రీనివాస్,గోశిక ప్రకాష్,కోసన శ్రీనివాస్,వేల్పుల అరుణ్ కుమార్ యాదవ్,అవినాష్,వెంకటేష్,సుజాత రేష్మ,తిలక్ పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలందించాలి

### జిల్లా వైద్యాధికారి డా. రజిత

తంగళ్ళపల్లి అక్టోబర్ 6:(ప్రజా జ్యోతి)
ప్రజలకు మెరుగైన సేవలందించాలని



రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్యాధికారి డా. రజిత పేర్కొన్నారు. తంగళ్ళపల్లి మండలంలోని చీర్లవంచ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాజరు రిజిస్టర్ ను పరిశీలించి కేంద్ర ఆరోగ్య పథకాల పలు రికార్డులను తనిఖీ చేశారు. రక్త పరీక్ష ల్యాబ్ ను పరిశీలించి సకాలంలో జిల్లా కేంద్ర తెలంగాణ ల్యాబ్ కు పంపించాలని ఆదేశించారు. 0-5 సంవత్సరాల వ్యాధి నిరోధక టీకాల నిల్వలను పరిశీలించి కోల్డ్ చైన్ 2 నుండి8 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఐఎల్ఆర్ వ్యాక్సిన్ నిల్వలో ఓపివి, ఎం ఆర్, బీసీ జీ, జీవ్, రోటా, డీపీటీ, టీడీ, ఐ పీవీ, పెంటా, పీసీవీ, హైప టైటిస్- బీ, మందుల నిల్వలను పరిశీలించి క్రమ పద్ధతిలో వ్యాక్సిన్ నిల్వ చేయాలని ఫార్మసీ ఆఫీసర్ ను ఆదేశించారు. చీర్లవంచ ప్రాథమిక కేంద్ర వైద్యాధికారికి డాక్టర్ శరణ్యకి దిశ నిర్దేశం చేశారు.ఖ

## విద్యార్థులకు రిఫ్రెష్మెంట్స్కు ప్రైమరీ టీచర్ సహాకారం

మంథని, అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి) :

విద్యార్థులకు రిఫ్రెష్మెంట్కు ప్రైమరీ టీచర్ సహాకారం అందించిన నాణ్యమైన విద్యసేవ మండలంలోని అరెంద జెడ్పీహెచ్ఎస్ స్కూల్ లో జరిగింది. అరెంద గ్రామానికి చెందిన ప్రైమరీ స్కూల్ టీచర్, సమతా గ్రంథాలయ నిర్వాహకురాలు చందనగిరి ప్రమీల పదవ తరగతి విద్యార్థుల స్టడీ చేసిన అవర్స్ సోమవారం నుండి ప్రారంభం కావడంతో ఆరెంద జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన రిఫ్రెష్మెంట్ కార్యక్రమంలో విద్యార్థులకు అలసటను పోగొట్టి ఉత్సాహంగా చదువుకునేందుకు పళ్ళు, పల్లిపట్టిలు, రూ.వెయ్యి నగదును పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు సువార్తకు అందజేశారు. ఈ



కార్యక్రమంలో ఉపాధ్యాయులు గియాసుద్దీన్, శ్రీవాణి, శ్రీలత, అమన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ టీచర్ గియాసుద్దీన్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి భవిష్యత్తులో ఉన్నత స్థానాలు దక్కించుకోవాలని సూచించారు. విద్యార్థుల అభ్యున్నతికి తోడ్పడే అవకాశం దొరకడం తన అదృష్టమని ప్రమీల టీచర్ తెలిపారు.

స్థానిక నాయకులు ఆస్తాపురం రమేష్,ఎండి చాంద్,ఊరడి లత,అస్తపురం తిరుమల,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,పర్వతం మల్లేశం,ఆవూరి లత,వారాల నర్సింగం,లక్కెపెల్లి మల్లేశం,మ్యాక శ్రీనివాస్,దుబ్బుల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం

కరీంనగర్ , అక్టోబర్ 06, (ప్రజాజ్యోతి)
అర్హులైన లబ్దిదారులకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.రేకుర్తి లోని లక్ష్మి నరసింహ కాలనీలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారుడు మహమ్మద్ అబ్దుల్లా ఇల్లు నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేస్తామని రానివారు ఎవ్వరు ఆందోళన చెందవద్దని రెండో విడతలో అవకాశం వస్తుందని పేర్కొన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన ప్రతి హామీ నెరవేర్చాలని చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు.భూమి లేని నిరుపేదలకు గాంధీ నగర్ లోని డబుల్ బెడ్రూమ్ ఇండ్లు పూర్తి చేసి కొంతమందికైనా ఇచ్చి ఆదుకుంటామని నరేందర్ రెడ్డి అన్నారు. నూతనంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులు మొదలు పెట్టిన మహమ్మద్ అబ్దుల్లాకు శు భాకాంక్షలు తెలిపి మిఠాయి తినిపించారు.ఈ కార్యక్రమంలో




## 22 నెలల గ్యారెంటీ బాకీతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

### - మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

రామగిరి, అక్టోబర్ 6 (ప్రజాజ్యోతి)

22 నెలల గ్యారెంటీ బాకీతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. అధికారం కోసం ఆరు గ్యారెంటీలు, 420 హామీల పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ 22 నెలల ప్రజలకు బాకీ పడిందని తీవ్రస్థాయిలో విమర్శించారు. బీఆర్ఎస్



వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో సోమవారం కాంగ్రెస్ బాకీ కార్డులను గడపగడపకు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద రోజుల్లో హామీలు నెరవేర్చుతామని చెప్పి 22 నెలలు గడిచినా ఒక్క హామీ అమలు చేయలేదని తెలిపారు. వృద్ధులు, వికలాంగులు, మహిళలకు ఇవ్వాల్సిన పింఛన్లు, రూ.2500లు, తులం బంగారం వంటి పథకాలన్నీ బాకీగా ఉన్నాయని గుర్తుచేశారు. గత ఎన్నికల సమయంలో ఇంటింటికి గ్యారెంటీ కార్డులు ఇచ్చి ప్రజలను నమ్మబలికిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు మళ్లీ ఓట్లు అడగడానికి వస్తే, ముందుగా బాకీ తీర్చండి, తర్వాతే ఓట్లు అడగండి అని నిలదీయాలని మధూకర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ మాయమాటలకు మరోసారి నమ్మకం పెడితే ప్రజలు మళ్లీ మోసపోతారని ఆయన హెచ్చరించారు. ఆయనతో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంకేశి.రవీందర్ తో పాటు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## న్యూఇండియా పార్టీ"కి షోకాజ్ నోటీస్ జారీ

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), అక్టోబర్ -06:

న్యూఇండియా పార్టీకి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి షోకాజ్ నోటీసు జారీ చేసినట్టు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. భారత రాజ్యాంగం ప్రకారం 324, ప్రజా ప్రతినిధి చట్టం 1951, సెక్షన్



29-ఎ ప్రకారం రిజిస్టర్డ్ పార్టీ విధిగా నియామక ఆడిట్ అకౌంట్స్ సమర్పించాలని, అయితే న్యూఇండియా పార్టీ 2021-22, 2022-23, 2023-24 సంవత్సరాల ఆడిట్ అకౌంట్స్ వివరాలను సమర్పించకపోవడం వల్ల షోకాజ్ నోటీసు జారీ చేయడం జరిగిందన్నారు.ప్రతి పార్టీ వార్షిక ఆడిట్ అకౌంట్స్ రిపోర్ట్, ఎన్నికల ఖర్చులకు సంబంధించిన వివరాలను ప్రతియేటా సమర్పించడం తప్పనిసరి అని, సమర్పించకపోయిన పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా షోకాజ్ నోటీసును ఇచ్చామని, పార్టీ అధికారి లేదా ప్రతినిధి నిర్దిష్ట సమయం లోపు సమాధానం ఇవ్వాలని పేర్కొన్నారు. తమ సమాధానం ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని, స్పందించకపోతే గుర్తింపు రద్దు చేసే అవకాశముందని కలెక్టర్ స్పష్టం చేశారు.ఇప్పటి వరకు వివరణ ఇవ్వకుండా వున్న ప్రకటనలను దృష్టిలో పెట్టుకుని న్యూఇండియా పార్టీకి ఈ షోకాజ్ నోటీసు జారీ చేయబడిందన్నారు. పార్టీ గుర్తింపునకు సంబంధించిన వివరణకు తదుపరి దశల్లో తగిన చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## న్యాయ సహాయ క్లినిక్ ప్రారంభం.

రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 6 (ప్రజాజ్యోతి )
జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, రాజన్న సిరిసిల్ల ఆధ్వర్యంలో న్యాయ సహాయ క్లినిక్‌ను డి-అడిక్షన్,రిహాబిలిటేషన్ సెంటర్, బస్తీ ఆసుపత్రి, రాజీవ్ నగర్, సిరిసిల్లలో సోమవారం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి, సీనియర్




సివిల్ జడ్జి రాధిక జైస్వాల్ తెలియజేశారు.ఈ సందర్భంగా రాధిక జైస్వాల్ మాట్లాడుతూ సభ్య కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికర సంస్థ, హైదరాబాద్ ఆదేశాలతో, జిల్లా ప్రధాన న్యాయమూర్తి .పి.నీరజ మార్గదర్శకత్వంలో, డి ఎం అండ్ హెచ్ ఓ .రజిత సమన్వయంతో మరియు పోలీస్ సూపరింటెండెంట్ .గీతే మహేష్ బాబాసాహెబ్ అనుమతితో న్యాయ సహాయ క్లినిక్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ. చింతోజు భాస్కర్, లోక్ అదాలత్ సభ్యులు, శ్రీ.ప్రవీణ్, మానసిక వైద్య నిపుణులు, శ్రీ. మణివర్మ, మెడికల్ ఆఫీసర్, ఈ. స్వాతి, నర్సింగ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో దీక్ష, అన్న ప్రసాద వితరణ

సత్తుపల్లి అక్టోబర్06(ప్రజా జ్యోతి )

సత్తుపల్లి పట్టణంలో కొలువై ఉన్న శ్రీ హరిహరాత్మజ అయ్యప్ప స్వామి దేవాలయం నందు ఈరోజు 76 మంది భక్తులు అయ్యప్ప దీక్ష మాలాధారణ చేసారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున గం5.00



నుంచి గణపతి హెూమం అయ్యప్పస్వామి పంచామృత అభిషేకం నిర్వహించి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ వెంకట సురేష్ ఆచార్యులు భక్తులకు మాలాధారణ చేసారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో అధ్యక్షులు శ్రీ దోసపాటి అమరలింగేశ్వర రావు అధ్యక్షతన నిర్వహించిన కమిటీ సమావేశంలో అక్టోబర్ 16వ తేదీ నుంచి నవంబర్ 30వ తేదీ వరకు దీక్షా దారులకు అన్న ప్రసాదం (బిక్ష) ఏర్పాటు చేయిటకు తీర్మానం చేయడమైనది. ఈ సమావేశంలో ఆలయ ప్రధాన కార్యదర్శి బొఃతు శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు ద్రోణంరాజు మల్లిఖార్జునశర్మ, మాజీ అధ్యక్షులు వందనపు సత్యనారాయణ సభ్యులు రావి నాగేశ్వరరావు, మామిళ్ళపల్లి హరిబాబు, దురిశేటి శ్రీనివాస్, గుడిమెట్ల సోమేశ్వరరావు, ఇమ్మనేని శ్రీనివాస్, పోలిశెట్టి శ్రీ శివకుమార్ పాల్గొన్నారు.

## మేడిది కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి అక్టోబర్06(ప్రజా జ్యోతి)

పట్టణంలోని రాజపాపయ్య హాస్పిటల్ రోడ్ లో మేడిది వెంకట సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినారు. సోమవారం ఆయన దశదినకర్మ కావడంతో, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్



మట్టా రాగమయి దయానంద్ వారి స్వగృహానికి వెళ్లి సత్యనారాయణ చిత్రపటానికి పూల మాలలు వేసి,ఘన నివాళి అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని, కుటుంబ సభ్యులకు సంతాపం,సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు,కమల్ పాషా, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పల్లవి కి భారతియా స్టేట్ బ్యాంక్ ఖమ్మం రీజియన్ అభినందనలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ప్రోగ్రామింగ్ లో అల్ ఇండియా ట్రేడ్ టాపర్ గా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా జాతీయ



అవార్డు అందుకున్న ఖమ్మ జిల్లా,ఆరెంపుల గ్రామానికి చెందిన కుమారి తల్లూరి పల్లవి ని, అమ్మ నాన్న లకు స్వగ్రామం లో సత్కారం అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో చిఫ్ మేనేజర్స్ వెంకటేశ్వర్లు, శ్రీ లక్ష్మి, బ్రాంచ్ మేనేజర్స్ షేక్ ఇబ్రహీం, ఉదయ్, చేతన్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎర్రగుంట ఆసుపత్రిలో రెండు సాధారణ కాన్పులు విజయవంతం

అన్నపురెడ్డిపల్లి,అక్టోబర్ 6, ప్రజా జ్యోతి:

అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఉదయం తక్కువ వ్యవధిలోనే రెండు సాధారణ కాన్పులు విజయవంతంగా నిర్వహించారు. గుంపెన పంచాయతీ పరిధిలోని హెచ్ కాలనీ, కొండాయిగూడెం గ్రామాలకు చెందిన గర్భిణీ





స్త్రీలు డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో ప్రసవించారు. తల్లి, శిశువులు క్షేమంగా ఉన్నారని వైద్య సిబ్బంది తెలిపారు.

ఈ సందర్భంగా వైద్యురాలు ప్రియాంక మాట్లాడుతూ ః "మన ఆసుపత్రిలో నిపుణులైన సిబ్బంది రాత్రి పగలు తేడా లేకుండా గర్భిణీ స్త్రీలకు సమయానుకూల వైద్యం అందిస్తున్నారు. సాధారణ కాన్పుల సంఖ్య పెరుగుతుండటంతో ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలపై విశ్వాసం పెంచుకోవాలి. ఆధునిక సదుపాయాలు, తగిన మందులు, వైద్య పరికరాలు మా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని" తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్ సత్యావతి, పబ్లిక్ హెల్త్ నర్స్ ఎస్తేరు రాణి, ఆయా లక్ష్మి పాల్గొన్నారు. స్థానికులు ఎర్రగుంట ప్రభుత్వ ఆసుపత్రి సేవలను ప్రశంసించారు.

## ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులు జిల్లా అధికారులు తమ వద్ద పెండింగ్ లేకుండా చూడాలని, దరఖాస్తులను వెంట వెంటనే పరిష్కరించాలని అన్నారు.ఖమ్మం నగరం వినోబా నవోదయ కాలనీవాసులు హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం భూదాన యజ్ఞ బోర్డు ఇచ్చిన స్థలంలో నివాసాలు ఏర్పరచుకున్న పేద ప్రజలకు విద్యుత్, మంచినీటి వసతి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ డి విభాగంకు రాస్తూ ప్రతిపాదనలను సమర్పించాలని కలెక్టర్ అన్నారు.మధిర మండలానికి చెందిన ఊటుకూరు రూతమ్మ, తమకు ప్రభుత్వం ఇచ్చిన ఎకరం భూమికి పట్టా పాస్ పుస్తకం జారీ చేసి రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ మధిరకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.వైరా మండలం బ్రాహ్మణపల్లికి చెందిన ఎం. రాధ తమకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటిని



బేస్మెంట్ వరకు నిర్మించుకున్నామని గ్రామంలో ఉన్న మిగతా లబ్ధిదారులకు డబ్బులు వచ్చాయని, 2 నెలలు గడిచిన తనకు బిల్లు డబ్బులు రాలేదని ఇందిరమ్మ మొదటి బిల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.వేంసూరు మండలం మర్లపాడు గ్రామానికి చెందిన భీమిరెడ్డి పుల్లారెడ్డి ఎన్టీఆర్ కాలువ మధ్యలో సంచార జాతులకు చెందిన సొంత స్థలాల్లో దేరాలు వేసుకొని నివాసం ఉంటున్నారని, వారికి అవసరమైన డ్రైనేజీ, విద్యుత్ సరఫరా, ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పంచాయతీ రాజ్ ఏఈకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.సత్తుపల్లి మండలానికి చెందిన నాగమణి తనకు ఒంటరి పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## నిర్విరామ సేవలకు ప్రత్యేక కృతజ్ఞతలు

- **జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ**
- **ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ నేపథ్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా రెవెన్యూ అధికారిణి**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ప్రజలకు నిర్విరామంగా సేవలు అందించిన సిబ్బందికి జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా రెవెన్యూ అధికారిణి, కలెక్టరేట్ సమావేశ మందిరంలో సెప్టెంబర్ నెలలో పదవీ విరమణ పొందిన సిబ్బంది కోసం సోమవారం ప్రజావాణి అనంతరం ఏర్పాటు చేసిన రిటైర్మెంట్ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.బీసి అభివృద్ధి శాఖ పరిధిలో సహాయ బీసి అభివృద్ధి అధికారిగా పని చేసిన ఎం. ఈదయ్య, వెటర్నరీ శాఖలో ఆఫీస్ సబార్డినేట్ జి.సావిత్రి పదవీ విరమణ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ మాట్లాడుతూ పదవీ విరమణ జీవితంలో చాలా కీలకమైన ఘట్టమని, మనకు గుర్తింపు ఉద్యోగం నుంచి లభిస్తుందని అన్నారు. 30 సంవత్సరాలకు పైగా ప్రభుత్వ రంగంలో సేవలు అందించడం చాలా గొప్ప విషయమని, ప్రజలకు వివిధ రంగాలలో దశాబ్దాల కాలంగా సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులకు, వారి



కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా పదవి విరమణ పొందిన సహాయ బిసి అభివృద్ధి అధికారి ఎం.ఈదయ్య మాట్లాడుతూ బీసీ అభివృద్ధి శాఖలో హాస్టల్ సంక్షేమ అధికారిగా విధులలో చేరి నేడు సహాయ బిసి అభివృద్ధి అధికారిగా 5 సంవత్సరాల నుంచి పని చేస్తూ నేడు పదవి విరమణ పొందడం సంతోషంగా ఉందని అన్నారు.హాస్టల్స్ నిర్వహణ, తనిఖీ, వివిధ సంక్షేమ పథకాల అమలులో బీసీ అభివృద్ధి అధికారి సూచనలు మేరకు పనిచేయడం జరిగిందని అన్నారు. విధి నిర్వహణలో తనకు సహకరించిన అధికారులకు, తోటి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.వెటర్నరీ శాఖలో ఆఫీస్ సబార్డినేట్ గా పదవీ విరమణ పొందిన జి. సావిత్రి మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా తాను వెటర్నరీ శాఖలో పని చేస్తున్నానని, తనకు సహకరించిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అనంతరం డిఆర్ఓ పదవీ విరమణ పొందిన వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జి.జ్యోతి,వెటర్నరీ అధికారులు,సిబ్బంది,సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీనీ ఓడించడానికి కలిసి వచ్చే పార్టీలతో సిపిఎం పొత్తు

### రాజకీయ విధానానికి లోబడే స్థానిక ఎన్నికలలో పొత్తులు

### బలమైన స్థానాల్లో సిపిఎం ఒంటరిగా పోటీ

### విలేకర్ల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు

కొత్తగూడెం,అక్టోబర్ 6 (ప్రజాజ్యోతి):

బిజెపికి వ్యతిరేకంగా కలిసివచ్చే వామపక్ష ప్రజాతంత్ర లౌకిక పార్టీలతో స్థానిక ఎన్నికల అవగాహన కుదుర్చుకుంటామని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ



వెంకటేశ్వర్లు వెల్లడించారు. మంచి కంటి భవన్లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ కొంత గందరగోళంగా ఉందని అయినప్పటికీ ఎన్నికల కమిషన్ ఇచ్చిన షెడ్యూల్ ఆధారంగా ఎన్నికలకు సిద్ధమవుతున్నట్లు తెలియజేశారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన షెడ్యూల్ కూడా గందరగోళానికి దారితీసిందని ఆరోపించారు. ఎంపీటీసీ, జడ్పిటిసి మరియు సర్పంచ్ ఎన్నికలకు ఒకే షెడ్యూల్ ఇవ్వడం వలన గందరగోళం నెలకొనే పరిస్థితి ఉందని దీనిపై పునరాలోచించి ఒక ఎన్నిక పూర్తయిన తర్వాత మరొక ఎన్నికకు వెళ్లాలని ఆయన సూచించారు. బీసీ రిజర్వేషన్ అంశం కోర్టులో ఉన్నప్పటికీ తీర్పు వెళ్ళడైన సందర్భంలో ప్రభుత్వం ఎన్నికలు నిర్వహిస్తే ఎన్నికలకు తమ సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

బీజేపీనీ ఓడించడానికి కలిసి వచ్చే పార్టీలతో పొత్తు పెట్టుకుని స్థానిక ఎన్నికల్లో ముందుకు వెళ్తామని అన్నారు.బీజేపీ తో అధికార భాగస్వామిగా ఉన్న ఏ పార్టీతో కూడా పొత్తు ఉండదని స్పష్టం చేశారు.భద్రాద్రి జిల్లాలో 120 సర్పంచ్, 80 ఎంపీటీసీ, 8 ఎంపీపీ, 6 జడ్పీటీసీ స్థానాల్లో పోటీ చేయాలని అనుకుంటున్నామని ఈ ప్రతిపాదనకు ఒప్పుకునే పార్టీతో కలిసి పోటీ చేస్తామని, లేకుంటే తమకు బలం ఉన్న స్థానాల్లో ఒంటరిగా పోటీ చేస్తామని తెలిపారు. పొత్తు ఉన్న లేకున్న సిపిఎం బలంగా ఉన్న స్థానాల్లో పోటీ చేస్తుందని, పార్టీ విధానం ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఎన్నికలు సాధనంగా ఉపయోగించుకోనున్నట్లు తెలిపారు. గతంలో సిపిఎం గెలిచిన స్థానిక సంస్థలను ఆదర్శంగా తీర్చిదిద్దామని ఆదర్శ గ్రామపంచాయతీల అవార్డులు కూడా పొందామని, సిపిఎం అభ్యర్థులు గెలిచిన చోట సుపరిపాలన గ్రామాభివృద్ధి లక్ష్యంగా పరిపాలన ఉంటుందని అది సిపిఎం గెలిచిన చోట నిరూపించామని, స్థానిక ఎన్నికలో గ్రామాల అభివృద్ధికి అంకితమై పని చేస్తున్న సిపిఎంకు పట్టం కట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, కే.బ్రహ్మచారి, లిక్కి బాలరాజు, రేపాకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్స్ అధ్యక్షునిగా స్వామి దాస్

ఇల్లందు, అక్టోబర్ 7, ప్రజాజ్యోతి:

ఇల్లందు పెన్షనర్స్ యూనిట్ అధ్యక్షునిగా మూడవసారి దాసరి స్వామి దాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణంలోని గోవింద్ సెంటర్ వద్ద గల ఆ సంఘ కార్యాలయంలో సోమవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికైన ఈ కమిటీ మూడు సంవత్సరాలు పాటు కొనసాగనుందని తెలిపారు. సెక్రటరీగా సిహెచ్ వెంకయ్య, ఫైనాన్స్ సెక్రటరీగా సిహెచ్ రమేష్, అసోసియేట్ పిఆర్వో వి. ముత్తయ్య, వైస్ ప్రెసిడెంట్ డి.రామ్మూర్తి, వైస్ ప్రెసిడెంట్ శోభ, పబ్లిసిటీ సెక్రటరీ కృష్ణ ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ భారతి, జాయింట్ సెక్రెటరీ చారి, అసిస్టెంట్ కౌన్సిలర్ లుగా రాంబాబు, రాజయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిపిఎస్ ను రద్దు చేయాలని, సిపిఆర్సిని, పెండింగ్ డిఏ లను, 398 టీచర్స్ ఇంక్రిమెంట్ ఇవ్వాలని, అన్ని ఆసుపత్రుల్లో హెల్త్ కార్డుని అమలు చేయాలని సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. ఈ సమావేశంలో



జిల్లా అధ్యక్షులు ఈజిఆర్ వెస్లీ, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు, ఖమ్మం జిల్లా కార్యదర్శి సాదినేని పూర్ణచందర్రావు, మాజీ ఎంఈఓ పిల్లి శ్రీనివాసరావు, మాజీ ఎంపీడీవో జాఫర్, చంద్రుగొండ యూనిట్ అధ్యక్షులు కే.సుధాకర్ రావు, కొత్తగూడెం జిల్లా యూనిట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

### ఎర్రగుంట చెరువు అలుగు నిర్మాణం చేపట్టాలి , అలుగును ధ్వంసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 6, ప్రజా జ్యోతి

పాల్వంచ పట్టణంలోని ఎర్రగుంట గ్రామ సమీపంలో గల ఎర్రగుంట చెరువు అలుగు నిర్మాణం చేపట్టాలని, చెరువు ఎఫ్ టి ఎల్ నిర్ధారించి డి మారకేషన్ చేయాలని ,అలుగును ధ్వంసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో ఎర్రగుంట రైతులతో కలిసి సోమవారం ఎర్రగుంట గ్రామం నుండి ర్యాలీగా కలెక్టరేట్ చేరుకొని ధర్నా నిర్వహించారు, అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్ ఏవో కు అందజేశారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు దొడ్డ రవికుమార్ మాట్లాడుతూ వంద సంవత్సరాలుగా ఎర్రగుంట ప్రజల వ్యవసాయ అవసరాలు, పశువుల నీటి అవసరాలు తీరుస్తున్న చెరువును కబ్జా చేసి



అడ్డం వస్తే రైతులను బెదిరిస్తున్న పట్టణానికి చెందిన సిహెచ్ వెంకటేశ్వర్లు అనే



వ్యక్తిపై తక్షణమే సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, కబ్జా చేసిన వ్యక్తికి

ఇరిగేషన్ అధికారులు కూడా వత్తాసు పలకడం ఎంతవరకు సమంజసమని అయిన ప్రశ్నించారు, రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు కబ్జాకోరు ఇచ్చే మామూళ్లకు ఆశపడి అక్కడ చేరువే లేదని రిపోర్టులు ఇవ్వడానికి తెగపడ్డారని ,1995 నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 3సార్లు ఎర్రగుంట చెరువును జన్మభూమి కింద పూడిక తీశారని, అదేవిధంగా 2015 లో మిషన్ కాకతీయ మనవూరు మనచేరువు కార్యక్రమంలో భాగంగా 14లక్షల 93 వేల రూపాయలు మంజూరు అయి కాంట్రాక్టర్ తో అగ్రిమెంట్ కూడా జరిగిందని అలాంటి చెరువును లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ పంచాయతీలో ఉన్న మంగ చెరువును ఈ చేరువుగా చూపిస్తూ మభ్యపెడుతున్నారని ఆయన అన్నారు, ఇప్పటికైనా తప్పుడు సమాచారం ఇచ్చి కబ్జాదారుకు వత్తాసు పలుకుతున్న అదికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు లేని పక్షములో ఎర్రగుంట గ్రామ రైతులతో కలిసి కలెక్టరేట్ ను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రైతులు వై సాంబశివరావు ,ఏ సత్యనారాయణ, ఎం ప్రసాద్,నాగభూషణం సిపిఎం నాయకురాలు సత్యవాణి, బి కాంతి, మాధవి, వి రాములు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల అభ్యర్థుల ఖర్చు పరిమితులు పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో అధికారుల సమీక్ష

కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 6, ప్రజా జ్యోతి

త్వరలో జిల్లాలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ అభ్యర్థులు , రాజకీయ పార్టీలు ఖర్చు చేయగల వ్యయ పరిమితులను తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సీఈఓ నాగలక్ష్మి , డీపిఒ రాంబాబు లు సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఎన్నికల ఖర్చు పరిమితులు ,వ్యయ పర్యవేక్షణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈఓ నాగలక్ష్మి మాట్లాడుతూ, అభ్యర్థులు ఎన్నికల ఖర్చు పరిమితులను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రకారం జెడ్పిటిసి అభ్యర్థులు రూ.4 లక్షలు, ఎంపీటీసీ అభ్యర్థులు రూ.1.50 లక్షలు వరకు, సర్పంచ్ అభ్యర్థులు గ్రామపంచాయతీ జనాభా ఆధారంగా రూ.2.50 లక్షలు లేదా రూ.1.50 లక్షల వరకు వ్యయం చేయవచ్చని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 5 వేల జనాభా కంటే ఎక్కువ ఉన్న గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థికి రూ.2.50 లక్షలు, వార్డు సభ్య అభ్యర్థికి రూ.50,000ల వ్యయ పరిమితి, 5 వేల జనాభా కంటే తక్కువ ఉన్న గ్రామపంచాయతీ





సర్పంచ్ అభ్యర్థికి రూ.1.50 లక్షలు, వార్డు సభ్య అభ్యర్థికి రూ.30,000ల వ్యయ పరిమితి ఉంటుందని వివరించారు, అనంతరం డీపిఒ రాంబాబు మాట్లాడుతూ, అభ్యర్థులు పోటీ చేసే ప్రాంతంలో రాజకీయ పార్టీలు చేసే ప్రచార ఖర్చులు కూడా ఆయా అభ్యర్థుల ఎన్నికల ఖాతాలో చేర్చబడతాయని తెలిపారు. ప్రచారంలో వాహనాలు, మైక్ సెట్లు, పోస్టర్లు, బ్యానర్లు, పాంప్లెట్లు మొదలైన వాటి ఖర్చులు కూడా లెక్కలో చూపించాలని సూచించారు.

ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతి అభ్యర్థి ఎన్నికల అనంతరం 45 రోజుల్లోపు తమ తుది ఖర్చు నివేదికలను సంబంధిత నియామక అధికారికి సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.

ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా సాగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని, ఖర్చు పర్యవేక్షణ కమిటీలు, వీడియో సర్వైలెన్స్ టీములు కఠినంగా పర్యవేక్షణ జరపనున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ జెడ్పి సీఈవో చంద్రశేఖర్,ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ లక్ష్మణ్ అగర్వాల్, భారతీయ రాష్ట్ర సమి తి అనుదీప్, సిపిఐ పార్టీ శ్రీనివాస్, భారతీయ జనతా పార్టీ నోముల రమేష్, సిపిఐ ( ఎం) సత్యనారాయణ , సిపిఐ ( ఎం సి ) గౌరీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మానాన్నలకు నామ ఘన నివాళులు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మాతృమూర్తి నామ వరలక్ష్మి ఐదవ వర్ధంతి సందర్భంగా, ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెం గ్రామంలోని నామ ముత్తయ్య - వరలక్ష్మి స్మృతివనంను సోమవారం నాడు నామ తన సోదరులు నామ సీతయ్య, నామ కృష్ణయ్య, సోదరి కమ్మ ధనమ్మ, కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మానాన్న విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అంతకుముందు నెహ్రూనగర్ లో స్వగృహం వరలక్ష్మి నిలయంలో





శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి సాగర్ జలాల్లో పిండప్రదానం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులతో స్మృతివనం లో తన తల్లిదండ్రుల చిత్రపటాలను వీక్షించారు. తనకు ఎల్లప్పుడూ తల్లిదండ్రుల స్ఫూర్తి మార్గదర్శకమని నామ పేర్కొన్నారు. తన తల్లిదండ్రులు జీవితంలో ఎన్నో కష్టాలు అనుభవించి, విలువలతో జీవించారని గుర్తుచేశారు. అమ్మ త్యాగం, దాతృత్వం కుటుంబానికి ఆదర్శమని చెప్పారు. నామ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అనేక సంక్షేమ, సేవ కార్యక్రమాలు చేస్తున్న సంగతి మనందరికి తెలిసిందే. ఈ కార్యక్రమంలో నామతో పాటు నామ తరుణ్, కనకమేడల సత్యనారాయణ, గోడ్డేటి మాధవరావు, మోరంపూడి ప్రసాదరావు, తన్నీరు రవి, వాకదాని కోటేశ్వరరావు, వనం నగేష్, రేగళ్ల కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొని నామ ముత్తయ్య-వరలక్ష్మి విగ్రహాలకు పూలు జల్లి శ్రద్ధాంజలి ఘటించారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై బిజెపి కసరత్తు

మొదటిపేజీ తరువాయి..

కొనసాగుతున్న ఆయనకు ఉప ఎన్నిక టికెట్ దక్కుతుందా? లేదా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఆయనకు టికెట్ ఇవ్వని పక్షంలో జూటూరు కీర్తి రెడ్డికి టికెట్ దక్కే అవకాశముందని సమాచారం. కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి సన్నిహితంగా ఉన్న లంకల దీపక్ రెడ్డి, జూటూరు కీర్తిరెడ్డిలో ఒకరు జూబ్లీహిల్స్ ఉపపోరులో నిలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు గత పార్లమెంట్ ఎన్నికల్లో ఓవైసీపై పోటీ చేసి ఓడిపోయిన మాధవి కూడా రేసులో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ఇకపోతే అభ్యర్థి ఎంపికతో పాటు, గెలిపించుకోవడం బిజెపికి ముఖ్యంగా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన రాంచంద్రరావుకు సవాల్‌గా మారనుంది. త్రీమెన్ కమిటీ తీసుకునే నిర్ణయం ఆధారంగా ఎంపిక జరుగనుంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో వందశాతం బీసీకే సీటు వస్తుందనే నమ్మకం తనకు ఉందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ నాయకులు ఇప్పటికే పర్యటన చేస్తున్నట్లు పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ అభ్యర్థిని త్వరలో ప్రకటిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణలో కంటోన్మెంట్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గణేశ్ గెలిచారని గుర్తు చేశారు. జూబ్లీహిల్స్ ప్రజలు విజ్ఞతతో ఓటు వేస్తారన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా గెలుస్తోందని పొన్నం ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ అభివృద్ధికి పదేళ్లుగా దూరమైందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు సానుభూతి పేరిట మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కుటుంబాన్ని రోడ్డు మీద పడేసి రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. షెడ్యూల్ కూడా రావడంతో అభ్యర్థిని ప్రకటించి ప్రచారంలోకి వెళతామన్నారు.

## సుప్రీం కోర్టులో అనూహ్య ఘటన

మొదటిపేజీ తరువాయి..

ఓ న్యాయవాది సీజేఐపైకి బూటు విసిరేందుకు యత్నించాడు. గమనించిన భద్రతా సిబ్బంది వెంటనే అతడిని అడ్డుకున్నారు. ఈ ఘటనపై సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ స్పందిస్తూ.. ఇలాంటి బెదిరింపులు తనను ప్రభావితం చేయలేవన్నారు. అనంతరం తన విచారణను కొనసాగించారు. ఘటనకు కారణమైన న్యాయవాదిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సీజేఐ గవాయ్‌పై జరిగిన దాడి యత్నాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా రేవంత్ ట్వీట్ చేశారు. దేశ న్యాయవ్యవస్థలోని అత్యున్నత అధికారిపై దాడి చేసి బెదిరించడానికి జరిగిన దుర్మార్గపు ప్రయత్నాన్ని తాను మాటల్లో ఖండించలేనని చెప్పారు. ఇది మన దేశ చరిత్రలో చీకటి రోజు అని ముఖ్యమంత్రి అభివర్ణించారు. ఇటువంటి పిరికి దాడులకు తాను భయపడబోనని ధైర్యంగా ప్రకటించిన ధైర్యవంతుడైన ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయ్ కి దేశ పౌరులతో కలిసి తాను సంఘీభావం ప్రకటిస్తున్నట్లు రాసుకొచ్చారు..సుప్రీంకోర్టులో ఓ కేసు విచారణ సమయంలో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై దాడి చేసేందుకు ఓ లాయర్ యత్నించాడు. కేసు విచారణలో భాగంగా వాదనలు జరుగుతుండగా ఓ న్యాయవాది సీజేఐపైకి బూటు విసిరేందుకు యత్నించాడు. గమనించిన భద్రతా సిబ్బంది వెంటనే అతడిని అడ్డుకున్నారు. దీనిపై స్పందించిన జస్టిస్ గవాయ్.. ఇలాంటి ఘటనలు తనను ప్రభావితం చేయలేవని, తాను చలించడం లేదని, ఎవరూ ఆందోళనకు గురికావొద్దని వ్యాఖ్యానించారు. అనంతరం కోర్టులో ఉన్న లాయర్లను తమ వాదనలు కొనసాగించమని జస్టిస్ గవాయ్ కోరారు.



# సామాజిక సేవకు ఆద్యుడు..



## రియల్ ఎస్టేట్ రంగానికి రారాజు

- జయ విలాసిని డెవలపర్స్ అధినేత డాక్టర్ కుంచపు రాంబాబు
- ఉన్న ఊరుని కన్నతల్లిలా చూసే నైజం
- విలువలుతో కూడిన రియల్ వ్యాపార అధినేత
- ఎంత ఎదిగినా వదలని సామాజిక సేవా గుణం
- సామాజిక సేవలో డాక్టరేట్ పొందిన కుంచపు



**ఖమ్మం రియల్ ఎస్టేట్ రంగంలో వినియోగదారులకు వాణిజ్య విలువలతో లాభాలు బాట పట్టించి రియల్ ఎస్టేట్ రంగానికి నూతనంగా వచ్చేవారికి ఒక యూనివర్సిటీ స్థాయిలో పాఠాలను సూత్రాలను విలువలను నేర్పిస్తూ వారికి ఉన్నత స్థాయి భవిష్యత్తును అందిస్తున్న రియల్ ఎస్టేట్ సంస్థ శ్రీ జయ విలాసిని డెవలపర్స్ అండ్ కన్స్ట్రక్షన్స్ అధినేత డాక్టర్ కుంచపు రాంబాబు. ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలంలో గల ఒక మారుమూల తీగల బంజర గ్రామంలో కుంచపు వెంకటయ్య రాములమ్మ దంపతులకు ద్వితీయ సంతానంగా జన్మించిన కుంచపు రాంబాబు ప్రాథమిక ఉన్నత విద్యాభ్యాసాలు స్వగ్రామం,సమీప సింగరాయపాలెం గ్రామంలో పూర్తిచేసిన అనంతరం ఖమ్మంలో సంక్షేమ వసతి గృహంలో ఉంటూ డిగ్రీ విద్యను పూర్తి చేశారు.**

ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి: చిన్ననాటి నుండే సమాజాన్ని దగ్గరగా చూడటం అలవర్చుకున్న రాంబాబు గ్రామంలో ఉన్న పేద గిరిజనుల కష్టాలను చూస్తూ పెరిగి వారి సమస్యలకు పరిష్కార దిశగా అడుగులు వేశారు. ఆ క్రమంలో సిపిఎం మాస్ లైన్ అనుబంధ సంస్థతో ప్రజా ఉద్యమాల బాటలో కలిసి నడిచి గిరిజన కూలీలను రైతులుగా మార్చడానికి అనేక పోరాటాలతో పాల్గొని చుట్టు ప్రక్కల గ్రామాల్లో దాదాపు రెండు వేల ఎకరాల వరకు పేద కూలీలకు పంచి వారిని గిరిజన రైతులుగా మార్చారు. ఈ పోరాట సమయంలో అప్పటి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించితే చర్లపల్లిలో జైలు జీవితం కూడా గడిపారు, అయినా చలించకుండా సమీప గ్రామం అయిన గుబ్బగుర్తి సమీపంలో గిరిజనుల కోసం ప్రత్యేకంగా యల్లన్న నగర్,విక్రమ్ నగర్ వంటి గ్రామాల ఏర్పాటుకు ఊతాన్ని అందించారు.స్వగ్రామమైన తీగల బంజరలో పల్లె దవాఖాన వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు సుమారు 15 లక్షల దాకా సొంత నిధులను వెచ్చించి నిర్మించి గ్రామాభివృద్ధిలో నడుము కట్టి ముందుండి నడిచారు ఆ తర్వాత 2016 లో రియల్ ఎస్టేట్ రంగంలో అడుగుపెట్టి శ్రీ జయ విలాసిని డెవలపర్స్ అండ్ కన్స్ట్రక్షన్స్ పేరుతో జిల్లా కేంద్రంగా నూతన కార్యాలయాన్ని ప్రారంభించి ఉన్నత వ్యాపార సూత్ర విలువలతో పాటు డిటిసిపి రెరా అప్రూవల్ వంటి వాటిని పకడ్బందీగా పూర్తిచేసి అనేక వెంచర్లను ఖమ్మం నగరం చుట్టుపక్కల అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో ఏర్పాటుచేసి వాటిని సులభమైన సరసమైన ధరలలో వినియోగదారులకు అందించి భూమిని నమ్ముకొని పెట్టుబడి పెట్టిన వారిని పరోక్షంగా కోటీశ్వరులు చేయడంలో కుంచపు రాంబాబు అనిర్వచనయమైన కృషిని చేశారు. ఇదే క్రమంలో తమ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులను మార్కెటింగ్ డైరెక్టర్లను తమ కుటుంబ సభ్యులు లాగా భావిస్తూ,వ్యాపార సూత్రాలు నేర్పిస్తూనే వారికి నిత్య అన్నదానంగా




కార్యాలయంలోనే ఇంటి భోజన తరహాలో ఏర్పాటు చేసారు.సంస్థలో పనిచేసే ఉద్యోగులు వారి యొక్క కుటుంబాలు కూడా సొంత కుటుంబంగా భావించడం రాంబాబు ప్రత్యేకత సంస్థలో పనిచేస్తూ ఉన్నత అభివృద్ధి దిశగా వివిధ సీనియర్ మార్కెటింగ్ డైరెక్టర్లు తన శిష్యులుగా నూతన కార్యాలయాలు ప్రారంభించి,సొంతంగా వెంచర్లు వేసే స్థాయికి ఎదిగారంటే కేవలం అది జయ విలాసిని సంస్థ, రాంబాబు నేర్పిన ఉన్నత విలువలే అని వారు కొనియాడతారు.ఖమ్మం చుట్టుపక్కల పరిధిలోనే కాకుండా సంస్థ యొక్క సేవలను విస్తరించడానికి హైదరాబాద్



ఎల్ బి నగర్ ప్రాంతం మహా నగరంలో మరొక కార్యాలయాన్ని ప్రారంభించి రాష్ట్రస్థాయిలో రియల్ రంగంలో తన మార్కు విలువలను పరిచయం చేసి వినియోగదారులకు సరసమైన ధరలకు ఓపెన్ ప్లాట్లు అందించడమే కాకుండా ఎందరికో ఉపాధిని కల్పించిన వ్యక్తిగా నిలిచారు. ఆ విధంగా ఖమ్మం జిల్లా,రాష్ట్రస్థాయిలో రియల్ రంగంలో వ్యాపారాలు చేస్తూనే చిన్ననాటి నుండి ఎదిగిన తీరును మర్చిపోకుండా పేద మధ్య తరగతి వారికి అండగా సామాజిక సేవలో కూడా అంతే ముందుండేవారు. కరోనా సమయంలో ప్రజలకు అవసరమైన నిత్యవసర సరుకులను కిట్లుగా అందించి ఆదుకున్నారు. అలాగే ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన వరదలకు వాటి బాధితులకు తమ సంస్థ నుండి 5 లక్షల విరాళాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్వయంగా అందించి తమ దాతృత్వాన్ని మానవత్వాన్ని చాటుకున్నారు. పండుగలకు పేద ప్రజలకు ఉచితంగా బట్టల పంపిణీ వినాయక,దుర్గామాత ఉత్సవాలకు అన్నదానికి కావలసిన సహాయ సహకారాలను అందించడం తన ఆనవాయితీగా మార్చుకున్నారు.తను చదువుకున్న సింగరాయపాలెం గ్రామంలో అంబేద్కర్ జగ్జీవన్ రావ్ వంటి మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు కావలసిన ఆర్థిక సహాయ సహకారాలు అందించి ప్రారంభించారు. వ్యాపారం అంటే స్వలాభం మాత్రమే కాదు సామాజిక అభివృద్ధి అని సగర్వంగా చాటి చెప్పే కుంచపు రాంబాబు నేటి తన జన్మదినం సందర్భంగా పేదలకు పండ్లు సమస్త ఉద్యోగుల కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూనే తమ వినియోగదారులు కూడా ఎల్లప్పుడూ బాగుండాలని నమ్మి సంస్థను అత్యంత ప్రతిష్టాత్మకంగా నడిపిస్తున్నారు. ఇలా వ్యాపారంలోనే కాక సామాజిక సేవలో ముందున్న కుంచపు రాంబాబు కృషిని యునైటెడ్ థియలాజికల్ రీసెర్చ్ యూనివర్సిటీ యునైటెడ్ స్టేట్ ఆఫ్ అమెరికా వారు గుర్తించి డాక్టరేట్ తో సత్కరించారు. తన జన్మదిన సందర్భంగా ప్రజా జ్యోతి ప్రతినిధి పలకరించగా వ్యాపారం సామాజిక



సేవ పని తనకు రెండు కళ్ళు లాంటివి అని పేద ప్రజలకు తనకు తోచినంతలో ఎల్లప్పుడూ అండగా ఉంటానని మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడం, సంస్థలో పెట్టుబడి పెట్టే వినియోగదారులను కోటీశ్వరులుగా చూడడమే తనకు ఎక్కువ సంతోషాన్ని ఇస్తుందని తెలిపి తనకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్న సంస్థ ఉద్యోగులను, మార్కెటింగ్ డైరెక్టర్లను, మిత్రులు మరియు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## దేశవ్యాప్తంగా బ్లాక్ స్థాయి అధికారుల రిఫ్రెషర్ శిక్షణ కార్యక్రమాలను నీతి ఆయోగ్ సహకారంతో ప్రారంభించిన ఎన్.ఐ.ఆర్.డీ.పి.ఆర్

హైదరాబాద్(ప్రజాజ్యోతి): హైదరాబాద్లోని గ్రామీణాభివృద్ధి మరియు



పంచాయతీరాజ్ జాతీయ సంస్థ (ఎన్.ఐ.ఆర్.డీ.పి.ఆర్), నీతి ఆయోగ్ సహకారంతో, ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్ (ABP) లో భాగంగా రిఫ్రెషర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్లను ఈ రోజు ప్రారంభించింది. ఈ కార్యక్రమాన్ని డా. జి.నరేంద్ర కుమార్, ఐ.ఏ.ఎస్, డైరెక్టర్ జనరల్, ఎన్.ఐ.ఆర్.డీ.పి.ఆర్ ప్రారంభించారు. నీతి ఆయోగ్ ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్అడిషనల్ మిషన్ డైరెక్టర్ శ్రీ ఆనంద్ శేఖర్ కార్యక్రమ లక్ష్యాలు, దిశా నిర్దేశం వివరించారు. 2023లో నీతియాయోగ్ ప్రారంభించిన ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్ దేశవ్యాప్తంగా అత్యంత వెనుకబడిన 500 బ్లాకులను అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమం కన్వర్జెన్స్, డేటా ఆధారిత ప్రణాళిక మరియు 40 సూచికల సంతృప్తి (సాచురేషన్) విధానం ద్వారా రూపుదిద్దుకుంది. ప్రస్తుతం ప్రారంభమైన ఈ రిఫ్రెషర్ శిక్షణ కార్యక్రమాలు బ్లాక్ స్థాయి అధికారుల (Block Level Officers) సామర్థ్యాలను పెంచి, కీలక పనితీరు సూచికలు (Key Performing Indicators) సాధించడాన్ని వేగవంతం చేయడమే లక్ష్యంగా ఉన్నాయి. నేటి (అక్టోబర్ 6) నుండి ఎన్.ఐ.ఆర్.డీ.పి.ఆర్ దేశవ్యాప్తంగా ఆరోగ్యం, పోషణ, ప్రాథమిక మౌలిక సదుపాయాలు, విద్య, సామాజిక అభివృద్ధి మరియు ఆర్థిక చేర్పు (Financial Inclusion) అనే ఐదు ప్రధాన రంగాలపై ఈ శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించింది. ఈ శిక్షణలు దేశవ్యాప్తంగా 9 కేంద్రాల్లో అక్టోబర్ 6 నుండి నవంబర్ 20, 2025 వరకు జరుగుతాయి. మొత్తం 126 శిక్షణా బ్యాచ్లలో సుమారు 5,000 మంది బ్లాక్ స్థాయి అధికారులు, ఆస్పిరేషనల్ బ్లాక్ ఫెలోస్, బ్లాక్ ప్రముఖులు పాల్గొంటారు. ప్రారంభ సభలో డైరెక్టర్ జనరల్ డా. జి.నరేంద్ర కుమార్ మాట్లాడుతూ, ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్ లక్ష్యాలను స్థాయిమట్టంలో కార్యరూపంలోకి తీసుకురావడంలో ఫీల్డ్ అధికారుల పాత్ర కీలకమని అన్నారు. కన్వర్జెన్స్, ఇన్నోవేషన్ మరియు సూక్ష్మ స్థాయి ప్రణాళిక ద్వారా సమగ్ర గ్రామీణాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. “రియల్టైమ్ మానిటరింగ్, ఉత్తమ ఆచరణలను పునరావృతం చేయడం, స్థానిక పాలన బలపర చడం ద్వారా ‘వికసిత్ భారత్ @2047’ దిశగా ముందుకు సాగాలి” అని ఆయన అన్నారు. నీతి ఆయోగ్ ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్అడిషనల్ మిషన్ డైరెక్టర్ శ్రీ ఆనంద్ శేఖర్ మాట్లాడుతూ,



పాల్గొన్న అధికారుల గత విజయాలను ప్రశంసించారు. ఎన్.ఐ.ఆర్.డీ.పి.ఆర్ రూపొందించిన ఈ విస్తృత శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రశంసిస్తూ, సాచురేషన్ లక్ష్యాల సాధనకు లక్ష్యబద్ధమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ శిక్షణా మాడ్యూల్స్ ఎన్.ఐ.ఆర్.డీ.పి.ఆర్ అధ్యాపకులు రూపొందించగా, నీతి ఆయోగ్ ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్అడిషనల్ మిషన్ డైరెక్టర్ శ్రీ ఆనంద్ శేఖర్యోగ్ సహకారంతో తుది రూపం పొందాయి. ఈ కార్యక్రమాన్ని డా. ఆర్.అరుణ జయమణి, అసిస్టెంట్ ప్రొఫెసర్, మరియు డా. పి.కేశవరావు, హెడ్, CRTCN, ఎన్.ఐ.ఆర్.డీ.పి.ఆర్ సమన్వయం చేస్తున్నారు. గ్రామీణాభివృద్ధి రంగంలో సామర్థ్యవృద్ధి ద్వారా సమగ్ర, సుస్థిరాభివృద్ధి సాధనకు ఎన్.ఐ.ఆర్.డీ.పి.ఆర్ చేపట్టిన మరో మైలురాయిగా ఈ కార్యక్రమం నిలిచింది.

## నటుడు విజయ్ కారుకు ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

అందరూ ఊపిరి పీల్చుకున్నారు. విజయ్ పుట్టపర్తి వెళ్లి తిరిగి హైదరాబాద్ తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. విజయ్ ఆదివారం పుట్టపర్తిని దర్శించుకున్నారు. తిరిగి హైదరాబాద్ వచ్చేటపుడు జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి శివారులోని వరసిద్ధి వినాయక పత్తి మిల్లు దగ్గరకు రాగానే విజయ్ కారు ప్రమాదానికి గురైంది. విజయ్ దేవర కొండ డ్రైవర్ అందే శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఘటన తర్వాత మరో కారులో విజయ్ దేవరకొండ హైదరాబాద్ కు వెళ్లారు. విజయ్ ,రష్మిక నిశ్చితార్థం వార్తలు చక్కర్లు కొడుతున్న నేపథ్యంలో పుట్టపర్తిలోని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మహా సమాధిని దర్శన సమయంలో విజయ్ చేతికి ఉన్న రింగ్ వైరల్ అవుతోంది. విజయ్,రష్మిక ఎంగేజ్ మెంట్ రింగ్ అని అందరు చర్చించుకుంటున్నారు. విజయ్ తన నిశ్చితార్థం తర్వాత తొలిసారిగా బహిరంగ ప్రదేశంలో కనిపించడం, అదీ తన కుటుంబ సమేతంగా ఆధ్యాత్మిక యాత్రకు వెళ్లడం... ఈ రెండు సంఘటనలూ అభిమానుల్లో పెద్ద చర్చకు దారితీశాయి. ఆయన కుడిచేతి ఉంగరం వేలికి మెరుస్తున్న రింగ్ ఫోటోలు ప్రస్తుతం ఇంటర్నెట్‌లో వేగంగా వైరల్ అవుతున్నాయి. ఈ రింగ్ బంధమే విజయ్-రష్మిక నిశ్చితార్థానికి బలమైన ఆధారాన్ని ఇస్తోందని నెటిజన్లు గట్టిగా నమ్ముతున్నారు

## తారా జువ్వలా దూసుకెళ్తున్న బంగారం ధర

మొదటిపేజీ తరువాయి..

సోమవారానికి 3935 డాలర్లకు చేరింది. డాలర్ విలువ రూ.88.79 కావడంతో దీని ధర ఎక్కువగా ఉంది. ఈ ధరలను అనుసరించి హైదరాబాద్‌లో 24 క్యారెట్ల నాణ్యమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,23,420కి చేరుకుంది. 22 క్యారెట్ల నాణ్యమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,10,700 పలుకుతోంది. ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందదన్న అంచనాలు, డాలర్ ఇండెక్స్ క్షీణించడం, అమెరికా బాండ్ల రాబడి పడిపోవడం వంటివి ఇప్పటికే బంగారానికి డిమాండ్ పెంచాయి. మరోవైపు భౌగోళిక అనిశ్చిత పరిస్థితుల కారణంగా డాలర్‌కు బదులు కేంద్ర బ్యాంకులు పసిడి నిల్వలను పెంచుకుంటూ ఉండడం మరో కారణమని అనలిస్టులు చెబుతున్నారు. అటు కిలో వెండి ధర కూడా రూ.లక్షన్నర దాటింది. హైదరాబాద్ మార్కెట్‌లో ప్రస్తుతం కిలో వెండి సుమారు రూ.1.54 లక్షలుగా ఉందని బులియన్ వర్గాలు పేర్కొన్నాయి. బంగారం ధర ఈ స్థాయిలో పెరుగుతుండడంతో సామాన్యులు బంగారం కొనేందుకు వెనకాడుతున్నారు. దీంతో క్రయవిక్రయాలు చాలా వరకు తగ్గాయని వ్యాపారులు పేర్కొంటున్నారు. ప్రత్యామ్నాయంగా ఇతర ఆభరణాల వైపు మగువలు మొగ్గుచూపుతున్నారని చెబుతున్నారు. పసిడి ధర తాజా దూకుడుకు అమెరికా షట్‌డౌన్ ఆజ్యం పోసింది.

అమెరికన్ ఆర్థిక వ్యవస్థకు సంబంధించి డేటా ఏదీ అందుబాటులో లేకుండా పోయింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ తన మానిటరీ పాలసీ నిర్ణయాలకు కూడా ఈ డేటానే కీలకం. ఇంకా ఎన్నాళ్లీ అనిశ్చితి కొనసాగుతుందనే దానిపై స్పష్టత లేకపోవడంతో పుత్తడికి తాజాగా మరింత డిమాండ్ పెరుగుతోంది.

## ఎంఐఎం మాకు ఫ్రెండ్లీ పార్టీ

మొదటిపేజీ తరువాయి..

ఉప ఎన్నిక పోలింగ్, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు జరగనున్నట్లు ఈసీ వెల్లడించింది. మాగంటి గోపీనాథ్ మృతితో జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నిక జరగనున్న విషయం తెలిసిందే. 'రెండు మూడు రోజుల్లో జూబ్లీహిల్స్ అభ్యర్థి పేరు ఖరారవుతుంది. అభ్యర్థి ఎంపికపై సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడుతున్నాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో పరిస్థితులను బట్టి మిత్రపక్షాలకు టికెట్లు ఇస్తాం. సీపీఎం, సీపీఐ, జనసమితి అభ్యర్థులకు టికెట్లు ఇచ్చే అవకాశం ఉంది. డిసెంబర్ నెలాఖరు వరకు కార్పొరేషన్ పదవులు భర్తీ చేస్తాం. బీసీ రిజర్వేషన్‌పై మేం పడే తపన ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. కామారెడ్డిలో బహిరంగ సభ ఉంటుంది. అక్టోబర్ నెలాఖరులో కామారెడ్డి సభ ఉంటుంది' అని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ చెప్పారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967